


www.voodayam.com

Estd :1999

# వృదయం

ఆదివారం, నవంబర్ 23 , 2025 | హైదరాబాద్ | సంపుటి : 26 | సంచిక :258| వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal






# మహిళా సంక్షేమానికి పెద్ద పీట: మంత్రి వాకిటి శ్రీహరి



మక్తల్ నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)మహిళలు ఆత్మ గౌరవంతో బ్రతకాలని, మహిళాభివృద్ధి తమ ప్రభుత్వ లక్ష్యమని, అందుకే రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న ప్రతీ సంక్షేమ పథకం మహిళల పేరిట అమలు చేస్తున్నామని రాష్ట్ర పశు సంవర్ధక , పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం తీసుకుని ముందుకు సాగుతున్నారన్నారు. అందులో భాగంగానే మహిళలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాంల బాధ్యత, ఉచిత బస్ ప్రయాణం, మహిళలకు పెట్రోల్ పంపులు, సోలార్ ప్లాంట్లు లాంటి పథకాలను అమలు చేస్తున్నారన్నారు. మక్తల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి నియోజకవర్గంలోని ప్రతి మండలానికి పది మంది చొప్పున మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం తూకం వేసిన నాసిరకం చీరలను పంపిణీ చేస్తే తమ ప్రభుత్వం నాణ్యమైన నేత చీరలను పంపిణీ చేస్తోందన్నారు. ఆడబిడ్డలు చీరలు కడితే చీరకే అందం వచ్చేలా ఉంటుందన్నారు. గతంలో ఇచ్చిన చీరలు పంట పొలాలకు కంచెలు గా మారాయని మంత్రి ఎద్దేవా చేశారు. కానీ తమ ప్రభుత్వం సిరిసిల్లలో నేతన్నలు నేసిన రెండు రకాల డిజైన్ గల చీరలను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తోందని, మహిళల ఆత్మగౌరవమే తమకు ప్రాధాన్యం అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు చీరను అందిస్తామన్నారు. చీర సారె తో గౌరవం పెరుగుతుందని, అది తమకు కూడా ఎంతో గౌరవం అని మంత్రి తెలిపారు. నియోజక వర్గంలోని ప్రతి అక్కా చెల్లి, తల్లికి చీరలను పంపిణీ చేస్తామని చెప్పారు.జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి నారు మడులు లేని ఊరు ఉండరాదని రూ.4500 కోట్లతో ఒట్టిపోయిన ఈ ప్రాంతంలో మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల శ్రీకారం చుడుతున్నారని తెలిపారు. 28 రాష్ట్రాల్లో అమలు లేని సన్న బియ్యం మన రాష్ట్రంలో ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అంటే కానీ తమ ప్రభుత్వం వరి అంటే ఉరి కాదు సిరి అని చెప్పి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరికి గిట్టుబాటు ధర ఇవ్వడంతో పాటు సన్న రకం వరికి క్వింటాకు అదనంగా 500 బోనస్ ఇస్తోందన్నారు. అంతేకాకుండా రైతులు పండించిన వరిని బోనస్ ఇచ్చి మరి కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయకుండా ఇక్కడే బియ్యం చేసి పౌరసరఫరాల శాఖ చౌక ధర దుకాణాల ద్వారా నిరుపేదలకు ఒకరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని, ఈ ఘనత ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అప్పట్లో ఏ దసరా, ఉగాది, దీపావళి, రంజాన్, బక్రీద్, క్రిస్మస్ పండగలకు మాత్రమే పేదల ఇంట్లో సోనా అన్నం తినే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ప్రతి నిరుపేద ఆకలిని సన్న బియ్యంతో వండిన అన్నంతో తీరుస్తున్నామని ఆయన తెలిపారు. గత పదేళ్ల బి ఆర్ ఎస్ ప్రభుత్వం 7.50 లక్షల కోట్ల అప్పులు చేసిందని, ఇప్పటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయిన తమ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను నేర వేరుస్తోందని చెప్పారు. ఒక్కో ఇంటికి 5 లక్షల చొప్పున నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లకు 175 కోట్లు ఖర్చు అవుతోందని తెలిపారు. నియోజక వర్గానికి 70 కోట్లతో రోడ్లు వచ్చాయని, కోర్టు, డిగ్రీ కాలేజ్ వచ్చిందని, ఇప్పుడు రూ.200 కోట్లతో మక్తల్ లో పేదింటి పిల్లలు చదువుకునేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి వచ్చే నెల 1న సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేయడానికి వస్తున్నారని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఈ రోజు నుంచి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం మంత్రి చేతుల మీదుగా ప్రారంభం అయిందని, నాలుగైదు రోజులలో జిల్లాలోని అన్ని గ్రామాలలో 18 సంవత్సరాలు నిండిన మహిళలకు చీరలను పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు.

## పోటీ తత్వంతోనే విజేతలు అవుతారు మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ మునవర్ హుస్సేన్



మహబూబ్ నగర్ నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని చదివి తెలుసుకోవాలని, చట్టాలపై అవగాహన పెంచుకోవడం వల్ల పోటీ తత్వంతో విజేతలవుతారనీ మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ మునవర్ హుస్సేన్ అన్నారు. దేశంలో భారత రాజ్యాంగం ద్వారా చట్టాల యొక్క రూపకల్పన జరిగిందని, అటువంటి భారత రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరు చదివి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చట్టాలపై ప్రతి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన పెంచుకుంటే ఆ చట్టాల ద్వారా పరిజ్ఞానం పెరుగుతుందని,తద్వారా సమాజంలో జరిగే ఎటువంటి అనర్థాల వైపు వెళ్లకుండా ఉంటారని ఆయన అన్నారు. ఇంటర్మీడియట్ వయసులో మనసు పరిపరి విధాలుగా పరిగెత్తుతుందని అటువంటి తాత్కాలిక విషయాలపై ఆకర్షణ పెంచుకోకుండా లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించి ప్రతి ఒక్కరు చదువుకోవాలని చెప్పారు. ప్రతి విద్యార్థి ఆహ్లాదకరమైనటువంటి పోటీ తత్వాన్ని అలవర్చుకొని భవిష్యత్తులో ఎదగాలని ఆయన కోరారు. ప్రస్తుతం విద్యార్థుల దశలో ఫోక్సు జూనియర్ జస్టిస్ కేసు లు నమోదు అవుతున్నాయని అన్నారు. ప్రస్తుతం దేశంలోని చట్టాలను గుర్తు చేసుకుంటే ఒకసారి నేరం చేసి శిక్ష పడితే ఆ యొక్క ప్రభావం మొత్తం జీవితంపై ఉంటుందని అలాగే ఆ వ్యక్తి యొక్క కుటుంబం సమాజంలో తలెత్తుకోకుండా ఉండిపోతుందనే విషయాన్ని గుర్తుంచుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా భవిష్యత్తును రూపొందించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ ఇజాజోద్దీన్ తో పాటు సీనియర్ న్యాయవాదులు యోగేశ్వరరావు రవి కుమార్ యాదవ్ తగిలి కృష్ణ వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి అకాడమిక్ ఇంచార్జ్ పావని విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి గింజ కొంటామని గన్ని బ్యాగులు ఇవ్వరా..?

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కించే శ్రీనివాసులు**



నారాయణపేట నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గింజ కొంటామని చెప్పి ఇప్పుడు రైతులకు గన్నీ బ్యాగులు ఇవ్వకుండా ఇబ్బం దులు పెడుతున్నాదని నారా యణపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు కే.శ్రీనివాసులు ఒక ప్రకటనలో విమర్శించారు. గన్నీ బ్యాగులూ లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారనీ అన్నారు.వరి ధాన్యం కొనేది గిట్టుబాటు ధర ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం అని రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తి మాత్రమే నని అన్నారు.కానీ రాష్ట్ర ప్రభుత్వమే మొత్తం ధాన్యం కొంటుందని రైతులకు బోనస్ ఇస్తున్నదని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నా రు.గతంలో ప్రకటించిన బోన స్ కు ఇప్పటికీ దిక్కులేని విమర్శించారు.ఈ సారి కూడా బోనస్ ఇస్తామని చెప్పి రైతు లకు గన్ని బ్యాగులు ఇవ్వకుం డా రైతులు కొనుగోలు కేంద్రా ల్లో విక్రయించ కుండ కుట్ర చేస్తున్నదని అన్నారు.గన్ని బ్యాగులు రైతులకు ఇస్తే రైతులు కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తారనీ అప్పుడు బోన స్ ఇవ్వాల్సి వస్తుందని బోగ స్ కొనుగోలు కేంద్రాలు ఏర్పా టు చేశారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే రైతులకు సరిపడా గన్ని బ్యాగులు సరఫరా చేసి ప్రతి గింజ కొని బోనస్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలి -మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

నారాయణపేట నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తూనే సమాజంలోని అసమానతలపై కొట్లాడాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. శనివారం ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యూ) నారాయణ పేట్ జిల్లా మూడవ మహాసభల సందర్భంగా స్థానిక మెట్రో పంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు ఎస్. సాయి కుమార్ అధ్యక్షతన జరిగిన విద్యార్థి బహిరంగ సభకు ముఖ్య వక్తగా హాజరైన గుమ్మడి నర్సయ్య విద్యార్థులు తమ చదువు తో పాటు సమాజం లోని అనేక అంతరాలపై విద్యార్థులు కొట్లాడాలని తలకిందులుగా ఉన్న సమాజాన్ని సరి చేయాలనీ విద్యార్థుల కు పిలుపునిచ్చారు. నేడు దేశంలో ఎలాంటి సామాజిక సమస్య లు ఉన్నాయి వాటిని ఎలా పరిష్కరించుకోవాలి అని ఆలోచించాలి. మన ప్రజాస్వామ్య దేశంలో మీరు ఉన్నత ఉద్యోగాలు సంపాదిస్తూనే మన పాలకులు ఎలా పాలన కొనసాగిస్తున్నారు అది ఎవరికి ఉపయోగం గా ఉన్నది అని చూడాలి. మన దేశంలో విద్యను, వైద్యాన్ని ఇలా ప్రతి రంగాన్ని పాలకులు ప్రయివేట్ కు అప్పచెపుతున్నారు. ఇలా చేస్తే మన లాంటి పేద మధ్యతరగతి విద్యార్థుల కు విద్యా అందకుండా పోతుంది.ఫలితంగా మనం ఇంకా వెనకపడి పోతాం ఇది తప్పు అని ప్రతి విద్యార్థి నినదించాలి. విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతూనే మీ తల్లి దండ్రులు ఎదుర్కొంటున్న అనేక అంశాలపై గిట్టుబాటు ధరలు కావొచ్చు, స్త్రీ పురుష అసమానతలు కావొచ్చు, కుల మత తారతమ్యాలు కావొచ్చు ఇలా అనేక అంశాలపై అలోచించి పరిస్కారం చూపాలి. మీ పోరాటాలకు మేము నిరంతరం తోడుగా ఉంటామని ముందుకెళ్లాలని అన్నారు.ముఖ్య వక్తలుగా హాజరైన ఎం. హన్మేష్....ముఖ్య వక్తలుగా హాజరైన ఎం హనుమేష్ మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఏళ్ళు దాటినా కూడా ఇంకా మాకు నాణ్యమైన ఉచిత విద్యా కావాలని నిన్నదిస్తున్నాం అంటే ఈ పాలకులకు మన పై ఎంత ప్రేమ ఉందొ అర్థం అవుతున్నది. ఆనాడు స్వతంత్రం వచ్చిన మరుసటి రోజే ప్రతిఒక్కరికి నాన్యమైన ఉచిత విద్యా అందిస్తామని రాజ్యాంగం లో రాసుకున్నాము. నేటికీ దానిని పాలకులు అమలు చేయడం లేదంటే ఎంత దౌర్భాగ్యం అన్నారు. ఈ నారాయణ పేట ప్రాంతం అన్నిరకాలుగా అన్ని రంగాలలో అత్యంత వెనుక బడి ఉన్నది. దీనిని అభివృద్ధి చేయాలనే ఆలోచన ఒక్కరికి లేదు అన్నారు. మనకు సరిఅయిన విద్యా అందిస్తే మనం ఎలా బ్రతకాలో మనం నిర్ణయించుకుంటాం. ఈ స్వతంత్రత పాలకులకు నచ్చదు అందుకే అభివృద్ధి చేయడం లేదు అన్నారు. నేడు విద్యను శ్రీ చైతన్య, నారాయణ, బాష్యం లాంటి ప్రయివేట్ కార్పొరేట్ లకు అప్పచెప్పడం మూలంగా పేదలు విద్యా ను కొనుక్కోలేక విద్యకు దూరం అవుతున్నారు అన్నారు. ప్రతి విద్యార్థి కి విద్యా అందలి దేశం ముందుకు పోవాలంటే ప్రతి వ్యక్తికి ప్రభుత్వం విద్య అందించాలని అందుకు మనం గట్టిగా కొట్లాడాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభ ల సందర్భంగా ఉదయం పదకొండు గంటలకు స్థానిక ప్రెస్ క్లబ్ నుండి విద్యార్థి ప్రదర్శన ప్రారంభం అయి పాత బస్టాండ్ నర్సిరెడ్డి చౌక్, కొత్త బస్టాండ్ అంబేద్కర్ చౌక్ మీదుగా మెట్రో హాల్ చేరుకొని సభ నిర్వహించారు.ఈ మహాసభ లో పి డి ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు పృథ్వీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్. ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ నాగేష్, ప్రముఖ న్యాయవాది ఎం. కాళేశ్వర్. పి డి ఎస్ యూ మాజీ రాష్ట్ర కార్యదర్శి బోయిన్ పల్లి రాము. మాజీ రాష్ట్ర అధ్యక్షులు పి. రామకృష్ణ. మాస్ లైన్ పార్టీ మక్తల్ డివిజన్ కార్యదర్శి ఏ. సలీమ్, నారాయణ పేట్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్, కెంచి నారాయణ, పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి బి. అజయ్ కుమార్,జిల్లా సహాయ కార్యదర్శి సంధ్య. బి. వెంకటేష్. ఉపాధ్యక్షులు గౌస్. జిల్లా కోశాధికారి బి.మహేష్ తదితరులు ప్రశాంగించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



వెల్దండ నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) మండలం పోతేపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ వెంకటయ్య మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందింది దీంతో సమాచారం తెలుసుకున్న బారాస నాయకులు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, లు పరామర్శించి బిఆర్ఎస్ యువ నాయకుడు పోలే అశోక్ ద్వారా 5000 ఆర్థిక సాయం, వెంకటయ్య గౌడ్ 10,000 , తగుళ్ల కొండల్ యాదవ్ 5000 ఆర్థిక సాయం మృతురాలి కుటుంబ సభ్యులు అందజేశారు పోలే అశోక్ ఈదులపల్లి శ్రీనివాసులు బాల్ జంగయ్య తాండ్ర శ్రీనివాసులు అంజి మాస్టర్ తానీషా యాదవ్ లింగమయ్య మరియు పోతే పల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# వందేమాతరం 150 సంవత్సరాల మహోత్సవం



ఊర్కొండ న్యూస్ 22 వుదయం ప్రతినిధి ఈ మహోత్తరమైన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలమూరు మోడీ బండారి శాంతి కుమార్ ఈరోజు జడ్చర్ల పట్టణ కేంద్రంలో నేతాజీ చౌరస్తాలో మన తల్లి భూమి గౌరవాన్ని ప్రతిధ్వనించే సామూహిక వందేమాతరం జాతీయ గీతం 150 వ సంవత్సరం సందర్భంగా శ్రీ భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి ఆదేశానుసారము జడ్చర్ల పట్టణ మాజీ అధ్యక్షుడు సామల నాగరాజు గారి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్త బంధువులతో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్ రావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఆనాడు స్వాతంత్ర ఉద్యమం కోసం జాతిని జాగృతం చేయ డానికి ఉద్భవించిన వందేమాతరం గీతం ఎంతో మందిని ఉత్తేజపరిచి యువతలో దేశభక్తి నింపితెల్లదొరలను తరిమి కొట్టి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంది ప్రతి వ్యక్తులో దేశభక్తి నిండి ఉండాలని ఎక్కడున్న దేశం కొరకు పాటుపడుతూ భారతదేశ సంస్కృతిని కాపాడడం కోసంభారత ఖ్యాతిని ప్రపంచ నలు మూలల వ్యాపింప చేయడం కోసం పనిచేయాలని కార్యకర్తలకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుజ్జుల ప్రతాపరెడ్డి గారు,ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ గౌడ్ గారు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జ్యోతి, శేఖర్, రవి ముదిరాజ్, తాడెం.చిన్న.కృష్ణ, కిట్టు, గౌండ్లరాజు,అవినాష్ శ్రీనివాస్ గౌడ్ అరవింద్ గౌడ్, మయూరినాథ్ దివాకర్ గౌడ్, రామకృష్ణ, ఆంజనేయులు, సాయి రాజేష్, శివకుమార్ . శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ కోర్టు తరలింపు నిర్ణయాన్ని విరమించుకోవాలి:

**బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు**



హుస్నాబాద్(వుదయం) నవంబర్ 22హుస్నాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయస్థానాన్ని ప్రస్తుత పట్టణ ప్రాంతం నుంచి మండలంలోని అటవీ శివారు ప్రాంతానికి తరలించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం హుస్నాబాద్ ఆర్డీఓ కార్యాలయంలో ఏఓకు బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ.. హుస్నాబాద్ కోర్టు దశాబ్దాలుగా పట్టణ నడిబొడ్డున ఉండటం వల్ల స్థానిక ప్రజలకు, న్యాయవాదులకు, కక్షిదారులకు ఎంతో అందుబాటులో ఉందని తెలిపారు. కోర్టును పట్టణానికి దూరంగా, అటవీ ప్రాంతంలోకి తరలించడం వల్ల ప్రజావసరాలు పూర్తిగా దెబ్బతింటాయన్నారు.కొత్త ప్రాంతానికి రవాణా సౌకర్యాలు సరిగా లేక కక్షిదారులు వ్యయప్రయాసలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం కోర్టుకు 1.33 గుంటల విశాలమైన స్థలం అందుబాటులో ఉందని.. ఒకవేళ భవిష్యత్తులో సబ్ కోర్టు మంజూరైనా, ఈ స్థలంలోనే అద్భుతమైన నూతన భవనాన్ని అన్ని వసతులతో నిర్మించవచ్చని స్పష్టం చేశారు.సిద్దిపేట (27 గుంటలు), హుజూరాబాద్ (30 గుంటలు) కోర్టులు సైతం తక్కువ స్థలంలోనే ఉండి పట్టణ కేంద్రాల్లో అద్భుతంగా అభివృద్ధి చెందాయని ఉదహరించారు.న్యాయవాదులు, కక్షిదారుల ఇబ్బందులను, ప్రజాభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకుని కోర్టు తరలింపు నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి బీజేపీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, అకోజు అరుణ్ కుమార్, బొప్పిశెట్టి సాయిరామ్, కోశాధికారి బుర్ర రాజు, సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, ఆశాడపు శ్రీనివాస్, నారోజు నరేష్, లకవాత్ శారద, బీసా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి నవంబర్ 22 (వు దయం ప్రతినిధి) మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు శనివారం కల్వకుర్తి, వెల్దండ కేంద్రాల్లో ఐకెపి భవనాల్లో ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని పేర్కొన్నారు రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి మంది మహిళలకు ప్రత్యేకంగా తయారు చేసిన పోచంపల్లి నేత చీరలను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, పర్వత రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రాంతంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి



గజ్వేల్, నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) గజ్వేల్ ప్రాంతంలో ఈఎస్ఐ ఆస్పత్రిని, కార్యాలయం ఏర్పాటు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్ కి వచ్చిన కార్మిక మరియు ఉపాధి శాఖ మాత్యులు, సిద్దిపేట జిల్లా ఇన్చార్జి వివేక్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో సుమారు 200 పైగా పరిశ్రమలు ఉన్నాయని వీటి పరిధిలో సుమారు 50వేల మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారని, వీరు కాకుండా మున్సిపల్ ప్రైవేట్ సంస్థలో పనిచేసే కార్మికులు ఈ ఎస్సై పరిధిలో ఉన్నారని అన్నారు. ప్రతినెలా కార్మికుల జీతాల నుండి ఈఎస్ఐ కార్పొరేషన్కు లక్షల రూపాయలు జమవుతున్న కార్మికుల ప్రయోజనం మాత్రం సున్నా అని అన్నారు. ఈఎస్ఐ ఆసుపత్రికి వెళ్లాలంటే సంగారెడ్డి మియాపూర్ 200 కిలోమీటర్ల దూరం అన్నారు. సిద్దిపేట జిల్లాలో ఈఎస్ఐ కార్యాలయం, ఆసుపత్రి లేవని అన్నారు దీంతో కార్మికులు వైద్యం కు ప్రైవేట్ ఆస్పత్రిలో చేయించుకుంటున్నారని, ఈఎస్ఐ ద్వారా లబ్ధి పొందే సంక్షేమ పథకాలు, వేతనంతో కూడిన సెలవులు కోల్పోవడం జరుగుతుందని రెండు విధాల ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుంది అని అన్నారు. జిల్లా కార్మిక మంత్రి ఇన్చార్జి కాబట్టి ప్రత్యేక చొరవ తీసుకుని ఈఎస్ఐ కార్యాలయము ఆసుపత్రిని ఏర్పాటు చేసి కార్మిక కుటుంబాలను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఐలయ్య రాజు శివయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్మిక కోడ్ చట్టాలను రద్దు చేయాలి.. సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



గజ్వేల్, నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత కార్మిక వర్గాన్ని కార్పొరేట్ కంపెనీలకు బానిసలుగా మార్చే విధంగా నూతన కార్మిక కోడులను దేశంలో అమలు చేస్తుందని గజ్వేల్ నియోజకవర్గంలో శనివారం సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. నూతన కోడ్ల అమలును నిరసిస్తూ రానే మద్రాస్ లిమిటెడ్ పరిశ్రమ గేటు వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వతంత్రం రాక ముందు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడి 29 కార్మిక చట్టాలను సాధించుకుంటే పార్లమెంట్లో ఎలాంటి చర్చ జరపకుండా స్థాయి సంఘాలు ఏర్పాటు చేయకుండా భారత కార్మిక వర్గం భద్రతను వదిలేసి కార్మిక శాఖ, ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీస్, పొల్యూషన్ కౌంటర్ బోర్డు అధికారలను తొలగించింద ని అన్నారు. పర్మినెంట్ కార్మికుల అనే విధానం లేకుండా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరుతో కార్మికులను రిక్రూట్మెంట్ చేసుకోవచ్చని కోడూలో ఉందని అన్నారు కార్మిక రక్షణ కవచాలను ఈ ఎస్ ఐ,పి ఎఫ్ యజమానుకు వదిలి వేసిందని అన్నారు. రైతాంగ పోరాటం స్ఫూర్తి తీసుకొని నూతన కార్మిక కోడ్ చట్టాలను రద్దు చేసే వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ చంద్రశేఖర్ రెడ్డి వెంకట్రావు బిక్షపతి సాజిద్ యాదగిరి ఎల్లయ్య రంగు శ్రీనివాస్ ఎన్ లక్ష్మణ్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# గాజాలో హమాస్ భారీ సొరంగాన్ని గుర్తించిన ఇజ్రాయెల్



హమాస్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ.. ఇజ్రాయెల్ రక్షణ దళాలు గాజా స్ట్రిప్‌పై తమ దాడులను కొనసాగిస్తున్నాయి. హమాస్ ఉగ్రవాద సంస్థను పూర్తిగా అంతం చేయడమే ఈ దాడుల లక్ష్యం కాగా.. ఇజ్రాయెల్ దళాలు గాజాలో ఇప్పటి వరకు బయటపడ్డ వాటిలో అత్యంత భారీ, సంక్లిష్టమైన హమాస్ టన్నెల్‌ను గుర్తించాయి. ఈ టన్నెల్ నిర్మాణ తీరుతెన్నులు, అందులోని వసతులు చూసి ఇజ్రాయెల్ సైన్యం ఆశ్చర్య పోయింది. ముఖ్యంగా 7 కిలో మీటర్ల పొడవు, 25 మీటర్ల లోతు, 80 గదులతో ఉండడంతో ముక్కున వేలే సుకుంటుంది. ఐడీఎఫ్ గుర్తించిన ఈ సొరంగం దాదాపు 7 కిలో మీటర్ల పొడవు ఉంది. భూమి ఉపరితలం నుంచి 25 మీటర్ల లోతులో నిర్మించిన ఈ టన్నెల్‌లో ఏకంగా 80 గదులు ఉన్నాయి. ఈ భారీ సొరంగం అంతర్గత దృశ్యాలతో కూడిన వీడియోను ఇజ్రాయెల్ తాజాగా విడుదల చేసింది. లోపల టైల్స్‌తో సహా పక్కా నిర్మాణాలు చేపట్టడంతో.. దీన్ని దాదాపు ఓ భూగర్భ నగరంగా హమాస్ నిర్మించుకుందని ఐడీఎఫ్ దళాలు వెల్లడించాయి. సొరంగంలో పడక గదులు, పశ్చిమ దేశాల తరహా టాయిలెట్‌లతో కూడిన బాత్రూమ్‌లు, కమాండ్ కంట్రోల్ రూమ్‌లు వంటి ప్రత్యేక సదుపాయాలను హమాస్ ఏర్పాటు చేసుకుంది. దీర్ఘకాలికంగా నివాసం ఉండేందుకు అవసరమైన అన్ని వసతులతో పాటు భారీగా ఆయుధ నిల్వలను కూడా ఐడీఎఫ్ ఈ టన్నెల్‌లో స్వాధీనం చేసుకుంది. ఈ సొరంగం హమాస్‌కు చెందిన అత్యంత కీలకమైన కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ దళాలు నిర్ధారించాయి. హమాస్ కీలక నేతలైన మొహమ్మద్ సిన్వార్, మొహమ్మద్ షబానా వంటి వారు ఇందులో తలదాచుకునేవారని ఐడీఎఫ్ తెలిపింది. ఈ టన్నెల్ నిర్మాణ సంక్లిష్టత, అందులోని అధునాతన సదుపాయాలు హమాస్ నాయకత్వానికి, సాధారణ ఉగ్రవాదులకు మధ్య ఉన్న వైరుధ్యాన్ని స్పష్టం చేస్తున్నాయి.

# ఎయిర్ షోలో కుప్పకూలిన

## భారత తేజస్ యుద్ధ విమానం

ప్రతిష్ఠాత్మకమైన దుబాయ్ ఎయిర్ షోలో సంచలనం జరిగింది. ఏరియల్ డిస్‌ప్లేలో పాల్గొన్న ఒక భారతీయ యుద్ధ విమానం ప్రమాదానికి గురై.. కూలిపోయింది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ( హెచ్ఏఎల్ ) తయారుచేసిన తేజస్ ఫైటర్ జెట్ స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 2:10 గంటల ప్రాంతంలో.. గాల్లో చక్కర్లు కొడుతుండగా అకస్మాత్తుగా కూలిపోయింది. దీంతో ఈ దుబాయ్ ఎయిర్ షోను వీక్షించడానికి భారీగా తరలివచ్చిన జనం.. అక్కడ గుమిగూడారు. తేజస్ యుద్ధ విమానం కూలిన ఘటనలో దాన్ని నడుపుతున్న పైలట్ ప్రాణాలు కోల్పోయినట్లు.. భారత వైమానిక దళం (ఐఏఎఫ్) ఒక ప్రకటన విడుదల చేసింది. ఇక తేజస్ యుద్ధ విమానం.. గాల్లో గింగిరాలు తిరిగి నేలను ఢీకొట్టిన వెంటనే క్రాష్ అయింది. దీంతో ఆ ప్రాంతం నుంచి దట్టమైన, నల్లటి పొగ కమ్ముకుంది. దీంతో అక్కడికి వచ్చిన ప్రజల్లో తీవ్ర భయాందోళన నెలకొంది. ఈ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీని ఏర్పాటు చేస్తున్నట్లు ఐఏఎఫ్ ప్రకటించింది. ఈ సందర్భంలో పైలట్ కుటుంబానికి ఐఏఎఫ్ అండగా ఉంటుందని తెలిపింది. ఇక ఈ తేజస్ యుద్ధ విమాన ప్రమాదం జరిగిన వెంటనే ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్, సంబంధిత అధికారులు.. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఎయిర్ షోలో భాగంగా నెగిటివ్ గ్రావిటీ ఫోర్స్ టర్న్ నుంచి పైలట్ ఆ ఫైటర్ జెట్‌ను కంట్రోల్ చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నెగటివ్ గ్రావిటీ ఫోర్స్ అంటే.. యుద్ధ విమానాలు వేగంగా ఎగురుతూ కిందికి పల్టీలు కొట్టడం, తలకిందులుగా ఉండి చేసే విన్యాసాలు. సాధారణంగా ఇలాంటి నెగటివ్ గ్రావిటీ ఫోర్స్ విన్యాసాల సమయంలో పైలట్‌పై తీవ్ర ఒత్తిడి పడుతుంది. ఈ నెగటివ్ గ్రావిటీ ఫోర్స్ నుంచి సరైన సమయంలో యుద్ధ విమానాన్ని సాధారణ స్థితికి తీసుకురాలేకపోతే.. అది కంట్రోల్ తప్పి కూలిపోయే ప్రమాదం ఉంటుంది. మరోవైపు.. ఈ తేజస్ యుద్ధ విమానానికి సంబంధించి.. ఇటీవల నెట్టింట జరిగిన ప్రచారం.. దానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన క్లారిటీ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దుబాయ్ ఎయిర్ షో 2025లో భాగంగా పాల్గొనే భారత లైట్ కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ అయిన తేజస్ ఎంకే1 ఫైటర్ జెట్ నుంచి ఆయిల్ లీకవుతోందని సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు, వీడియోలు ఇటీవల వైరల్ అయ్యాయి.

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధనికి ముగింపు పలికేదిశగా అమెరికా ప్రయత్నాలు




సుమారు నాలుగేళ్లుగా కొనసాగుతున్న రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే దిశగా అమెరికా కీలక అడుగు వేసింది. ఈ మేరకు 28 అంశాలతో కూడిన ఒక ముసాయిదా శాంతి ప్రణాళికను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి అధికారికంగా అందజేసింది. అయితే, ఈ ప్రణాళిక రూపకల్పనలో ఉక్రెయిన్‌ను భాగస్వామిని చేయకపోవడంపై కీవ్‌తో పాటు ఐరోపా దేశాల్లోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. జెలెన్‌స్కీ ఈ ప్రతిపాదనను ఇంకా అంగీకరించలేదు, తిరస్కరించనూ లేదు.ఈ పత్రంలోని వివరాల ప్రకారం అమెరికా నుంచి భద్రతా హామీలు పొందాలంటే తూర్పున ఉన్న డాన్‌బాస్ ప్రాంతాన్ని రష్యాకు వదిలేయడంతో పాటు, సైన్యం పరిమాణాన్ని కూడా తగ్గించుకోవాల్సి ఉంటుందని తెలుస్తోంది. అయితే, ఈ ఒప్పందంలో కేవలం ఉక్రెయిన్ మాత్రమే కాకుండా మాస్కో కూడా కొన్ని రాజీలకు రావాల్సి ఉంటుందని అమెరికా అధికారులు స్పష్టం చేస్తున్నారు.గురువారం కీవ్‌లో అమెరికా సైనిక ప్రతినిధులతో సమావేశమైన జెలెన్‌స్కీ ఈ ప్రతిపాదనపై వాషింగ్టన్‌తో 'నిర్మాణాత్మకమైన, నిజాయతీతో కూడిన వేగవంతమైన చర్చలకు' సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ప్రణాళిక అందిన మాట వాస్తవమేనని ఆయన కార్యాలయం ధ్రువీకరించింది. రానున్న రోజుల్లో జెలెన్‌స్కీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడనుండగా, ఈ సంభాషణ అత్యంత కీలకం కానుంది.అమెరికా ప్రణాళికపై ఐరోపా దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. రష్యా నుంచి స్పష్టమైన హామీలు లేకుండా ఉక్రెయిన్‌పై భారీ రాయితీల కోసం ఒత్తిడి తేవడంపై అసంతృప్తిగా ఉన్నాయి. 'శాంతి అంటే లొంగిపోవడం కాదు' అని ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్–నోయెల్ బారోట్ స్పష్టం చేశారు.

## జీ20 సదస్సులో మేము పాల్గొనటం లేదు



దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో జరగనున్న జీ20 సదస్సులో తాము పాల్గొంటున్నామంటూ వస్తున్న వార్తలను అమెరికా తీవ్రంగా ఖండించింది. ఈ సదస్సును బహిష్కరించాలన్న నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం స్పష్టం చేసింది. సదస్సులో పాల్గొనేందుకు అమెరికా అంగీకరించిందని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా చేసిన ప్రకటన ఇరు దేశాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది.గురువారం అధ్యక్షుడు రామఫోసా మాట్లాడుతూ.. జీ20 సదస్సులో పాల్గొనే విషయంలో ట్రంప్ ప్రభుత్వం మనసు మార్చుకుందని, ఇది చాలా సానుకూల పరిణామమని వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికా ఇక్కడ ఉండటం అవసరమని ఆయన అన్నారు.అయితే, ఈ వ్యాఖ్యలను వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ తీవ్రంగా ఖండించారు. "దక్షిణాఫ్రికాలో జరగనున్న జీ20 అధికారిక చర్చల్లో అమెరికా పాల్గొనడం లేదు" అని ఆమె స్పష్టం చేశారు. "దక్షిణాఫ్రికా అధ్యక్షుడు అమెరికా గురించి, మా అధ్యక్షుడి గురించి నోరు పారేసుకున్నట్లు గమనించాను. అలాంటి భాషను అధ్యక్షుడు గానీ, ఆయన బృందం గానీ సహించదు" అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు.

## నోబెల్ శాంతి బహుమతితో చిక్కులు..



దేశం వదలలేని దుస్థితిలో కొరీనా మాచడో వెనిజులా విపక్ష నేత, ధీశాలి మరియా కొరీనా మాచడోకు ఇటీవల నోబెల్ శాంతి బహుమతి లభించిన విషయం తెలిసిందే. అయితే, ప్రస్తుతం ఆ గౌరవం ఆమెకు అతి పెద్ద సవాలుగా మారింది. తాజాగా, మరియా కొరీనా మాచడో నోబెల్ బహుమతి స్వీకరించడానికి ఒకవేళ దేశం దాటితే.. ఆమెను తక్షణమే పరారీలో ఉన్న నేరస్థురాలిగా ప్రకటిస్తామని వెనిజులా అటార్నీ జనరల్ తారెక్ విలియం సాబ్ సంచలన ప్రకటన చేశారు. కానీ, డిసెంబర్ 10న నార్వే రాజధాని ఓస్లోలో జరగనున్న నోబెల్ శాంతి బహుమతి ప్రదానోత్సవానికి హాజరు కావాలంటే మాచడో వెనిజులా వదిలి వెళ్లాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆమెపై ఉగ్రవాదం, దేశద్రోహం, ద్వేషం రెచ్చగొట్టడం వంటి తీవ్రమైన ఆరోపణలతో కేసులలో విచారణ కొనసాగుతోంది. ఒకవేళ కొరీనా ధైర్యం చేసి దేశం దాటి వెళ్తే ఆమెను అంతర్జాతీయంగా వారంట్ జారీ చేసి అరెస్ట్ చేయించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. కాగా, నోబెల్ కమిటీ మాచడోకు వెనిజులాలో ప్రజాస్వామ్యం కోసం, ఏకాధిపత్య పాలనకు వ్యతిరేకంగా శాంతియుతంగా పోరాడిన ధైర్యాన్ని కొనియాడింది. ప్రస్తుతం మరియా కొరీనా కారకాస్‌లోనే ఉన్నారు. ఈ క్రమంలో ఆమె దేశం దాటి నోబెల్ బహుమతిని స్వీకరిస్తుందా.. లేక కార్యక్రమానికి గైర్హాజరు అవుతుందా అనేది తెలియాల్సి ఉంది.

# 7 కోట్ల నగదు దోపిడీ:

# ఆర్‌బీఐ ఫేక్ ఐడెంటిటీతో సాయుధుల దుండగాలు




బెంగళూరు: కర్ణాటకలో రూ. 7 కోట్ల నగదు దోపిడీ ఘటనలో దొంగలను పట్టుకోవడానికి పోలీసులు భారీ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. బెంగళూరులోని బ్యాంకు బ్రాంచీల మధ్య నగదు రవాణా చేస్తున్న వ్యాన్‌ను ఆరుగురు సాయుధులు రిజర్వ్ బ్యాంక్ అధికారుల వేషంలో దోచుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు.బుధవారం మధ్యాహ్నం నగరంలో రద్దీ రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది. ఆ రోజు వ్యాన్‌లో డ్రైవర్, క్యాష్ కస్టోడియన్, ఇద్దరు సాయుధ గార్డులు ఉన్నారు. దొంగలు తమను ఆర్‌బిఐ అధికారులని పరిచయం చేసి, పెద్ద మొత్తంలో డబ్బును సరైన పత్రాలు ఉన్నాయా అని ధృవీకరించాలని వ్యాన్ సిబ్బందిని చెప్పినట్లు చెప్పారు.దొంగలు క్యాష్ కస్టోడియన్, గార్డులను ఆయుధాలతో బెదిరించి ఎస్‌యూవీకి ఎక్కమని ఆదేశించారు. తరువాత వ్యాన్‌ను కొన్ని కిలోమీటర్ల వరకు వెంబడించిన తర్వాత, డ్రైవర్‌ను బలవంతంగా బయటకు పంపి, నగదును ఎస్‌యూవీలోకి తరలించి పరారయ్యారు.ఈ ప్రాంతంలో సీసీటీవీ కెమెరాలు తక్కువగా ఉండటంతో, పోలీసులు ముఠా ఒకటి కంటే ఎక్కువ వాహనాలు ఉపయోగించారా అని కూడా దర్యాప్తు చేస్తున్నారు. దోపిడీ కేసును కంపెనీ ఉద్యోగులు ఇన్‌వాల్వ్ అయ్యారా అనే కోణంలో కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు.దోపిడీకి ఉపయోగించిన ఎస్‌యూవీపై నకిలీ నంబర్ ప్లేట్‌తో 'గవర్నమెంట్ ఆఫ్ ఇండియా' స్టిక్కర్ ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెప్పారు, పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు, కానీ దొంగలు ఏ వాహనంలో పారిపోవారన్న విషయంలో స్పష్టత లేదు. హోంమంత్రి పరమేశ్వర తెలిపారు, 'వారు వాహనాలను మార్చి డబ్బును తరలించారని అంచనా.'రాష్ట్రంలో ఇటీవలి భారీ బ్యాంకు దోపిడీలను ఛేదించినట్లు, ఈ కేసు కూడా త్వరలోనే ఛేదిస్తారని హోంమంత్రి పేర్కొన్నారు. మే నెలలో విజయపుర జిల్లాలోని ఒక బ్యాంకు నుంచి డూప్లికేట్ లాకర్ కీ ఉపయోగించి 59 కిలోల బంగారం దోచడం జరిగిన సంగతి గుర్తొచ్చింది. ఆ కేసులో 39 కిలోల బంగారం, కొంత నగదును పోలీసులు స్వాధీనం చేసారు మరియు 15 మందిని అరెస్ట్ చేశారు, వీరిలో ఇద్దరు మాజీ బ్యాంకు ఉద్యోగులు ఉన్నారు.

# పాకిస్థాన్‌లో భారీ పేలుడు..

# 15 మంది మృతి, ఏడుగురికి తీవ్ర గాయాలు



పాకిస్థాన్‌లో పారిశ్రామిక భద్రతా ప్రమాణాల వైఫల్యం మరోసారి తీరని విషాదాన్ని మిగిల్చింది. పంజాబ్ ప్రావిన్స్‌లోని ఫైసలాబాద్ నగరంలో గ్లూ (గమ్) తయారుచేసే ఒక ఫ్యాక్టరీలో భారీ బాయిలర్ పేలుడు సంభవించింది.ఈ భయంకర ప్రమాదంలో 15 మంది కార్మికులు మృత్యువాత పడగా.. ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు జరిగిన ప్రదేశంలో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. శిథిలాల కింద ఇంకా కొందరు చిక్కుకొని ఉండవచ్చనే అనుమానంతో.. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా వర్గాలు నివేదిస్తున్నాయి.ఫైసలాబాద్‌లోని పారిశ్రామిక ప్రాంతంలో జరిగిన ఈ పేలుడు తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. పేలుడు ధాటికి ఫ్యాక్టరీ భవనం పూర్తిగా కుప్పకూలింది. అంతేకాకుండా చుట్టుపక్కల ఉన్న ఇళ్లు, ఇతర నిర్మాణాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. అయితే పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియలేదు. కానీ దీనికి కారణం ఏంటో తెలుసుకోవాలని పోలీసులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇప్పటికే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఫ్యాక్టరీ యజమాని పరారీ కాగా.. మేనేజర్‌ను స్థానికపోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భద్రతా నిబంధనలను నిర్లక్ష్యం చేయడం వల్లనే ఈ ఘోరం జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఈ ఘోర ప్రమాదంపై పంజాబ్ ముఖ్యమంత్రి మరయం నవాజ్ షరీఫ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు తక్షణమే సహాయం అందించాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు. పాకిస్థాన్‌లోని పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలను యజమానులు గాలికొదిలేయడం వల్ల తరచూ ఇటువంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్థానిక మీడియా విశ్లేషిస్తోంది. కఠినమైన భద్రతా నిబంధనలు లేకపోవడం, కార్మికులకు సరైన శిక్షణ ఇవ్వకపోవడం, పాతబడిన యంత్రాలను వినియోగించడం వంటి అంశాలు ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. గతంలో ఫైసలాబాద్‌లో ఇలాంటి ప్రమాదాలు జరగడం పరిస్థితికి అద్దం పడుతోంది. గత ఏడాదే ఇదే నగరంలో జరిగిన మరో బాయిలర్ పేలుడులో 12 మంది మరణించారు.

# గవర్నర్లకు గడువు విధించే వరకూ విశ్రమించేది లేదు



చెన్నై : రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు క్లియర్ చేయడానికి గడువు విధించే వరకూ విశ్రమించేది లేదని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పష్టం చేశారు. గవర్నర్లకు కాలపరిమితి నిర్ణయించడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 200ను సవరించాలని స్టాలిన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు స్టాలిన్ ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు చేశారు. రాష్ట్రపతి ప్రశ్నలకు సమాధానంగా సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పు ఈ ఏడాది ఏప్రిల్ 8న అదే కోర్టు వెల్లడించిన ఆదేశాలపై 'ప్రభావం చూపదు' అని కూడా స్టాలిన్ తెలిపారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి నిరవధికంగా నిలిపివేసిన పది బిల్లులు ఆమోదం పొందినట్టుగానే భావించాలని ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే.రాష్ట్రాల హక్కులు, నిజమైన సమాఖ్యవాదం కోసం డీఎంకే పోరాటం కొనసాగుతుందని స్టాలిన్ ఈ పోస్టులో స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర గవర్నర్ రవి యొక్క "పాకెట్ వీటో సిద్ధాంతం", అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను రాజ్ భవన్ చంపవచ్చు లేదా పూడ్చి పెట్టవచ్చు అనే వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించిందని స్టాలిన్ వివరించారు. "తమిళనాడు గవర్నర్‌తో సహా ప్రజాస్వామ్యంగా ఎన్నికైన ప్రభుత్వాలతో విభేదిస్తున్న దేశంలోని గవర్నర్లపై మా న్యాయ పోరాటం కొనసాగుతోంది. ఎన్నికైన ప్రభుత్వానికి అనుగుణంగా పనిచేయాలని, ప్రజాఅభీష్టానికి జవాబుదారీగా ఉండాలని గవర్నర్లపై ఒత్తిడి తీసుకొస్తాం' అని స్టాలిన్ చెప్పారు. అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు నిర్ణయం తీసుకోవడానికి కాలపరిమితి విధించలేమని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ఒక రోజు తర్వాత స్టాలిన్ ఈ ప్రకటన చేశారు. స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా గవర్నర్ రవితో అనేక అంశాలపై, ముఖ్యంగా ఉన్నత విద్య, రాష్ట్ర నిధులతో నడిచే విశ్వవిద్యాలయాల విషయాలపై సంఘర్షణ పడుతుంది. అలాగే గవర్నర్ పది బిల్లులను నిరవధికంగా నిలిపి ఉంచడంపై సుప్రీంకోర్టును స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. తమిళనాడు చేస్తున్న న్యాయపోరాటంతో బిల్లుల ఆమోదానికి గవర్నర్లు నిరవధికంగా ఆటంకం కలిగిస్తే, తాము చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించుకునే అవకాశం న్యాయస్థానాలకు లభించింది.

# శాంతి కోసం మణిపూర్‌లో ఆందోళనలు




ఇంఫాల్ :శాంతి, స్వేచ్ఛా కదలికల కోసం మణిపూర్‌లో ప్రజలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రాజధాని ఇంఫా ల్‌లో జరిగిన మార్చ్‌ను భద్రతా సిబ్బంది లాఠీ చార్జి, టియర్ గ్యాస్ షెల్స్‌ను ప్రయోగించి చెదరగొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు ఆందోళనకారులు గాయపడ్డారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించాలనే డిమాండ్‌తో ఆందోళనకారు లు రాజ్‌భవన్ వైపు మార్చ్‌గా వెళుతుండగా మార్గమధ్యలో భద్రతాసిబ్బంది బారికేడ్లతో అడ్డుకున్నారు. ఆందోళనకారులు ఈ బారికేడ్లను దాటి వెళ్లడానికి ప్రయత్నించగా వారిపై సిబ్బంది లాఠీచార్జి చేశారు. కాగా, రెండేండ్లుగా నిలిచిపోయిన మణిపూర్ సంగై ఫెస్టివల్‌ను ఈ ఏడాది నుంచి పున:ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ఫెస్టివల్ ప్రారంభానికి ఒక రోజు ముందు ఈ ఆందోళనలు జరిగాయి. ఇలాంటి వేడుకల కన్నా ముందుగా హింసాకాండతో నిరాశ్రయులైన ప్రజలను వారి వారి ఇండ్లకు సురక్షితంగా తిరిగి వచ్చేలా చూడాలని, మణిపూర్ అంతటా శాంతిని, సాధారణ స్థితిని తిరిగి స్థాపించాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. అలాగే ప్రజల గొంతుకలను బలవంతంగా అణిచి వేయడాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. మణిపూర్ సంగై ఫెస్టివల్ అనేది రాష్ట్రంలో అతిపెద్ద పర్యాటక ఉత్సవం. చివరిసారిగా దీన్ని 2022లో నిర్వహించారు. 2023, 2024ల్లో హింసాకాండ కారణంగా దీన్ని నిర్వహించలేదు.అయితే ఈ ఏడాది నవంబర్ 21 నుంచి 30 వరకూ 10 రోజుల పాటు దీన్ని నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు. ఈ ఉత్సవానికి మద్దతు ఇవ్వాలని మణిపూర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పునీత్ గోయల్ ఇటీవల ఒక ప్రకటన విడుదల చేశారు.

# శబరిమల భక్తులకు గుడ్ న్యూస్ స్పాట్ బుకింగ్స్ ఆంక్షలు సడలింపు



కేరళ: కేరళ హైకోర్టు శబరిమల శ్రీ అయ్యప్పస్వామి దర్శనం కోసం స్పాట్ బుకింగ్స్‌పై పెట్టిన కఠిన ఆంక్షలను గణనీయంగా సడలించింది. ఇకపై రోజువారీ రద్దీని బట్టి ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు, రాష్ట్ర పోలీసు అధిపతి సంయుక్తంగా నిర్ణయం తీసుకోవచ్చని కోర్టు స్పష్టం చేసింది. భక్తుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని ఈ సౌలభ్యం కల్పించినట్లు తెలుస్తోంది.గతంలో రోజుకు 20 వేల మందికి అనుమతి ఉన్న స్పాట్ బుకింగ్స్‌ను భారీ రద్దీ కారణంగా కేవలం 5 వేలకు తగ్గించారు. ఈ నిర్ణయం వేలాది మంది అయ్యప్ప భక్తులను నిరాశపరిచింది. చాలా మంది రాత్రికి రాత్రి బయలుదేరి వచ్చినప్పటికీ దర్శన టోకెన్ రాకపోవడంతో తిరిగి వెనుదిరగాల్సి వచ్చింది. ఈ ఇబ్బందుల నేపథ్యంలోనే హైకోర్టు జోక్యం చేసుకుంది.ప్రస్తుతం నీలక్కల్ వద్ద ప్రత్యేక స్పాట్ బుకింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. భక్తులు అక్కడే తమకు టోకెన్ లభిస్తుందన్న ఆశతో బారులు కడుతున్నారు. ఇకపై రద్దీ తీవ్రత ఎంత ఉందన్న దాన్ని బట్టి బోర్డు, పోలీసులు సంయుక్తంగా సంఖ్యను పెంచే అవకాశం ఉంది. దీంతో ఎటువంటి ముందస్తు బుకింగ్ లేకుండా వచ్చే భక్తులకు ఊరట లభించనుంది. మరోవైపు ఆన్‌లైన్ వర్చువల్ క్యూ ద్వారా ప్రతిరోజూ 70 వేల మందికి సులువుగా దర్శనం కల్పిస్తున్నారు. అయితే ఆన్‌లైన్ స్లాట్ రాని వారు, లేదా ఆఖరి నిమిషంలో అయ్యప్ప దీక్ష తీసుకున్న భక్తుల కోసం స్పాట్ బుకింగ్ అవసరమన్న వాదన బలంగా వినిపిస్తోంది. హైకోర్టు తీర్పుతో ఈ మండల మకరవిళక్కు సీజన్‌లో లక్షలాది మంది స్వామి దర్శనం సుగమం కానుంది. స్వామీ శరణం!

## ఘోర రోడ్డుప్రమాదం.. నలుగురు దుర్మరణం

ముంబై: డ్రైవర్ కు గుండెపోటు రావడంతో ఓ కారు రోడ్డు ప్రమాదానికి గురైంది. అదుపు తప్పి ఇతర వాహనాలను ఢీ కొట్టడంతో నలుగురు దుర్మరణం చెందారు.ఈ ఘోర విషాద ఘటన మహారాష్ట్రలోని అంబర్ నాథ్ ప్రాంతంలో జరిగింది. శివసేన అభ్యర్థిని తీసుకెళ్తున్న కారు డ్రైవర్ ఉన్నట్టుండి గుండెపోటుకు గురయ్యాడు. దాంతో కారు అదుపు తప్పి డివైడర్ ను దూకి.. ఎదురుగా వస్తోన్న 5 వాహనాలను ఢీ కొట్టింది. శుక్రవారం (నవంబర్ 21) సాయంత్రం జరిగిన ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ సహా నలుగురు ప్రాణాలు కోల్పోగా.. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. కారు నడుపుతున్న డ్రైవర్ కాలు యాక్సిలరేటర్ పై ఇరుక్కోవడంతో గుండెపోటుకు గురైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా ప్రాంతానికి చేరుకుని క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు. కారు నుజ్జు నుజ్జవ్వడంతో దానికి రోడ్డు పక్కకు జరిపి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా క్లియర్ చేశారు.

## సంపాదకీయం

# కశ్మీరీలపై నమ్మకం పోగొడతారా?

కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా... ఆసేతు శీతాచలం.. ఇవే భారతదేశం గురించి అభివర్ణించడానికి అలవాటుగా వాడే పదాలు. ఇందులో ఏదిలేకున్నా ఈ మహత్తర భారత ముఖచిత్రం అసంపూర్ణమవుతుంది. మూడు దఫాలుగా ఈ దేశాన్ని పాలిస్తున్న మోడీ సర్కారుకు మాత్రం ఈ రెండు ప్రాంతాలూ పంటి కింద రాయిలాగా తగులుతుంటాయి. ఏమంటే ఈ రెండు చోట్ల వారెప్పుడూ అధికారంలోకి రారు. పైగా కాశ్మీర్‌లో వేర్పాటువాదం చెలరేగిపోతున్నట్టు ప్రచారం చేసి మిగిలిన చోట్ల ఓట్లు పొందడానికి పాచికలు వేస్తారు. అక్కడ సాయుధ చర్యలు సంచలనమవుతాయి. అసలు కాశ్మీర్ స్వయం ప్రతిపత్తికి రాజ్యాంగం హామీ ఇచ్చిన 370వ అధికరణానికే ఎసరుపెట్టారు. రాష్ట్రాన్ని రెండు ముక్కలుగా చేసి కేంద్ర పాలితం చేశారు. అందుకే అక్కడి ప్రజలు వారిని ఓడించి నేషనల్ కాన్ఫరెన్స్‌ను గెలిపించారు. ఆర్టికల్ 370 రద్దు వల్ల తామేదో అద్భుత ఫలితాలు సాధించినట్టు ఊదరగొట్టినా తర్వాత పరిణామాలు ప్రతికూలంగానే వున్నాయని పహల్గాం దాడితో తేలిపోయింది. ఇటీవల ఎర్రకోట దగ్గర పేలుడు తర్వాత మరోసారి కాశ్మీర్ చర్చ పెరిగింది. ఉగ్రవాదులతో సంబంధం గలవారు కాశ్మీర్‌లో పట్టుపడటం ఇందుకు కారణంగా చూపుతున్నారుగానీ ఈ ధోరణి ముందు నుంచి వున్నదే. దీనివల్ల ఒక విధంగా కాశ్మీరీలపైనే నమ్మకం సన్నగిల్లే పరిస్థితి వచ్చిందని సాక్షాత్తూ దాని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లానే ఆవేదన చెందుతున్నారు. ఎవరో కొద్దిమంది చేసిన పనులకు మా ప్రజలందరినీ అనుమానిస్తారా? కేంద్రం, లెఫ్టినెంట్ గవర్నర్ యంత్రాంగం కలసి చేసే నిర్వాకాల వల్ల మా హోదాతో పాటు గౌరవం కూడా పోయింది. ఇప్పుడు కాశ్మీర్‌కు చెందిన డ్రైవర్లు కూడా ఢిల్లీ కింద రిజిస్టర్ చేసుకుంటున్నారు. నేను కూడా మా నెంబర్‌తో ప్రయాణించాలంటే సందేహించాల్సి వస్తున్నది అని ఆయన వాపోయారు. మాకు మళ్లీ పూర్తి హోదా వస్తుందని చెప్పారు%ో%ఎప్పుడు అని ప్రశ్నించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వాక్కుల ప్రత్యేకత గురించి చెప్పనవసరం లేదు. సినిమాల్లో సన్నివేశాలనుబట్టి మారినట్టే ఆయన మాటలు కూడా వ్యూహాత్మకంగా మారుతుంటాయి. ఇప్పుడాయన చేగువేరా మాటలను వదలి సనాతన సినీ యోగ మార్గం పట్టారు. తన హోదాతో ఎన్‌డిఎ కు అనధికార రాయబారిగా రాజకీయ సేవ చేస్తున్నారు. తిరుమల శేషాచలం అడవుల్లోనే ఎర్రచందనం మరింత గట్టిగా వుండటానికి వెంకటేశ్వరస్వామి రక్తంతో తడవడమే కారణమని గతంలో ఎవరూ చెప్పని వనపురాణం తీసుకొచ్చారు. ఇప్పుడు పుట్టపర్తిలో ఆయన సత్యసాయిబాబా జన్మ సిద్ధాంతం కనిపెట్టారు. సాయిబాబా శతజయంతిని అధికారికంగా నిర్వహించడంపై చాలా విమర్శలు వచ్చాయి. మిగిలినవన్నీ వదలిపెట్టి ఆయన మంచినీటికి నిధులు ఇచ్చారనేది ఇప్పుడు ప్రధానమై కూర్చుంది. అయినా అభ్యంతరాలు కోర్టు కొట్టివేసింది గనక జరుపుతున్నారనుకుందాం. ఏకంగా ప్రధాని పాల్గొన్నారు. వారు వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎలాగూ వెళతారు కదా.. వెళ్లారు. మోడీ తనదైన శైలిలో సాయిబాబాను పొగిడేశారు. చంద్రబాబు సాయిబాబా దైవస్వరూపమని కీర్తించారు. ఈ దైవం బాగా వెనకబడిన ప్రాంతమైన పుట్టపర్తిలోనే పుట్టాలని ఎందుకు నిర్ణయించుకున్నారో పవన్ కల్యాణ్ విశదీకరించడం కొసమెరుపైంది. అంటే సాయిబాబా ముందే అనుకుని ఇక్కడ పుట్టారన్నమాట. నిజానికి వీరందరికంటే ఐశ్వర్యా రారు మాటలే మెరుగ్గా వున్నాయి. కులమతాలకు అతీతంగా ప్రేమతో జీవించాలని ఆమె చెప్పారు. దేవుడొక్కడే నన్నారు. విశేషమేమంటే ఆరెస్సెస్‌కు ఒక దశలో సాయిబాబా అంటే పడేది కాదు! ఇప్పటికి షిర్డీ సాయిబాబాను పూజించవద్దంటారు. ఎందుకంటే%ో%మతం, దేవుడు వారి వ్యూహాలకు అనుగుణంగా వుంటేనే. నీకు బెనీ అబ్బకు బెబ్బే అని కథ. కోర్టులో జడ్జి ఏమడిగినా బెబ్బే అనాలని ట్రైనింగ్ ఇచ్చిన లాయర్‌కు కేసు గెలిచాక ఫీజడిగితే బెబ్బే అన్నాడట క్లయింట్. దర్శక ధీరుడు రాజమౌళి సంగతి అలాగే అయింది. అల్లూరి సీతారామరాజును కూడా రాముడిలా చిత్రించిన ఆయన అదే రామాంజనేయ యుద్ధంలో చిక్కుకుపోవలసి వచ్చింది. మహేష్‌బాబుతో రాబోయే చిత్రానికి 'వారణాసి' అని పేరు పెట్టి భారీ ప్రమోషన్ చేయాలని తలపెట్టారు. అయితే ఈవెంట్‌లో సాంకేతిక చిక్కులు వచ్చేసరికి హనుమంతుడు సహకరించడంలేదని విసుక్కున్నారు. రాజమౌళి తండ్రి, రచయిత అయిన విజయేంద్ర ప్రసాద్‌ను బిజెపి రాజ్యసభకు పంపింది. ఆయనతో పాటు భార్య రమ కూడా ఆంజనేయ భక్తులట. దేవుడిపై పెద్దగా నమ్మకం లేదనే రాజమౌళి%ో%వారు చెప్పినట్టుగ హనుమంతులవారు తనకు సహాయం రాలేదని చమత్కరించారు.

దాంతో సంఘపరివార్ వీరభక్తులు ఆయనపై ట్రోలింగ్‌లు గుప్పించడమే గాక కేసు కూడా పెట్టించేశారు. అంతవరకూ ఏదో అనుకుంటే కేంద్రమంత్రి బండి సంజరు సహా రంగంలోకి దిగిపోయారు. రాజమౌళి దేవుడిని నమ్మేలా చేయాలని ఆ దేవునికే రెకమెండ్ చేస్తున్నాడీ సంజయుడు. ఇక బిజెపి లాంఛనంగా బహిష్కరించిన ఎంఎల్ఎ రాజాసింగ్ ఏకంగా బెదిరింపు వీడియో చేశారు. ప్యాన్ ఇండియా, గ్లోబల్ స్థాయి చేరిన 'బాహుబలి'ని హిందువులు బహిష్కరించమంటున్నారు! ఏతావాతా వివాదాలమారి రాంగోపాల్ వర్మ మాత్రమే రాజమౌళికి తోడయ్యారు తప్ప ఘనమైన సినీ దిగ్గజాలందరూ గప్‌చుప్ అనుకోండి. ఇక అసలాయన కూడా ఎలా బయట పడాలా అని చూస్తున్నట్టు కనిపిస్తుంది మరి. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవారు ఆఖరి దెబ్బతో అదరగొట్టారా? గతంలో ట్రిబ్యునళ్ల సభ్యుల పదవీ కాలం నాలుగేళ్లుగా నిర్ణయించి పొడగింపులు ప్రకటించడంపై సుప్రీంకోర్టు ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేసింది. దాంతో అలా చేసేందుకు వీలు కల్పించే చట్టమే తీసుకొచ్చారు. దీనిపై విచారణ మళ్లీ ఆయనే చేపట్టారు. ఎంతకూ నడవకపోతే విసుక్కున్నారు. కావాలని కేంద్రం నేను దిగిపోయాక దీన్ని తీసుకోవాలనుకుంటుందా అని ఆగ్రహించారు. ఎందుకంటే ఆయన ఈ వారం చివరలో పదవీ విరమణ చేస్తున్నారు. ఆయన కోపగించాక అటార్నీ జనరల్ వెంకట రమణి క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఎట్టకేలకు ఆయన బుధవారం తీర్పు వెలువరిస్తూ గత నిర్ణయాన్నే పునరుద్ఘాటించారు. మేము వద్దని తీర్పు చెప్పిన దాన్నే చట్టంగా మళ్లీ తీసుకువస్తారేమిటని ప్రశ్నించారు. మరో కేసులోనూ సుప్రీంకోర్టు ప్రభుత్వ సంస్థలను కాపాడేవిధంగా గత తీర్పును సవరించారు. ఎప్పుడో నిర్మించిన పిఎస్‌యు లు పర్యావరణహితం కాదంటూ ఇప్పుడు తొలగించడం, కూల్చడం సరికాదని తేల్చేశారు (దీనిపై తనతో విభేదించిన మరో న్యాయమూర్తిని తానే అడిగిమరీ అభిప్రాయం చెప్పించారు.). చివరి దెబ్బగా శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులపై సంతకానికి నిరవధిక జాప్యం రాజ్యాంగబద్ధం కాదని చెప్పేశారు.

# మతాన్ని మించిన మానవతా విలువలు



మనమంతా సమాజంలో ఒక చోట కలసీ మెలసీ సహజీవనం చేస్తున్నప్పుడు ఇరుగూ, పొరుగు హక్కులను కూడా గమనంలో ఉంచుకోవాలి. పొరుగు వారితో సత్సంబంధాలు శాంతియుత సహజీవనానికి సోపానాలు. ఇవి మనిషితనాన్ని చిత్రిక పట్టే నైతిక విలువలు. సామాజిక శాంతికి ఆధారస్తంభాలు. వేగంగా మారుతున్న ఈ కాలంలో మతపరమైన విభజనలు, అపార్థాలు, మనుషుల మధ్య పెరుగుతున్న దూరాలు మన సామూహిక జీవనాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇలాంటి సమయంలో పొరుగువారి పట్ల సత్సంబంధాలు పరస్పర గౌరవానికి, ప్రేమకు, శాంతికి మార్గదీపికలు.

ఇరుగు పొరుగు వారితో సత్సంబంధాలు నేరపడం, వారి మేలుకోరడం, బంధువులు, బాటసారులు, పేద సాదలను ఆదుకోవడం, తల్లిదండ్రులను సేవించడం ఇహపర సాఫల్యానికి రాజమార్గం. పవిత్రఖురాన్ లో ఇలా ఉంది. 'దైవాన్నే ఆరాధించండి. ఆయన దైవత్వంలో ఎవరినీ సాటికల్పించకండి. తల్లిదండ్రుల పట్ల సత్ ప్రవర్తనతో మెలగండి. బంధువులు, అనాథలు, నిరుపేదలతో మంచిగా మసలుకోండి. ఇరుగు పొరుగు బంధువులకు, పరిచయం లేని పొరుగువారికి, మీ దైనందిన కార్యకలాపాలలో మీతో తారసపడే మిత్రులకు, బాటసారులకు, మీ అధీనంలో ఉన్న సేవకులకు మేలు చేయండి. దేవుడు అహంకారులను, ప్రగల్భాలు పలికే వారిని ఎన్నటికీ ప్రేమించడు.'(4 – 36) ఈ వాక్యం ద్వారా మనకు రెండు ప్రధాన విషయాలు తెలుస్తున్నాయిబీమొదటిది, పొరుగువారి మతం, కులం, వర్గం గురించి ఎక్కడా ప్రస్తావన లేదు. మన పక్కన నివసిస్తున్న వ్యక్తి 'మానవుడు' అనే ఒకే ఒక్క కారణం చాలు, మనం వారితో మంచి ప్రవర్తన కలిగి ఉండడానికి.రెండవది, 'మన దైనందిన జీవితంలో మనకు తారసపడేవారు' అన్న భావన ద్వారా మన బాధ్యతల పరిధి విస్తృతమని స్పష్టమవుతుంది. మన ఇంటి పక్కన ఉన్నవాళ్లే కాకుండా, మన గల్లీ, మన వీధి, మన రోజువారీ ప్రయాణాల్లో ఎదురయ్యే మనుషులు – వీరందరూ ఒక విస్తృతమైన 'పొరుగు' భావనలో చేరతారు.' పొరుగువారితో మంచిగా వ్యవహరించాలని జిబ్రీల్ అలైహిస్సలాం తనతో తరచుగా చెబుతుండేవారని, దీంతో పొరుగు వారిని కూడా వారసత్వంలో భాగస్వాముల్ని చేస్తారేమోనని నేను భావించేవాణ్ణి' అని ముహమ్మద్ ప్రవక్త స. సెలవిచ్చారు. పొరుగువారు ఏ విశ్వాసం కలవారైనా, కులమతాలకతీతంగా వారితో మంచిగా ఉండాలని ఇస్లాం చెబుతుంది. ముహమ్మద్ ప్రవక్త (స) వారి హదీసుల్లో ఈ అంశం చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంది.

'ఎవరి మాటలవల్ల, ఎవరి చేతలవల్ల పొరుగువారు సురక్షితంగా ఉండరో వారు విశ్వాసులు కారు." మీరు కడుపునిండా తిని, మీ పొరుగు వారు పస్తులుంటే మీరు విశ్వాసులుకాదు, మీలో మానవత్వం లేదు' అన్నారు ప్రవక్తవారు.మరో హదీసులో ప్రవక్త వారు ఇలా చెప్పారు:' మీ వల్ల మీ పొరుగువారికి ఏచిన్న హాని కలిగినా, మీరు నిజమైన విశ్వాసులుకాలేరు."మీరు మీ కోసం దేన్ని ఇష్టపడతారో మీ పొరుగువారి కోసం కూడా దాన్నే ఇష్టపడనంతవరకు మీరు విశ్వాసులు కాలేరు.'ఈ మాటలో ఉన్న నైతికత ఎంత గొప్పదో ఆలోచించాలి. మన మాట, మన ప్రవర్తన, మన అలవాట్లు, మన వైఖరి ఇవన్నీ మన చుట్టుపక్కల ఉన్నవారికి అసౌకర్యం కలిగించకూడదు. ఇదే నిజమైన మానవత్వం.ఇస్లాంలో పొరుగువారు అంటే కేవలం పక్కింటి వాళ్ళు మాత్రమే కాదు. ఉల్లేఖనాల ప్రకారం 40 ఇళ్ల వరకూ పొరుగువారిగా పరిగణించబడతారు. కానీ నేటి నగర జీవనంలో ఈ పరిధి ఇంకా విస్తరించింది. మన అపార్ట్‌మెంట్‌లో పక్క ఫ్లాట్‌లో ఉండేవారు, మన గల్లీలో నడిచేవారు, ప్రతిరోజూ బస్ స్టాపుల్లో, మెట్రోలో చూసే ముఖాలు, ఆఫీసులో పక్కన కూర్చునే సహచరులు – వీరందరూ విస్తృతమైన అర్థంలో మన పొరుగువారే.ఈ క్రమంలో పొరుగువారి హక్కులు అనేవి మన రోజువారీ జీవితంలో నైతిక బాధ్యతగా మారాలి.ఇప్పటి అపార్ట్‌మెంట్ సంస్కృతిలో పక్కింటి వారి పేరు కూడా తెలియకుండా సంవత్సరాలు గడిచిపోతున్నాయి. మనిషి ఒంటరితనంలో మునిగిపోతున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఒకచిన్న పలకరింపు, ఒక చిరునవ్వు, ' బాగున్నారా?' అని అడగడం – ఇవి చిన్న విషయాలుగా కనిపించినా, మనసుల్ని కలపడంలో సమాజాన్ని దగ్గర చేయడంలో ఎంతో శక్తివంతంగా పనిచేస్తాయి.

ప్రత్యేకంగా వృద్ధులు, ఒంటరిగా నివసించే వారు, లేదా విభిన్న కుల మతాలవాళ్ళు, విభిన్న భాషలు మాట్లాడేవారు, వివిధ ప్రాంతాల నుండి జీవనోపాధికోసం వలస వచ్చిన వారు – వీరంతా మన పొరుగువారికిందనే లెక్క.మన పండుగలు, సంస్కృతులు, మన జీవిత విధానాలు ఎంత వైవిధ్యంగా ఉన్నప్పటికీ, పరస్పర గౌరవంలోనే మనందరి మనుగడ ఉంది. దీపావళి, రంజాన్, సంక్రాంతి, క్రిస్మస్ం ఇవన్నీ మనుషుల్ని, మనసులను దగ్గర చేసే సందర్భాలు. ఇలాంటి పడుగల సందర్భాల్లో ఎంతో సంయమనం పాటించాలి. ఇతరులకు ఇబ్బంది కలిగే ఎలాంటి పనులూ చేయకూడదు. శబ్ద నియంత్రణ పాటించాలి. పార్కింగుల విషయంలో, పరిశుభ్రత విషయంలో జాగ్రత్తలు పాటించాలి. ఇవన్నీ కూడా పొరుగువారి హక్కులే అని గుర్తించాలి.దురదృష్టవశాత్తూ నేటి సమాజంలో హక్కుల ఉల్లంఘన ఘటనలు పెరుగుతున్నాయి. శబ్ద కాలుష్యం ఎక్కువైపోయింది, ఎక్కడ పడితే అక్కడ చెత్తా చెదారం వేయడం, పెంపుడు జంతువులను నిర్లక్ష్యంగా వదిలేయడం, కార్ పార్కింగ్ వివాదాలు – ఇలాంటి చిన్న చిన్న విషయాలు పెద్ద పెద్ద గొడవలకు దారితీస్తున్నాయి. శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తున్నాయి. ప్రవక్త వారు చెప్పిన ' ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు' అన్న నియమానికి కట్టుబడితే అసంఖ్యాక అనర్థాలను అరికట్టవచ్చు.అనేక పట్టణాల్లో ఒంటరిగా నివసించే వృద్ధులు, అనారోగ్యం లేదా ప్రమాదం కారణంగా బయటికి రాలేకపోయేవారు ఉంటారు. ఇలాంటి వారిని గమనించే వారు కూడా ఉండరు. వీరిని గుర్తించి చేతనయిన సహాయం చేయాలి. మరికొన్ని సందర్భాల్లో పక్కింటి వారు తక్షణం స్పందించడంతో అగ్ని ప్రమాదాల సమయంలో ప్రాణాలు కాపాడబడ్డాయి.అంటే – మన మంచితనం ఎవరి జీవితానికి రక్షణగా మారుతుందో, మన నిర్లక్ష్యం ఎవరి బాధకు కారణమవుతుందో మనకు తెలియదు.కనుక పొరుగువారి హక్కుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. అప్రమత్తంగా ఉండాలి. పొరుగు వారి హక్కులు బాధ్యతగా స్వీకరించాలి. పరస్పరం పలకరించుకోవాలి. చిన్న చిన్న సహాయాలు చేసుకోవాలి. ఒకరి కష్ట సుఖాల్లో ఒకరు పాలు పంచుకోవాలి.పొరుగువారి హక్కులు అనేవి మతపరమైన విధులు మాత్రమే కాదు – ఇవి సమాజ నిర్మాణానికి పునాదులు, శాంతికి, సామరస్యానికి సోపానాలు. దేశానికి బలం. మన పక్కింటివారు ప్రశాంతంగా ఉంటేనే మన ఇల్లు సురక్షితంగా ఉంటుంది. మన చుట్టూ ప్రేమ పరిమళాలు పూస్తేనే మన సమాజం శాంతితో కళకళలాడుతుంది.



యండి. ఉబైద్ ఖాన్

# నిశ్శబ్దంగా రాలిపోతున్నారు

మన భారతదేశానికి ఊహించని ప్రమాద ఘంటికలు మున్ముందు ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఏ దేశానికైనా ప్రధాన ఆర్థిక వనరు మానవ వనరు. అందులోనూ యువతే దేశానికి ప్రధాన ఆర్థిక వనరు. దేశంలో యువత ఎక్కువగా ఉంటే ఆ దేశం అంతవేగంగా అభివృద్ధి చెందుతుంది. ఈ కారణం చేతనే తన దేశంలో యువత సంఖ్యను గణనీయంగా పెంచేందుకు చైనా అధిక సంతానం దేశంగా అక్కడి ప్రజలను ప్రోత్సహిస్తోంది. ఇలా ప్రతి దేశం యువత సంఖ్య పెంచేందుకు నానాపాట్లు పడుతున్నాయి. కానీ అందుకు భిన్నంగా మన దేశంలోని వాతావరణం కనిపిస్తోంది. దేశానికి నేడు యువత సంఖ్య బలంగా ఉంది. ఇది సంతోషించదగ్గ పరిణామమైతే ఈ వనరు ఆ కారణంగా చేజారుతోందన్న ఆందోళనకరమైన పరిస్థితి మరోవైపు కనిపిస్తోంది. దీనికి కారణం లేకపోలేదు. భారత యువతలో ఆత్మహత్యలు పెరుగుదల. భారతదేశం అభివృద్ధిలో దూసుకుపోతున్న ఈ తరుణంలో, ఆ విజయాల వెను దాగిఉన్న ఒక చీకటి సత్యాన్ని మనం తప్పక గుర్తించాలి. అదే భారత యువతలో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, ఆత్మహత్యల సంఖ్య. సాంకేతిక ప్రగతి, ఆర్థికాభివృద్ధి గురించి మనం ప్రతిరోజూ మాట్లాడుతున్నా మన యువతరం ఎదుర్కొంటున్న భావోద్వేగ పోరాటాల గురించి మాట్లాడటానికి మాత్రం చాలా అరుదుగా సిద్ధమవుతున్నాం. ఈ నిశ్శబ్దం ఇప్పుడు ప్రాణాలను బలిగొంటోంది. భారత ప్రజా ఆరోగ్య ఫౌండేషన్ (పిహెచ్ఎఫ్ఐ) తాజా నివేదిక అందించిన గణాంకాలు మనల్ని తీవ్రంగా కలవరపెడుతున్నాయి. 15 39 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న భారతీయుల్లో ఆత్మహత్యలు ఇప్పుడు ప్రధాన సమస్యగా మారుతోంది. ఇది కేవలం ఒక గణాంకం కాదు. ఇది మన సామాజిక వ్యవస్థలోని లోపాలను, కౌన్సిలింగ్ సేవల్లోని అంతరాలను, మానసిక ఆరోగ్యానికి మనం ఇస్తున్న ప్రాధాన్యత లేమిని ఎత్తిచూపుతోంది. మన యువతరం అనేక వైపులనుండి తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ప్రపంచంలోనే అత్యంత కఠినమైన ప్రవేశ పరీక్షలు, కొద్దిపాటి ఉద్యోగాలకోసం తీవ్రమైన పోటీ. ఇవన్నీ యువతపై అపారమైన మానసిక భారాన్ని మోపుతున్నాయి. వైఫల్యంపై ఉన్న సామాజిక తీర్పు, భయం వారిని మరింత కృంగదీస్తోంది. తమ పిల్లలు డాక్టర్లు లేదా ఇంజినీర్లు కావాలన్న తల్లిదండ్రుల అంచనాలు, వాటిని చేరుకోలేకపోతున్నామన్న భావన యువతలో ఆందోళనను పెంచుతోంది. సోషల్ మీడియాలో ఇతరుల 'పరిపూర్ణమైన' జీవితాలు, విజయాలు చూసి, తమ జీవితాలు అంత గొప్పగా లేవని భావించడం, నిరంతరం ఇతరులతో పోల్చుకోవడం వంటివి యువతలో తీవ్ర నిరాశ, ఒంటరితనాన్ని పెంచిపోషిస్తున్నాయి. దురదృష్టవశాత్తు సమాజంలో మానసిక సమస్యలు అంటే 'బలహీనత' అనే అపోహ ఉంది. 'మనసు బాగోలేదని' చెబితే సమాజం చిన్నచూపు చూస్తుందనే భయంతో చాలామంది యువకులు సహాయం అడగడానికి సంకోచిస్తున్నారు. ఈ ఆలస్యమే ప్రాణాలను తీస్తోంది. కేవలం అవగాహన ప్రచారాలు సరిపోవు. మనకు ఇప్పుడు అత్యవసరం వ్యవస్థాత్మక మార్పులు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అకడమిక్ విజయాలకే కాకుండా, భావోద్వేగ ఎదుగుదలకు, ఒత్తిడిని ఎదుర్కొనే నైపుణ్యాలను నేర్పడానికి ప్రత్యేకమైన తరగతులు, సెమినార్లు నిర్వహించాలి. ప్రతి విద్యా సంస్థలో అనుభవజ్ఞులైన, సులభంగా అందుబాటులో ఉండే కౌన్సిలర్‌లు ఉండేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సి వుంది. ఉద్యోగ స్థలాల్లో మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెరుగైన పని వాతావరణాన్ని సృష్టించాలి. ఉద్యోగులకు గోప్యతతో కూడిన కౌన్సిలింగ్ సేవలు అందించాలి. ఉద్యోగులు విరామం తీసుకోవడానికి, వ్యక్తిగత జీవితానికి సమయం కేటాయించడానికి ప్రోత్సహించాలి. కౌన్సిలింగ్, థెరపీ వంటి సేవలు శారీరక చికిత్సల మాదిరిగానే సాధారణంగా, ఆర్థికంగా అందుబాటులో ఉండాలి. గ్రామీణ ప్రాంతాలకు కూడా మానసిక ఆరోగ్య నిపుణుల సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ ఒకరినొకరు అర్థం చేసుకోవాలి. వారి భారాన్ని పంచుకోవాలి, వారికి అవసరమైన మద్దతును అందించాలి. మానసిక ఆరోగ్యం ఐచ్ఛికం కాదు, అత్యవసరం. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి మనం అందరం ఒక్కటిగా నిలవాలి. ప్రతి విద్యా సంస్థలో అనుభవజ్ఞులైన, సులభంగా అందుబాటులో ఉండే కౌన్సిలర్‌లు ఉండేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సి వుంది. ఉద్యోగ స్థలాల్లో మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెరుగైన పని వాతావరణాన్ని సృష్టించాలి. ఉద్యోగులకు గోప్యతతో కూడిన కౌన్సిలింగ్ సేవలు అందించాలి. ఉద్యోగులు విరామం తీసుకోవడానికి, వ్యక్తిగత జీవితానికి సమయం కేటాయించడానికి ప్రోత్సహించాలి.

# దేశాభివృద్ధికి ప్రసారాల చేయూత



ప్రసార భారతి అనేది భారతదేశ అతిపెద్ద ప్రసార సంస్థ. దీని ప్రధాన కార్యాలయం న్యూ ఢిల్లీలో ఉంది. ఇది పార్లమెంటు ద్వారా ఏర్పాటు చేయబడిన చట్టబద్ధమైన స్వయం ప్రతిపత్తి సంస్థ. దూరదర్శన్, టెలివిజన్ నెట్వర్క్, ఆల్ ఇండియా రేడియోలను కలిగి ఉంటుంది. బ్రిటిష్ రాజ్ సమయంలో జూన్ 1923 లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది. 1927 జూలై 23 న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది. 1927 జూలై 23 న బొంబాయి స్టేషన్, కలకత్తా స్టేషన్ 1927. ఆగస్టు 26 న ప్రారంభ మైనాయి. 1930 మార్చి 1 న కంపెనీ పరిసమాప్తి లోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1 న రెండు సంవత్సరాల పాటు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్ ను ప్రారంభించింది. 1936 జూన్ 8 న ఆల్ ఇండియా రేడియోగా మారింది. ఆకాశ వాణి ప్రపంచం లోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. దీని ప్రధాన కార్యాలయము కొత్త ఢిల్లీ లోని పార్లమెంటు వీధిలో భారత పార్లమెంటు ప్రక్కనే ఉన్న ఆకాశవాణి భవన్ లో ఉంది. ఆలిండియా రేడియో ప్రభుత్వ ఆధికారిక రేడియో ప్రసార సంస్థ. ఇది భారత ప్రభుత్వ సమాచార యంత్రాంగం ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి యొక్క విభాగము. దూరదర్శన్ కూడా ప్రసార భారతిలో భాగమే. ప్రసార భారతి చట్టంను పార్ల మెంటు ఏకగ్రీవంగా ఆమోదించిన తరువాత 1990 సెప్టెంబర్ 12 న భారత రాష్ట్రపతి అంగీకారం పొందింది. ఇది చివరకు నవంబర్ 1997 లో అమలు చేయబడింది. భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధీనంలో 1997 నవంబరు 23న స్థాపించ బడింది. ప్రసార భారతి చట్టం, 1990లో పేర్కొన బడిన ప్రసార భారతి కార్పొరేషన్ సంబంధిత ప్రధాన లక్ష్యాలు... దేశ ఐక్యతను, సమగ్రతను, రాజ్యాంగం ప్రసాదించిన విలువలను నిలబెట్టడం. జాతీయ లేదా అంతర్జాతీయ ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అన్ని విషయాలపై స్వేచ్ఛగా, నిజాయితీగా మరియు నిష్పక్ష పాతంగా తెలియ జేయడానికి పౌరుడి హక్కును పరిరక్షించడం మరియు దాని స్వంత అభిప్రా యాన్ని లేదా భావజాలాన్ని సమర్థించకుండా విరుద్ధమైన అభిప్రాయాలతో సహా సరసమైన మరియు సమతుల్య సమా చారాన్ని అందించడం. జాతీయ సమైక్యతను ప్రోత్సహించడానికి, అక్షరాస్యత, వ్యవసాయం, గ్రామీణా భివృద్ధి, పర్యావరణం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాలలో విద్య మరియు వ్యాప్తిపై ప్రత్యేక శ్రద్ధ చూపడం. మహిళల సమస్యలపై అవగాహన కల్పించడం మరియు సమాజంలోని పిల్లలు, వృద్ధులు మరియు ఇతర బలహీన వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం. విభిన్న సంస్కృతులు, క్రీడలు మరియు ఆటలు మరియు యువత వ్యవహారాలకు తగిన కవరేజీని అందించడం. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడం, శ్రామిక వర్గాలు, మైనారిటీలు మరియు గిరిజన వర్గాల హక్కులను పరిరక్షించడం. పరిశోధనను ప్రోత్సహించడానికి మరియు ప్రసార సాంకేతికతలో బ్రాడ్కాస్టింగ్ ఫ్యాకల్టీలను అభివృద్ధిని విస్తరించడం లక్ష్యాలుగా ప్రసార భారతి స్థాపన జరిగింది. భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి చట్టం ద్వారా, అన్ని ఆస్తులు, అప్పులు, బాధ్యతలు, చెల్లించాల్సిన డబ్బు చెల్లింపులు, అలాగే ఆకాశవాణి, దూరదర్శన్ లు అన్ని చట్టపరమైన చర్యలు ప్రసార భారతికి భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ అనువర్తింప జేసింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చేసరికి 6 ఆకాశవాణి కేంద్రాలు (కలకత్తా, ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, లక్నో, తిరుచిరాపల్లి) మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు 215 ఆకాశవాణి కేంద్రాలు 337 ప్రసార కేంద్రాలతో 99.13 శాతం ప్రజలకు ప్రస్తుతం సమాచారాన్ని, విజ్ఞానాన్ని, వినోదాన్ని అందిస్తున్నాయి. దూరదర్శన్ ఇండియా, దూరదర్శన్ అంతర్జాతీయ ఛానెల్ డిడి ఇండియా 37 దేశాలలో అందుబాటులో ఉంది. ఇది ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్ లోని హాట్స్టార్, ఐటివి ప్లాట్ఫారమ్లలో కూడా అందు బాటులో ఉంది. న్యూస్ ఆన్ఎయిర్ యాప్, యాప్2 మిలియన్ కంటే ఎక్కువ డౌన్లోడ్లను కలిగి ఉంది. ఇది 270 కంటే ఎక్కువ రేడియో, టీవీ ప్రత్యక్ష ప్రసారాలను అందిస్తుంది. డిడి ఫ్రీ డిష్ దేశంలోనే అతిపెద్ద డిటిహెచ్ ఆపరేటర్ 40 మిలి యన్లకు పైగా గృహాలకు చేరువైంది. ప్లాట్ఫారమ్లో 50ప్లస్ అంకితమైన విద్యా ఛానెల్లతో సహా 116 టివి ఛానెళ్లు ఉన్నాయి. 2020– 21లో రూ.700 కోట్లకుపైగా ఆదాయాన్ని ఆర్జించింది. ప్రసార భారతి న్యూస్ సర్వీసెస్ టెలిగ్రామ్ ఛానెల్, ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా ప్రసార భారతి డిజిటల్ న్యూస్ వింగ్గా స్థిరపడింది. దీని ట్విట్టర్ హ్యాండిల్కు వంద కెప్లస్ అనుచరులు న్నాయి. టెలిగ్రామ్ ఛానెల్కు 15కె ప్లస్ వినియోగ దారులున్నారు. ఆల్ ఇండియా రేడియో సేవలు దేశవ్యాప్తంగా 420 స్టేషన్లను కలిగి, దేశ విస్తీర్ణంలో దాదాపు 92 శాతం మొత్తం జనాభాలో 99.19శాతానికి చేరుకుంటున్నది. 23 భాషలలో, 179 మాండలికాలలో ప్రసారాలు జరుగుతున్నాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# ఫార్మా'లిటీస్ దందా?

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దాదాపు 2900 మెడికల్ షాపులు
- ప్రతి షాపు 100 చదరపు అడుగులు ఉండాలి
- వేదిస్తున్న అధికారుల కొరత
- డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం మందులు ఇస్తున్నారా?
- అన్ని మెడికల్ షాపులకు లైసెన్స్సర్టిఫికెట్స్ ఉన్నాయా?
- తూతూ మంత్రంగా తనిఖీలు ఉన్నాయా?



సూర్యాపేట నవంబర్ 16(వుదయం జిల్లా ప్రతినిధి ): రాష్ట్రంలోనే కాదు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కూడా ఔషధ నియంత్రణ అధికారుల దందా జోరుగా కొనసాగుతుంది అని ఆరోపణలు ఉన్నాయి. మందుల దుకాణాల్లో ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడుతున్నారు అని ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. ఔషధ దుకాణాలకు వెళ్లారంటే చాలు లోపాలను సరి చేయాల్సింది పోయి వాటిని అడ్డం పెట్టుకొని అడ్డంగా తినేస్తున్నరన్న విమర్శలు ఉన్నాయి. ఇదే అదునుగా కొన్ని ఔషధ దుకాణదారులు కూడా నాసిరకం మందులు అనుమతి లేని విక్రయాలు ప్రెస్క్రిప్షన్ లేకుండానే మందుల అమ్మకాలు చేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని ప్రమాదం లోకి నెట్టేస్తున్నారు.

★ నియంత్రణ గాలికి

దేశంలోనే ఫార్మా రంగానికి తెలంగాణ కేంద్ర బిందువుగా ఉంది. పలు దేశాలకు ఇక్కడి నుంచి మందుల ఎగుమతి అవుతున్నాయి. ముడి సరుకు ఉత్పత్తి చేసే ఔషధ సంస్థలు సైతం రాష్ట్రంలోని చాలా ఉన్నాయి. అటు ఉత్పత్తి ఇటు విక్రయాల్లో నాణ్యత ప్రమాణాలను డ్రగ్ ఇన్స్పెక్టర్లే చూడాలి. కానీ డ్రగ్ ఇన్స్పెక్టర్లు లంచాలు తీసుకుని చూసి చూడనట్లు వ్యావరిస్తుండడంతో ఔషధ నియంత్రణ గాల్లో దీపం చందంగా మారిందని ఆరోపణలు ఉన్నాయి. దేశంలో 3.6% శాతం, తెలంగాణలో 2.90% ఔషధాలు నాసిరికమని జాతీయ ఔషధ సర్వే తేల్చింది. ఔషధాలకు నాణ్యత ప్రమాణాలు కొరవడినట్లు వెల్లడించింది.

★ వేధిస్తున్న అధికారుల కొరత...

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ముగ్గురు అధికారులు ఉండగా అందులో ఒకరు సుపీరియర్ అధికారి సూర్యాపేట జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ నల్లగొండ జిల్లా ఇన్చార్జిగా వ్యవహరిస్తుండడం, యాదాద్రి జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ మిర్యాలగూడ డివిజన్ కు ఇన్చార్జిగా వివరిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దాదాపు 2900 మెడికల్ షాపు లు ఉండగా వీటి మొత్తానికి నియంత్రణ అధికారులు ముగ్గురు మాత్రమే ఉండడం గమనహర్హం. నిబంధనల ప్రకారం ప్రతి 250 మెడికల్ షాపులకు ఒక డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉండాలి. కానీ అధికారుల కొరతతో తనిఖీలు చేయడం కష్టతరం అవుతుంది. డ్రగ్ ఇన్స్పెక్టర్ల చేతుల్లో ఎక్కువ మందుల దుకాణాలు ఉండటంతో వారు ఇష్టం రాజ్యాంగ వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

★ కానరాని నిబంధనల అమలు...

వాస్తవానికి మెడికల్ షాపుల్లో ఉన్న మందులు నాణ్యత ప్రమాణాలపై అధికారులు తనిఖీలు చేయాలి. ఎప్పటికప్పుడు గుర్తింపు పొందిన లేబరేటరీ లో వాటిని పరీక్షించాలి. ఫార్మసిస్టులకు మందులను నిల్వ చేయడంపై శిక్షణ ఇవ్వాలి. అలాగే ఫార్మసిస్టు సమక్షమును మందులను విక్రయించాలి. కానీ మందుల దుకాణంలో ఫార్మసిస్టులు లేరని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. అలాగే డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా షెడ్యూల్ హెచ్ హెచ్ వన్ అండ్ జి ఎక్స్ అమ్మడానికి వీలు లేదు. ఆమేరకు రికార్డులు కూడా నిర్వహించాలి. బిల్లుల నిర్వహణ ఉండాలి. గడువు ముగిసిన మందులను షాపుల్లో ఉంచరాదు. ఔషధ కంపెనీల ప్రతినిధులు ఇచ్చే శాంపిల్ మందులు, ప్రభుత్వ ఆసుపత్రిలో సరఫరా చేసే ఔషధాలను అమ్మకూడదు. కానీ డ్రగ్ ఇన్స్పెక్టర్ల దందా, వారి కొరత కారణంగా చాలా ఔషధ దుఖానాలలోఆ నిబంధనలు అమలు కావడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

# సీఎం టూర్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలి



మక్తల్ ,నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): వచ్చే నెల ( డిసెంబర్) 1 వ తేదిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏ .రేవంత్ రెడ్డి మక్తల్ కు విచ్చేయుచున్న సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరితో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం మక్తల్ లో సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. సీఎం డిసెంబర్ 1వ తేదీన మక్తల్ మండలం గొల్లపల్లి శివారులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన,భూమిపూజ చేసే దాదాపు 20 ఎకరాలలోని స్థలాన్ని మంత్రి, కలెక్టర్ పరిశీలించారు. కాట్రేపల్లి వద్ద మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులకు భూమిపూజ, మక్తల్ నుంచి నారాయణ పేట వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు సీఎం భూమిపూజ చేయనున్నారు. ఆయా పనులకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. అనంతరం మక్తల్ తహసిల్దార్ కార్యాలయంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎస్పీ డాక్టర్ వినీత్ తో కలిసి సీఎం మక్తల్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష జరిపారు. గొల్లపల్లి వద్ద సీఎం హెలిప్యాడ్ ఏర్పాట్లను చూసుకోవాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. అలాగే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూమి పూజ ఏర్పాట్లు, అక్కడి నుంచి సీఎం బై రోడ్ నుంచి వస్తారని, రహదారి పొడవునా భద్రత, రహదారుల వెంబడి చెట్ల పొదలు తొలగించాలని చెప్పారు. కాట్రేపల్లి వద్ద మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పై లాన్ ఏర్పాటు, ఆ తర్వాత మక్తల్ – నారాయణపేట బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ ఏర్పాట్లపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. భూమిపూజ అనంతరం ముఖ్యమంత్రి మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామిని దర్శించుకుంటారని, ఆలయం వద్ద ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. చివరగా గొల్లపల్లి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభ కు సీఎం హాజరు అవుతారని, బహిరంగ సభకు వివిధ జిల్లాల నుంచి తరలివచ్చే ప్రజా ప్రతినిధులు, ప్రజల వాహనాలను నిలిపేందుకు అవసరమైన స్థలాన్ని, వీఐపీల వాహనాల పార్కింగ్, మైక్ సెట్, ఎల్ ఈ డీ తెరల ఏర్పాటు, బహిరంగ సభకు అవసరమైన మిగతా ఏర్పాట్లపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో చర్చించి ముఖ్యమంత్రి మినిట్ టూ మినిట్ పర్యటన షెడ్యూల్ ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

సీఎం పర్యటనలో ఎక్కడా ప్రోటోకాల్ తప్పవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామచందర్, ఎస్ డి సి రాజేందర్ గౌడ్, డీఎస్పీ నల్లపు లింగయ్య, డిఆర్డిఏ మొగులప్ప, ఇరిగేషన్ ఎస్ ఈ శ్రీధర్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకట రమణయ్య, పంచాయత్ రాజ్ ఈ ఈ హిర్యా నాయక్, విద్యుత్తు శాఖ ఎస్.ఈ. వెంకటరమణ, డీ. వై.ఎస్.ఓ వెంకటేష్, డీపీఆర్ ఓ రషీద్,మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు.

# సమాజం దేశ అభివృద్ధికి బాలికలు కీలకం

**--డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు కే లక్ష్మీపతి గౌడ్**



నారాయణపేట టౌన్ నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) : సమాజం దేశ అభివృద్ధికి బాలికలు వారి చదువు కీలకమని డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు కే లక్ష్మీపతి గౌడ్ అన్నారు.జాతీయ న్యాయ సేవ ప్రధాన న్యాయమూర్తి అధికారి ఆదేశాలకు లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో నారాయణ పేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గ్రౌండ్) లో ఆడపిల్లలను రక్షించండి బాల్య వివాహాలు, బాల లేబర్ పై న్యాయ విజ్ఞాన సదస్సు ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె . లక్ష్మీపతి గౌడ్ శనివారం నిర్వహించారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ బాలికల విద్య, ఆరోగ్యం, భద్రతపై దృష్టి పెట్టాలని సమాజం, దేశం అభివృద్ధికి బాలికలు కీలకమని, వారిని గౌరవించడం, రక్షించడం మనందరి బాధ్యత అన్నారు.బాలికలకు విద్యనందించడం, వారిని పాఠశాలలకు పంపించడం ద్వారా సమాన అవకాశాలు పొందుతారు అని బాలికల విద్యను మెరుగుపర్చాలి, పోషకాహార లోపాన్ని నివారించి, శిశు మరణాలను తగ్గించాలన్నారు. ఆడపిల్లల హక్కులు, సాధికారత గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి అని, పిల్లలు ఎటువంటి రుసుములు చెల్లించకుండా విద్యను పొందే హక్కు,విద్యను బాలల ప్రాథమిక హక్కుగా గుర్తిస్తూ విద్యా హక్కు చట్టం ఉంది అని గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టాల తరహాలో 6–14 ఏళ్ల మధ్య వయసు బాలబాలికలందరికి ఇది అమలౌతుంది. బాల కార్మికుల వల్ల పిల్లల బాల్యం నాశనమై, మానసిక, శారీరక ఎదుగుదల ఆగిపోతుంది, బాల్య వివాహాలు వల్ల పిల్లలు చదువుకోలేక, పేదరికంలోకి నెట్టబడి, హింస, దోపిడీలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సమాజంలో అవగాహన పెంచడం, బాలల హక్కులను కాపాడటం చాలా అవసరం అన్నారు. బాలల అక్రమ రవాణా అనేది ఒక తీవ్రమైన నేరమని, ఇది పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తుంది. పేదరికం, నిరుద్యోగం, కుటుంబ సమస్యలు వంటి కారణాల వల్ల ఈ నేరాలు పెరుగుతున్నాయి.అక్రమ రవాణాకు గురైన పిల్లలు శారీరకంగా, మానసికంగా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటారని తెలిపారు. పిల్లలకు చట్టపరమైన సేవలను అందించడం, చట్టపరమైన సహాయాన్ని అందుబాటులోకి తీసుకురావలి తీసుకురావాలన్నారు.

బాలికల వయస్సుకు తగినట్లుగా ఉండేలా చూసుకోవాలన్నారు.పిల్లలకి స్నేహపూర్వక న్యాయ వ్యవస్థను అందించాలి అని తెలిపారు. న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతయ్య చైల్డ్ వెల్ఫేర్ అధికారి తిరుపతయ్య, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ నయుం, డిస్ట్రిక్ట్ మిషన్ కోర్డినేటర్ డి నర్సింలు పార లీగల్ వాలంటీర్ పాల్గొన్నారు.





## పంచాయతీ ఎనికల్లో రిజరేషన్లపై కమిషన్ నివేదికను ఆమోదించిన కేబినెట్

హైదరాబాద్ , 16(వుదయం జిల్లా ప్రతినిధి ): పంచాయతీలు, వార్డుల రిజరేషన్ల విధి విధానాలు ఖరారు చేస్తూ శనివారం జీవో ఇవనున్నపంచాయతీరాజ్ శాఖ రిజరేషన్లు 50 శాతం మించకుండా కొత్త రిజరేషన్లను సిఫారుచేస్తూ నిన్నరాష్ట్ర ప్రభుతానికి నివేదిక అందజేసిన డెడికేటెడ్ కమిషన్ డెడికేటెడ్ కమిషన్ సిఫారుక్రకు సరులేషన్ విధానంలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం మంత్రుల వద్దకు ఫైలు పంపించి ఆమోదిస్తు నట్లు సంతకాలుజీవోకు అనుగుణంగా ఎంపీడీవోలు వార్డులకు, ఆర్డీవోలు సరంచి పదవులకు రిజరేషన్ల ఖరారురేపు, ఎల్లుండి రిజరేషన్ల ప్రక్రియ పూర్తి చేయనున్నజిల్లాల యంత్రాంగం.



## క్రైస్తవ నాయకుల సభను విజయవంతం చేయండి

మంథని, నవంబర్ 22: ఈనెల 24న మంథనిలో నిరహించనున్నక్రైస్తవ నాయకుల సదసును విజయవంతం చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి పల్లె శాంతిరాజు, నిరాహకులు అంకరి కుమార్ లు శనివారం ఒక ప్రకటనలో కోరారు. మంథని పట్టణంలోని శ్రీపాదకాలనీ సీయోను చరిలో ఈ నెల 24న సోమవారం జరిగే అల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధరంలో క్రైస్తవ నాయకుల సదసునిరహిస్తు నామని, ఈ సభకు ఏఐసీఎఫ్ వవస్థాపకుడు, అధక్షుడు గద్దెపాటి విజయరాజ్ ముఖ్యఅతిథిగా వస్తున్ననేపదంలో.. మంథని నియోజక వర్గ క్రైస్తవ నాయకులు, మేధావులు, యువత అధిక సంఖలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అండర్ 14 రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడల్లో 9వ తరగతి విద్యార్థి ఎంపిక...





అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 22 ( వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి పి విజయ్ కుమార్ శనివారం అండర్ 14 రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడల్లో ఎంపికయ్యాడు. ఈనెల 26వ తారీకు కరీంనగర్ జరగబోయే అండర్ 14 రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడల్లో పాల్గొంటారని పిఈటి కృష్ణారావు, హెచ్ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. పి విజయకుమార్ అండర్ 14 వాలీబాల్ క్రీడలో అర్హత సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు అభినందనలు తెలిపారు

## పుట్టపర్తికి బయలుదేరిన రాష్ట్రపతి

హైదరాబాద్: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బేగంపేట్ విమానాశ్రయం నుంచి పుట్టపర్తికి బయల్దేరారు. ఆమెకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి వీడ్కోలు పలికారు. పుట్టపర్తిలో రాష్ట్రపతికి ఏపీ సీఎం చంద్రబాబు స్వాగతం పలకనున్నారు. రాష్ట్రపతితో పాటు శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొననున్నారు.

# బిసి విద్యార్థి జేఏసి చైర్మన్ గా "బొల్లెపల్లి స్వామి గౌడ్"






తుంగతుర్తి(శాలిగౌరారం), నవంబర్ 22, (వుదయం ప్రతినిధి): శనివారం రోజు కాచిగూడ లో ఏర్పాటు చేసిన బిసి జేఏసి విస్తృత స్థాయి సమావేశంలో నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండలానికి చెందిన బొల్లెపల్లి స్వామి గౌడ్ బీసి విద్యార్థి జేఏసి చైర్మన్ గా బీసి జేఏసి రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ నియమించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ....తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన స్వామి గౌడ్ అనేక పోలీస్ కేసులు ఎదుర్కొన్నాడని,విద్యార్థులకు ఫీజు రీయాంబర్స్ మెంట్ స్కాలర్షిప్ లతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ల కొరకు పోరాడని అన్నారు. పోలీస్ రిక్రూమెంట్ఎస్సై పరీక్షలో 8 మార్కులు, కానిస్టేబుల్ పరీక్షలో 22 మార్కులు కలుపాలని పోరాటం చేశాడని,మెడికల్ డీమ్డ్ యూనివర్సిటీలు రాష్టంలో రాకుండ అడ్డుకొని బిసి,ఎస్సి, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు మెడికల్ సీట్లలో రిజర్వేషన్లు కోల్పోకుండా పోరాటం చేశారని తెలిపారు."ఈ సందర్భంగా స్వామి గౌడ్ మాట్లాడుతూ"....బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాలలో 42 శాతం రిజర్వేషన్ల కొరకు నా చివరి రక్తం బొట్టు ఉన్నంత వరకు బీసి జాతి కోసం పోరాటం చేస్తానని బీసి విద్యార్థి జేఏసి చైర్మన్ స్వామి గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో తాళ్లూరి కౌశిక్, శ్రవణ్, అరవింద్, లక్ష్మణ్, సుభాష్, విగ్నేష్, గణేష్,సైదులు, శివ యాదవ్, లింగస్వామి, శ్రీకాంత్, రమేష్, లింగాల మహేష్, వెంకట్, రఘు, వంశీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గం ద్వారా కేసుల పరిష్కరణ

**--డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్**
**--ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు**





నారాయణపేట ,నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) : రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలమేరకు ముందుగా పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించాలని శనివారం జరిగిన కోఆర్డినేషన్ సమావేశం లో డిసెంబర్ 13న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉపయోగించుకుని తమ కేసుల పరిష్కారానికి మార్గం చూసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం డిసెంబర్ 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో న్యాయమూర్తులకు పోలీస్ అధికారులకు ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించాలని అన్నారు. ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా పరిష్కారం చేసుకోవాలన్నారు.

ఈ లోక్ అదాలత్ లో యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు,చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని పెండింగ్ లో ఉన్న కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు పరిష్కారం మార్గం చూపించనున్నట్లు ఆయన తెలిపారు. ఎగ్జిక్యూషన్ పిటిషన్, క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, ఎన్ ఐ ఆక్ట్ పెండింగ్ కేసులగురించి ఆరా తీశారు. ఎన్ బి డబ్ల్యూ కేసులు, చార్జ్ షీట్ దాకలు చేసారా పెండింగ్ లో ఉంటే త్వరగా ఎంక్వయిరీ చేసి ఎగ్జిక్యూట్ చేయమన్నారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ డిఎల్ఎస్ఏ వింధ్య నాయక్, ఎస్ పి డి ఓ లింగయ్య, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళా శక్తికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం

**=ఎమ్మెల్యే మందుల సామేల్**





తుంగతుర్తి(శాలిగౌరారం), నవంబర్ 22,(వుదయం ప్రతినిధి): స్వయం సహాక సంఘాల ద్వారానే మహిళల ఆర్థిక ప్రగతి జరుగుతుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు."తెలంగాణ ఉన్నతి–మహిళల ప్రగతి"రాష్ట్ర ప్రభుత్వం చొరవతోనే సాధ్యపడుతుందని తెలిపారు. నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇందిరా మహిళా శక్తి పేరుతో సమ భావన సంఘ సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతిలక్ష్మి , తహసీల్దార్ వరప్రసాద్, ఏపిఎం శంకరయ్య, సీసీ మట్టయ్య, చంద్రయ్య, యశోద, మండల సమాఖ్య సభ్యులు, వివిధ గ్రామాల సంఘ బంధం అధ్యక్షులు, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారులతోనే అభివృద్ధి.



ఖమ్మం రఘునాథపాలెం, రహదారులతోనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రఘునాథపాలెం మండలం శివాయిగూడెం గ్రామంలో మంచుకొండ నుండి శివాయిగూడెం వరకు రు. 3.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రివర్యులు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం తరపున పుట్టింటి సారె మాదిరి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి, చీర అందజేయాలని అన్నారు. పండుగలా గ్రామాల్లో చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో మౌళిక సదుపాయాలు కల్పన ప్రభుత్వం బాధ్యత అని మంత్రి తెలిపారు. ప్రతి ఇల్లు శుభ్రంగా ఉన్నట్లే ప్రతి ఊరు శుభ్రంగా ఉండాలని అన్నారు. ఊరు శుభ్రంగా ఉంటేనే ప్రజారోగ్యం బాగుంటుందని మంత్రి తెలిపారు. చీడ పీడలు లేకుండా, కోతుల బెడద లేకుండా పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి అన్నారు. పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మిషన్ భగీరథ ఇ ఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఎలక్ట్రిసిటీ డిఇ రామారావు, మండల తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బుల్కాపూర్ నాలాను కాపాడాలని
# బిఆర్ఎస్ ఆందోళన

● కబ్జాల నుంచి వరదనాలను కాపాడాలని డిమాండ్



బుల్కాపూర్ నాలను కాపాడాలంటూ మణికొండలో ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ నాయకుల దృశ్యం

హైదరాబాద్/రాజేంద్రనగర్ ,నవంబర్ 22(వుదయం ప్రతినిధి): వరద నీటిని సులువుగా మూసీ నదిలోకి మోసుకెళ్ళే చారిత్రక బుల్కాపూర్ నాలను కాపాడాలంటూ మణికొండలో ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ నాయకుల దృశ్యం. బుల్కాపూర్ నాలాను కాపాడాలని బిఆర్ఎస్ కబ్జాల నుంచి వరదనాలను కాపాడాలని డిమాండ్ రాజేంద్రనగర్ నవంబర్ 22 వరద నీటిని సులువుగా మూసీ నదిలోకి మోసుకెళ్ళే చారిత్రక బుల్కాపూర్నాలను కాపాడాలని మణికొండ బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. శనివారం బుల్కాపూర్ నాలా వద్ద "కాపాడుకుందాం కాపాడుకుందాం బుల్కాపూర్ నాలను కాపాడుకుందాం అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాలళ మాట్లాడుతూ... దశాబ్దాల కాలంగా ఉన్న నాలాలను మణికొండలో కబ్జాలు చేయడం వలన వరద నీరు వర్షాకాలంలో ఇళ్లలోకి చేరి ప్రజలను ముంచేత్తుతుందన్నారు. శంకర్ పల్లి, జన్వాడ, గోపాలపురం, మణికొండల మీదుగా 22. కిలోమీటర్ల దూరం ప్రవహించి మూసిలో కలిసే బుల్కాపూర్ నాలను మణికొండ వద్ద పెద్ద ఎత్తున కబ్జాలు చేసి హై రేంజ్ అపార్ట్మెంట్లు నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ చారిత్రక బుల్కాపూర్ నాలపైన కబ్జాదారులు ఎక్కడికక్కడ భారీ నిర్మాణాలు చేపడుతుంటే... కాపాడాల్సిన రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం దారుణమని పేర్కొన్నారు. మణికొండలోని పందెన్ వాగు, బుల్కాపూర్ నాలలను కబ్జాలు చేయడం వలన పంచవటి కాలనీ, మణికొండ పాత గ్రామము, అల్కాపూర్, నెక్నాపూర్, పుప్పాలగూడ, సెక్రటేరియట్ కాలనీలలో ప్రతీ వర్షాకాలము ప్రజలు వరదనీటి ఇబ్బందులతో సతమతమవుతున్నారని తెలిపారు. అధికారులు వెంటనే ఈ బుల్కాపూర్ నాలాలను కబ్జాల చెరనుంచి విడిపించాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తుందని తెలిపారు లేదంటే రెవెన్యూ, ఇరిగేషన్ కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని సీతారాం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ధనరాజ్ నరేందర్, ఉపేంద్ర నాథ్ రెడ్డి, లక్ష్మణరావు, కిరణ్, భానుచందర్, ఆరిఫ్, సుమనాలిని, శ్రీధర్, రేఖ, బిందు తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్ సాగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేస్తున్న కాంటెస్ట్ కార్పోరేటర్ రాజు

♦ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణి



హిమాయత్ సాగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేస్తున్న కాంటెస్ట్ కార్పోరేటర్ రాజు.

హైదరాబాద్/రాజేంద్రనగర్ ,నవంబర్ 22(వుదయం ప్రతినిధి): బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ పరిధిలోని హిమాయత్ సాగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కాంటెస్టెడ్ కార్పొరేటర్ చేకూరి రాజు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. గూంజ్ సంస్థ సహకారంతో 200. మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, స్టేషనరీ, వాటర్ బాటిల్స్, టాయ్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పేద విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. సమాజంలో ఆర్థికంగా స్థిరపడ్డవాళ్ళు దాతలు ముందుకు వచ్చి పేద విద్యార్థుల చదువులకు చేయూతనివ్వాల్సిన అవసరం ఉందన్నారు. చాలామంది పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని ఆశ ఉన్న పేదరికం కారణంగా చదువులను మధ్యలోనే మానేస్తున్నారని తెలిపారు. ఇలాంటి విద్యార్థులకు మనం చేసే చిన్న సహాయము ఎంతో ఉపయుక్తంగా మారుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా నాణ్యమైన విద్యాబోధనను పేద విద్యార్థులకు అందజేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని రాజు ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకగణం, గూంజ్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# తపాలా, రైల్వే భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

## : మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మను చౌదరి




మేడ్చల్, నవంబర్ 22,(వుదయం ప్రతినిధి),జిల్లాలో తపాలా, రైల్వే శాఖలకు సంబంధించి ఉన్న భూసమస్యలను క్షేత్రస్థాయి పరిశీలన జరిపి త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి తహాసీల్దార్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని విసి హాల్ లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి ఎల్బి నగర్ జోనల్ కమీషనర్ హేమంత్, ఐఎఎస్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో గల తపాల, రైల్వే శాఖలకు సంబంధించిన భూ సమస్యలను, అదేవిధంగా నిర్మాణాలకు సంబంధించి భూ వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వారితో సమన్వయం చేసుకుంటు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తహాసీల్దార్లను అదేశించారు. తపాల శాఖ ఉన్నతాధికారులు, రైల్వే శాఖ ఇంజనీరింగ్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొని భూ సమస్యలకు సంబంధించిన వివరాలను కలెక్టరుకు వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం భూభారతి, సాదాబైనామ, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు తహాసీల్దార్ల ఆన్ లైన్ లాగిన్ లలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. కోర్టు కేసులకు సంబంధించి పిటిషన్లు వేసి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్తు శాఖకు సబ్ స్టేషన్ నిర్మించడానికి అవసరమైన స్థలాన్ని కేటాయించడానికి వారితో సహాకరించాలని కలెక్టరు ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలని, సమస్యాత్మకమైన కేసులను తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటి కలెక్టర్లు మోక్షిత, బరిరా ఫరీద్, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, తహాసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభ్యున్నతియే మా ప్రభుత్వం యొక్క ముఖ్య లక్షణం

తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళ శక్తి గా గజ్వేల్ లో 54000 వేల చీరల పంపిణీ

ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమలు, గనుల, భూ గర్భశాస్త్ర శాఖ మాత్యులు జీ. వివేక్ వెంకట స్వామి.




సిద్దిపేట, 22 నవంబర్ (వుదయం ప్రతినిధి) : తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గం ఐఓసి లో మహిళలకు ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమలు, గనుల, భూ గర్భశాస్త్ర శాఖ మాత్యులు జీ. వివేక్ వెంకట స్వామి. జ్యోతి ప్రచోదన చేసి తెలంగాణ గేయాలపన తరవాత జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్య ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం విశిష్టత మహిళ శక్తి ద్వారా మహిళలు చేస్తున్న కార్యక్రమాలు గూర్చి వివరించారు. గజ్వేల్ నియోజకవర్గంలో 54000 చీరలు పంపిణీ చేయనున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా అభ్యున్నతికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ మహిళలను అన్ని రంగాల్లో బలోపేతం చేయడానికి మహిళా శక్తి పెంచడానికి వారే స్వంతంగా ఆదాయం సంపాదించడం కోసం కుటుంబానికి పోషించడం కోసం అనేక పథకాలు చేపట్టారు అని అన్నారు.స్కూల్ యూనిఫాం, 28 కోట్ల వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లింకేజీ కార్యక్రమంలో 600 కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజీ కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది అని తెలిపారు.ఉచిత బస్సు కోసం 8 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఈ పథకాన్ని చాలా మంది మహిళలు ఉపయోగించుకుంటున్నారని అన్నారు.

రేషన్ సన్నబియ్యం పంపిణీ 12వేల కోట్ల రూపాయలు ప్రభుత్యం ఖర్చు చేస్తుంది, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేసిన సేవలు గుర్తి చేసుకుంటూ వారి పేరు మీదుగా ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ అని నామకరణం చేశాం అన్నారు.కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలు మహిళకు మేలు చేయడానికే ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు ఇప్పటివరకు 11వేల ఇందిరమ్మ ఇకు శాంక్షన్ పత్రాలు అందజేశం అందులో 9వేల ఇల్లు నిర్మాణంలో బేస్ మెంట్ పేమెంట్ 1లక్ష రూపాయలు అకౌంట్ లో పడ్డాయని. మిగతా పేమెంట్ సైతం నిర్మాణం కాగానే వస్తాయి. మిగిలిన లబ్ధిదారులకు ఇంకో విడతలో తప్పకుండా ఇళ్లు మంజూరు చేస్తామని బరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, ఎం ఎల్ సి యాదవ రెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ఆర్డీవో చంద్రకళ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, నియోజక వర్గంలో పలు మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా అడ్వకేట్ గా తెలంగాణ బార్ కౌన్సిల్లో ఎన్రోల్మెంట్ చేసుకున్న ఎండి కాజా బాబా




హైదరాబాద్, నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): కష్టపడి చదివి లా డిగ్రీ పొసై ఒక గొప్ప ఆశయంతో ముందుకు వస్తున్న యువ న్యాయవాది ఎం.డి కాజా బాబా తెలంగాణ బార్ కౌన్సిల్లో ఎన్రోల్మెంట్ చేసుకొని తెలంగాణ మరియు దేశ ప్రజలకు న్యాయ సేవలు అందించాలని సదుద్దేశంతో మంచి ఆలోచనతో అనగారిన వర్గాల కోసం, న్యాయం కోసం ఎదురుచూసే ప్రజల కోసం, న్యాయం చేయాలని తాను ఈ న్యాయవృత్తిని కష్టపడి చదివి లా డిగ్రీ సంపాదించారు. వీరికి తెలంగాణ రాష్ట్ర పత్రిక విలేకరుల తరఫున మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలియజేసిన తోటి మిత్రులు మరియు న్యాయం కోసం ఎదురుచూసే బడుగు బలహీన వర్గాల ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలిపి వారిని అభినందించడం జరిగింది. రానున్న రోజుల్లో మారుమూల ప్రాంతంలో నివసించే వారికి కూడా న్యాయం అందిస్తానని వారు మాట ఇచ్చారు. ఇలా గొప్ప ఆంక్షలుతో తాను ముందుకు వస్తున్నానని వివరించారు.

# కొత్తపల్లిలో 45 లక్షల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు..



పెద్దపల్లి జిల్లా నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం.ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇళ్ల మంజూరు.నూతన మహిళా సంఘ భవనానికి శ్రీకారం.పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రూ. 45 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు మరియు నూతన మహిళా సంఘ భవనం ప్రారంభోత్సవం చేసి గ్రామంలో ఎంపికైన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి నిర్మాణ పనుల కోసం స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి ప్రతినిధిమండలంలోని కొత్తపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు అడుగులు వేస్తూ దశలవారీగా ప్రగతిలోకి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. కొత్తపల్లి గ్రామంలో ఈరోజటి వరకు ?67 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మహిళకు ఉచిత బస్సు, 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, సన్న బియ్యం పంపిణీ, గ్యాస్ సబ్సిడీ మరియు ఇతర సంక్షేమాలను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కూడా ఇచ్చిన హామీ మేరకు అమలు చేయడం జరుగుతుందని ఇది కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి



సిద్దిపేట, ,నవంబర్ 22(వుదయం ప్రతినిధి): చేర్యాల పట్టణంలో 8 కోట్ల 70లక్షలతో నిర్మించిన 30 పడకల నూతన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి..ఆసుపత్రిలో ఫర్నిచర్, వైద్య పరికరాలు, మెడిసిన్, అన్ని సౌకర్యాలు సమకూర్చుకుని అతి త్వరగా రోగులకు మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, డిసిఎచ్ఓ అన్నపూర్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతి ఆర్గనైజేషన్ తో ఆర్ట్స్ కాలేజీ ఎం ఓ యు




హనుమకొండ, నవంబర్ 22 (వుదయం జిల్లా ప్రతినిధి) : ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆధ్వర్యంలో బెంగళూరు ఆధారిత ఉన్నతి, ఇన్ఫోసిస్ తో సహా అనేక కంపెనీలతో డైరెక్ట్ గా టైయాప్ కలిగి ఉన్న ఆర్గనైజేషన్తో ఈరోజు మెమొరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ ఒక సంవత్సరానికి గాను చేసుకుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలియజేశారు. ఈ ఎం ఓ యుతో ఆర్ట్స్ కాలేజీలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఇన్ఫోసిస్ తో పాటు ఇంకా అనేక కంపెనీలతో డైరెక్ట్ గా ట్రైనింగ్ పొందడం కాకుండా రిక్రూట్మెంట్ అయ్యే అవకాశం కలుగుతుంది.

ఈ కార్యక్రమంలో ఉన్నతి ఆర్గనైజేషన్ నుంచి మేనేజర్ అండ్ ట్రైనర్ రఘువర్మ , ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుంచి ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎల్. జితేందర్ , వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ మరియు సభ్యులు అజ్మీర రాజేష్ పాల్గొన్నారు.

## మేళ్లచెరువు ప్రాథమిక సహకార సంఘం ఇన్చార్జి కమిటీ చైర్మన్ గా కొనసాగించాలని హైకోర్టు ఆదేశం



మేళ్లచెరువు/ హుజూర్నగర్ ,నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)బీ మేళ్లచెరువుకు చెందిన ప్రస్తుత అవుట్గోయింగ్ పర్సన్ ఇన్ఛార్జ్ (PIC) చైర్మన్ మరియు ఇతర నలుగురు నిర్వహణ కమిటీ సభ్యుల పదవీకాలాన్ని పొడిగించలేదు. ఇందుకు బదులుగా ఇతర ఉన్న PIC సభ్యులను సంఘ వ్యవహారాలను నిర్వహించడానికి కొత్త PIC–కమిటీగా నియమించారు. పై ఆదేశాలను వ్యతిరేకిస్తూ అవుట్గోయింగ్ PIC చైర్మన్ మరియు నలుగురు నిర్వహణ కమిటీ సభ్యులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంలో హైకోర్టు, రెఫరెన్స్ 4లో పేర్కొన్న విధంగా మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు గానీ, ఎన్నికలు జరిగే వరకు గానీ, లేదంటే జి.ఓ.ఆర్.టి. నెం.386, తేదీ 14–08–2025 ప్రకారం గడువు ముగిసే వరకు గానీ ఁ ఏది ముందైతే అది వరకూ ఁ పిటిషనర్లను సమాజం యొక్క పర్సన్ ఇన్ఛార్జ్ కమిటీగా కొనసాగించాలని. అయితే21AA ప్రకారం అర్హతకోల్పోయిన వ్యక్తులు ఈ ఆదేశాల నుండ ి మినహాయించబడతాఅందువల్ల, గౌరవ తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఆదేశాల ప్రకారం, నేను ఉపనోదకుడు/జిల్లా సహకార అధికారి (PIC), సూర్యాపేటగా, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్, మేళ్లచెరువు యొక్క అవుట్గోయింగ్ పర్సన్ ఇన్ఛార్జ్ కమిటీ పదవీకాలాన్ని తదుపరి ఆదేశాలు వచ్చే వరకు పొడిగించారు.

## అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తుంది

### ఎమ్మెల్యే జారె



దమ్మపేట నవంబర్22 (వుదయం ప్రతినిధి ):దమ్మపేట మండలం మొండివర్రె కాలనీ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాబడిన ఇండ్లు పునాది దశలో ఉన్న ఇండ్లను పరిశీలించి పునాది దశలో ఉన్న ఇండ్ల నిర్మాణానికి త్వరలోనే పరిష్కారం చూపించనున్నట్లు పేర్కొన్నారు అనంతరం శ్రీరామపురం లింగాలపల్లి జమేదార్ బంజర మండలపల్లి గ్రామపంచాయతీల పరిధిలో పలు గ్రామాలలో ఇటీవల 47 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తుందని తెలియజేశారు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలా భావించి ప్రతి గ్రామాన్ని రాబోయే మూడు సంవత్సరాలలో ఏ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దటమే తన కర్తవ్యం అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, మహిళా అధ్యక్షురాలు మచ్చల పార్వతి, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రభుత్వ అధికారులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ యాదవ సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి పరామర్శ



ఖానాపురం, నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండల మాజీ ఎంపీపీ జక్కా అశోక్ యాదవ్ తండ్రి గ్రామ మాజీ సర్పంచ్ జక్కా కొమురయ్యయాదవ్ ఇటీవలె మృతి చెందగా మృతిని చిత్రపటానికి డివిజన్ యాదవ సంఘం ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు ఆబోతు రాజుయాదవ్, పులిగిల్ల యాదగిరి యాదవ్, వల్లే శ్రీనివాస్ యాదవ్, కాస ప్రవీణ్ యాదవ్, ఆబోతు అశోక్ యాదవ్, ఉడుగుల రాజుయాదవ్, బూడిద ముఖేష్ యాదవ్, కొండ సాంబయ్యయాదవ్, ఆబోతు రవియాదవ్, పిండి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవాలి

### –బొట్ల చక్రపాణి డిమాండ్

ఐనఓలు, నవంబర్ 22 (వుదయం జిల్లా ప్రతినిధి) : కేంద్ర ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలాగా మార్చే నాలుగు లేబర్ కోడ్ లను ఈరోజు నుంచి అమలు చేయడాన్ని వెంటనే నిలిపివేసి వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. ఈరోజు అయినవోలు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో నాలుగు కోడ్ ఉత్తర్వుల రద్దు చేయాలని బరోడా బ్యాంకు దగ్గర నుండి తెలంగాణ విగ్రహాలకు ర్యాలీ నిర్వహించి కాపీలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చక్రపాణి పాల్గొని మాట్లాడుతూ..... కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి యజమానులకు కార్మికులను కట్టు బానిసల్లాగా మార్చే విధంగా ఉన్నాయని వీటిని వెంటనే తనకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరుతో ఉద్యోగ భద్రత లేకుండా యూనియన్ పెట్టుకోవడానికి వీలు లేకుండా 12 గంటల పాటు పని చేయాలని సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేయడానికి వీలు లేకుండా కార్మికులకు నష్టం చేసే చర్యలను అనేక ఈ కోడ్ లలో ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యజమానులకు కంపెనీలు పెట్టుకునే అనుమతి త్వరగా ఇవ్వడం ఆ పరిశ్రమలలో ప్రమాదాలు గురికాకుండా తనిఖీలు చేసే అధికారం కార్మికులకు చట్టాల అమలవుతున్నాయా అనే తనిఖీలు చేసే అధికారం లేకుండా యజమానులకు అనుకూలంగా ఈ కోడ్ లలో ఉన్నాయని అందుకే ఈ కోడ్లను తక్షణమే వెనక్కి తీసుకోకపోతే భారత కార్మిక వర్గం మోడీ బిజెపి విధానాలపై తిరుగుబాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లిగ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు గబ్బెట యాకయ్య సిఐటియు మండల నాయకులు బొల్లం వెంకటేశ్వర్లు, గాదె కుమారస్వామి, సుఖేందర్, ఇసాక్, సమ్మయ్య ,శ్రావణ్, చిరంజీవి, వంశీ తదితరులు పాల్గొన్నారు






## శ్రీమాత్మా హైస్కూల్లో ఘనంగా ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ పోటీలు



రాయపర్తి నవంబర్ 22(వుదయం ప్రతినిధి):మండలకేంద్రంలో. శ్రీ మాహత్మా హైస్కూల్లో ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాలైన వేషాదారులతో వివిధ రకాలైన వృత్తుల వారి యొక్క వేషధారణతో పలువురిని అబ్బురపరిచారు. ఈ కార్యక్రమాని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సరికొండ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాల సంస్కృతులకు సంబంధించిన వేషధారణలు అలవాటు చేసుకోవాలని అన్ని రకాల సంస్కృతులను గౌరవించాలని అన్ని వృత్తుల వారిని సమానంగా చూడాలని అందరూ సమానత్వంతో మెలగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కుంట సరిత రమేష్ పాఠశాల ఇన్చార్జి కిరణ్ , ఉపాధ్యాయులు దయాకర్ రవీందర్ పండరినాథ్ జీవన్ మహేందర్ కపిల్ స్మిజా అరుణ సంజన సైనిక మాధవి గౌతమి సుమలత లావణ్య రజిత షమీం పూజ అనిత తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలలో ప్రతిభ కనబరి సెయింట్ మేరీ విద్యార్థులు



రాయపర్తి నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల లో జన విజ్ఞాన కేంద్రం వారు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించగా రాయపర్తి మండలం కాట్రపల్లి సెయింట్ మేరీ విద్యార్థులు వి హర్షవర్ధన్ , జి శివ, ఏ మాధవ్ మండల ప్రథమ స్థానం నిలిచి జిల్లా స్థాయి పోటీల్లో ఎంపిక ఎంపిక అయ్యారు.. అందుకు గాను పాఠశాల కరస్పాండెంట్ శిబూ పాల్ ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేస్తూ, ఇంకా ఇలాంటి ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాయపర్తి ఏఈ కుంట శ్రీధర్ బాధ్యతలు స్వీకరణ



రాయపర్తి నవంబర్ 22(వుదయం ప్రతినిధి): రాయపర్తి ఏఈ కుంట శ్రీధర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. రాయపర్తి ఏఈ పెద్ది రవళి సెలవులో వెళ్లారు. పర్వతగిరి మండల ఏ ఈ గా పనిచేసి ఈరోజు బదిలీ గా రాయపర్తి ఏఈ నూతన బాధ్యతలు కుంట శ్రీధర్ పదవి బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏడిఈ నటరాజ్ ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాకుల కనపర్తి ఏఈ అశ్వినీ, సబ్ ఇంజనీర్ తాజుద్దీన్, విక్రమ్ , బి రాజయ్య , కిషన్, లైన్ మెన్ వెంకన్న, ప్రభాకర్ రవీందర్, భీమ ప్రవీణ్ మహేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండూరు దుర్గమ్మ పండుగ ఉత్సవాలకు ఆహ్వానం



రాయపర్తి నవంబర్ 22(వుదయం ప్రతినిధి): మండలం కొండూరు గ్రామంలో ఈ నెల 26, 27, 28 తేదీలలో అత్యంత భక్తి శ్రద్దలతో జరగబోయే శ్రీ విజయ దుర్గా దేవాలయ నవమ వార్షిక మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండల చేరిక కమిటీ కన్వీనర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొనాలని ఆహ్వానించారు. ఆ వార్షికోత్స వేడుకలకు విరాళం అడుగగా వెంటనే స్పందించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25000 రూపాయలు ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గమ్మ గుడి కమిటీ చైర్మన్ కర్ర రవీందర్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి పులి సోమయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను నిలిపివేయాలని బొంతు రాంబాబు రైతు సంఘం జిల్లా కార్యదర్శి,




మధిర,నవంబర్22(వుదయం ప్రతినిధి): మధిర వ్యవసాయ మార్కెట్ ఎదుట కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు కార్మిక వ్యతిరేక చట్టాలు అమలును వ్యతిరేకిస్తూ తెలంగాణ రైతు సంఘం సిఐటియు మరియు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి రైతుల కార్మికుల హక్కులను హరిస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ సాధారణ ప్రజల యొక్క ఆర్థిక పరిస్థితులను రోజురోజుకు దిగజారుస్తూ కార్మిక వర్గానికి అండగా ఉండే కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి కార్మికులను యజమానులు దగ్గర హక్కుల కోసం బిక్షం ఎత్తుకునేలా కుట్ర జరుగుతోందని అన్నారు. కార్మిక వర్గం రైతాంగం వ్యవసాయ కూలీలు సంఘటితంగా పోరాడి తమ హక్కులు పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు మాట్లాడుతూ పేద ప్రజలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాలను వెంటనే రద్దు చేసి కార్మిక వర్గానికి రైతాంగానికి హక్కులు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నరసయ్య జిల్లా ఉపాధ్యక్షులు తేలపోలు రాధాకృష్ణ సంఘ నాయకులు మంద సైదులు,రైతు సంఘం మండల కార్యదర్శి మందడపు ఉపేంద్ర రావు, సిఐటియు జిల్లా నాయకులు పడకండి మురళి, కన్వీనర్ అన్నం వెంకయ్య, నావూల శ్రీను, నాయుడు శ్రీరాములు,బాజినేని వెంకట నరసయ్య, పెంటి వెంకట్రావు కార్మిక సంఘా రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

- ♦ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.
- ♦ ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ.
- ♦ బోనకల్ లో ఇందిర మహిళా డెయిరీ ప్రహారీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ, శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం.





మధిర,నవంబర్22(వుదయం ప్రతినిధి): మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం,ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసిహాబోనకల్ లో కోటి 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఇందిర మహిళా డెయిరీ ప్రహారీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం.మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు బాగు పడతాయని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రత్యేకంగా ఇందిరా మహిళా డెయిరీని ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని,ప్రతి ఒక్కరికి చీర తప్పకుండా ఇంటికి అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు,డిఆర్డిఓ సన్యాసయ్య, ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళల పట్ల గౌరవంతోనే ఇందిరమ్మ చీరల పంపిణీ ఎమ్మెల్యే జారె



దమ్మపేట నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): దమ్మపేట అన్నపురెడ్డిపల్లి మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి దమ్మపేట ఎంపీడీఓ, కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే,జారె ఆదినారాయణ గారు ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు స్వయంగా చీరలను అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్థితి బలపడాలని వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు ప్రతి మహిళకు గౌరవం దక్కాలనే ఆలోచనతో ఇందిరమ్మ చీరలు పేరుతో ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు అదేవిధంగా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారు జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో కలిసి స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలను పంపిణీ చేశారు గ్రామీణ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా వివరించారు..








# బిజినెస్



## జీఎస్టీ తగ్గించినా ధరలు ఎందుకు తగ్గలే



చాలా రకాల వస్తువులపై వస్తు సేవల పన్ను (జీఎస్టీ) రేట్లను గత సెప్టెంబర్ నెలలో కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. జీఎస్టీ మండలి ఏదైనా వస్తువు లేదా సేవపై జీఎస్టీ రేటును తగ్గించినప్పుడు వినియోగదారులు ఆయా వస్తువుల ధరలు తగ్గాలని సహజంగా భావిస్తారు. సెక్షన్ 171లోని యాంటీ ప్రాఫిటీరింగ్ రూల్ ప్రకారం పన్ను ఏ మేరకు తగ్గుతుందో ఆ స్థాయిలో వినియోగదారులకు ప్రయోజనం అందించాలి. అయితే, వాస్తవంలో చాలా సందర్భాల్లో పన్ను తగ్గింపు ప్రయోజనం పూర్తిగా వినియోగదారులకు చేరడం లేదు.దీని వెనుక ఉన్న కారణాలను విశ్లేషిస్తూ ప్రముఖ ఆర్థికవేత్తలు పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తయారీ ఖర్చుల పెరుగుదల కారణంగా పన్ను రేటు తగ్గినా వస్తువులను తయారు చేయడానికి అయ్యే ముడి సరుకు ఖర్చు లు, కార్మిక వ్యయాలు, ఇంధన ధరలు వంటి ఇతర ఉత్పత్తి వ్యయాలు పెరిగితే కంపెనీలు ధరలు తగ్గించలేవు. ఇలా తయారీ వ్యయాల పెరుగుదలతో పన్ను తగ్గింపు ప్రయోజనం వినియోగదారులకు అందించలేరు.అధిక లాభాల లక్ష్యం మరో కార ణం. కొన్ని కంపెనీలు ముఖ్యంగా మార్కెట్‌లో బలమైన పట్టు ఉన్నవి జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించకుండా ఆ తగ్గింపు మొత్తాన్ని తమ లాభాల మార్జిన్‌ను పెంచుకోవడానికి ఉపయోగిస్తాయి. పన్ను తగ్గినా, ధరను పాత స్థాయిలోనే ఉంచుతాయి. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సమస్యలు కూడా మరో కారణంగా చెప్పవచ్చు. కొన్ని సార్లు జీఎస్టీ రేటు తగ్గించినప్పుడు కంపెనీలు తీసుకునే ఇన్‌పుట్ టాక్స్ క్రెడి ట్ మొత్తం తగ్గిపోవచ్చు. ఫలితంగా తయారీకి అయ్యే మొత్తం ఖర్చులో పెరుగుదల కనిపించవచ్చు. ఈ భారాన్ని కంపెనీలు తుది ఉత్పత్తి ధరపై వేస్తాయి. దీంతో ధరల తగ్గుదల పెద్దగా కనిపించదు. కొన్ని వస్తువులపై జీఎస్టీ కోతలు కేవలం కొన్ని నిర్దిష్ట రకాల ఉత్పత్తులకు మాత్రమే వర్తిస్తుంటాయి. కానీ మొత్తం కేటగిరీకి వర్తించకపోవచ్చు. ఈ విధానపరమైన సంక్లిష్టత కారణం గా వ్యాపారులు మొత్తం ధరలను తగ్గించడానికి ఆసక్తి చూపరు. మరోవైపు మార్కెట్‌లో బలమైన పోటీ లేకపోతే ధరలను తగ్గించాల్సిన అవసరం కంపెనీలకు ఉండదు. పన్ను తగ్గింపు ప్రయోజనం కచ్చితంగా వినియోగదారులకు చేరాలంటే ఆ మార్కెట్‌లో ఆరోగ్యకరమైన, తీవ్రమైన పోటీ ఉండాలి. జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు వినియోగదారులకు చేరేలా చూసేందుకు నేషనల్ యాంటీ ప్రాఫిటీరింగ్ అథారిటీ వంటి సంస్థలను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ దేశంలో వందల కోట్ల లావాదేవీల పర్యవేక్షణ ఈ సంస్థకు సవాలుగా మారింది. కేవలం పన్ను కోత మాత్రమేకాకుండా ఉత్పత్తి వ్యయాలు, మార్కెట్ పోటీ, వ్యాపారుల లాభాల ధోరణి వంటి అంశాలు తుది ధరలపై నిర్ణయాత్మక ప్రభావం చూపుతయి. ఈ సమస్యలను పరిష్కరించగలిగితే జీఎస్టీపన్ను తగ్గింపుప్రయోజనాలను గరిష్ఠ స్థాయిలో వినియోగదారులకు చేరేలా చేయవచ్చని ఆర్థికవేత్తలను సూచిస్తున్నారు.

## ఏడాది దాటితే గ్రాట్యుటీ.. కొత్త లేబర్ కోడ్స్‌లో మార్పులివే

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉద్యోగుల సంక్షేమం, భద్రతకు పెద్ద పీట వేస్తూ కేంద్రం ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ (కార్మిక స్మృతులు) నోటిఫై చేసింది. దశాబ్దాలుగా అమలులో ఉన్న 29 పాత కార్మిక చట్టాల స్థానంలో వీటిని రూపొందించింది. దేశవ్యాప్తంగా తక్షణమే అమలులోకి తీసుకొస్తున్నట్లు శుక్రవారం ప్రకటన చేసింది. కార్మిక చట్టాల విషయంలో చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఈ సంస్కరణలు ఉద్యోగుల భద్రత, సామాజిక భద్రత, మహిళా సాధికారత, సమాన వేతనాలు సహా అసంఘటిత రంగ కార్మికులకు ప్రధానంగా గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్లకు రక్షణ కల్పించడంలో కీలక మైలురాయిగా చెప్పవచ్చు. కొత్త లేబర్ కోడ్స్ అమలులోకి వచ్చిన క్రమంలో ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో ప్రతి ఒక్కరు కచ్చితంగా తెలుసు



కోవాలి. కొత్త చట్టాల్లోని కొన్ని ముఖ్యమైన అంశాలు పరిశీలిస్తే ప్రధానంగా ఉద్యోగులందరికీ నియామక పత్రాలు తప్పనిసరి చేసింది. దీంతో ఉద్యోగ భద్రత, పారదర్శకత, స్థిరమైన ఉపాధికి లిఖితపూర్వకంగా హామీ లభిస్తుందని కేంద్రం పేర్కొంది. అలాగే గిగ్, ప్లాట్ ఫామ్ కార్మికులు సహా ఉద్యోగులందరికీ సామాజిక భద్రత పథకాలైన ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐసీ, బీమా వంటివి కల్పంచాల్సి ఉంటుంది.ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులకు ఇకపై శాశ్వత ఉద్యోగులతో సమానంగా అన్ని ప్రయోజనాలు కల్పించాల్సి ఉంటుంది.ఎఫ్‌టీఈ ఉద్యోగులకు 5 సంవత్సరాలకు బదులుగా కేవలం 1 ఏడాది సర్వీస్ పూర్తయిన తర్వాతే గ్రాట్యుటీకి అందించాలి.కార్మికులు అందరికీ కనీస వేతనం అనేది చట్టబద్ధమైన హక్కుగా మారింది.కంపెనీల యజమానులు సకాలంలో వేతనాలు చెల్లించడం తప్పనిసరి.ఐటీ ఉద్యోగులకు నెలలో 7వ తేదీ లోపు వేతనాలు చెల్లించాల్సిందే.బీడీ, సిగరెట్, మైనింగ్ పరిశ్రమల్లో పని చేసే వారు 8–12 గంటల వరకు పని చేయొచ్చు. వారానికి 48 గంటలు మించకూడదు. 30 రోజుల పని పూర్తి చేసుకున్నట్లయితే బోనస్ పొందేందుకు అర్హత లభిస్తుంది.40 సంవత్సరాలు దాటిన ఉద్యోగులకు యాజమాన్యాలు ఉచిత వార్షిక వైద్య పరీక్షలు అందించడం తప్పనిసరి.సమాన పనికి సమాన వేతనం తప్పనిసరి. సంస్థలో ట్రాన్స్‌జెండర్ సహా లింగ వివక్ష చట్టబద్ధంగా నిషేధం. సాధారణ పని గంటలు దాటి పని చేసినట్లయితే రెగ్యులర్ వేతనానికి రెట్టింపు వేతనం చెల్లించాల్సి ఉంటుంది. రాత్రి షిఫ్టుల్లో, అన్ని రకాల పనుల్లోనూ (అండర్ గ్రౌండ్ మైనింగ్ సహా) మహిళలకు అనుమతి. అయితే, అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలి, మహిళల సమ్మతి తప్పనిసరి.

## అదానీ విల్మర్ నుంచి పూర్తిగా బయటకు వచ్చిన అదానీ గ్రూప్



పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ రంగంలో కార్యకలాపాలు సాగిస్తున్న 'అదానీ విల్మర్ లిమిటెడ్' నుంచి పూర్తిగా వైదొలిగింది. ఈ సంస్థలో తమకు మిగిలిన 7 శాతం వాటాను కూడా శుక్రవారం బ్లాక్ డీల్ ద్వారా విక్రయించింది.ఈ వాటాల కొనుగోలుకు దేశీయ, అంతర్జాతీయ సంస్థాగత మదుపరుల నుంచి భారీ డిమాండ్ లభించినట్లు తెలుస్తోంది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్, ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్, టాటా మ్యూచువల్ ఫండ్ వంటి దేశీయ సంస్థలతో పాటు యూఏఈ, సింగపూర్ మార్కెట్లకు చెందిన అంతర్జాతీయ ఇన్వెస్టర్లు కూడా ఈ డీల్‌లో పాల్గొన్నట్లు సమాచారం.అదానీ విల్మర్ అనేది అదానీ గ్రూప్, సింగపూర్‌కు చెందిన విల్మర్ ఇంటర్నేషనల్ మధ్య ఏర్పాటైన జాయింట్ వెంచర్. ఇందులో అదానీ గ్రూప్‌కు తొలుత 44 శాతం వాటా ఉండేది. ఈ వారం ప్రారంభంలో 13 శాతం వాటాను విక్రయించిన అదానీ గ్రూప్, తాజాగా మిగిలిన వాటాను కూడా అమ్మేసింది. ఈ మొత్తం వాటా విక్రయం ద్వారా అదానీ గ్రూప్‌కు సుమారు రూ. 15 వేల కోట్లకు పైగా నిధులు సమకూరినట్లు అంచనా.తాజా పరిణామాలతో అదానీ విల్మర్‌లో 57 శాతం వాటాతో విల్మర్ ఇంటర్నేషనల్ ఏకైక ప్రమోటర్‌గా నిలిచింది. వంట నూనెలు, గోధుమ పిండి, బియ్యం, చక్కెర వంటి నిత్యావసరాలను ఈ సంస్థ విక్రయిస్తోంది. కాగా, ఈ పరిణామాల నేపథ్యంలో శుక్రవారం సెషన్‌లో అదానీ విల్మర్ షేరు ధర ఒక శాతానికి పైగా నష్టపోయి రూ. 273.60 వద్ద స్థిరపడింది.

## టాటా డిజిటల్‌లో 50% ఉద్యోగాల కోత!



టాటా గ్రూపు సంస్థల్లోనూ ఉద్యోగుల తొలగింపు ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఐటీ సేవల దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)లో 12,000 మందిని తొలగించారనే వార్తలతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. ఇప్పుడు ఇ–కామర్స్, డిజిటల్ విభాగమైన టాటా డిజిటల్‌లోనూ పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగించేందుకు సన్నద్ధమతున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. రెండేళ్ల క్రితం ఆవిష్కరించిన టాటా న్యూ యాప్ ఆశించినంతగా రాణించడం లేదు. ఈ నేపథ్యంలో, సంబంధిత విభాగంలోనే సిబ్బంది తొలగింపులు అధికంగా ఉంటాయని చెబుతున్నారు. మొత్తం సిబ్బందిలో 50% కంటే ఎక్కువ మందినే తగ్గించాలని యోచిస్తున్నట్లు వెల్లడిస్తున్నాయి. కొత్త సీఈఓ సజిత్ శివానందన్ నేతృత్వంలో చేపట్టిన భారీ పునర్‌వ్యవస్థీకరణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్త సీఈఓ కేవలం అమ్మకాల పెంపుతోనే సరిపెట్టకుండా, లాభదాయకత లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఆదాయాన్ని పెంచడం, అనవసరమైన ఖర్చులను తగ్గించడంపై కంపెనీ ప్రధానంగా దృష్టి సారించింది. కార్యకలాపాలను సులభతరం చేసేందుకు, ఖర్చులను తగ్గించేందుకు, టాటా డిజిటల్ తన అన్ని డిజిటల్ విభాగాలను ఒకే ఫ్లాట్‌ఫామ్‌గా ఏకీకృతం చేస్తోంది. ఈ కీలక మార్పు ఉద్యోగులపై గణనీయ ప్రభావాన్ని చూపిస్తోందని, ఫలితంగా భారీగా తొలగింపులు తప్పవని నివేదికలు వస్తున్నాయి. ముఖ్యంగా బిగ్‌బాస్కెట్, క్రోమాలలో గణనీయ మార్పులు రావచ్చని తెలుస్తోంది. నష్టాలు వస్తున్న క్రోమా స్టోర్లను మూసేయాలని సంస్థ నిర్ణయించుకుంది. ఇ–కామర్స్ రేసులో పోటీపడే ప్రయత్నాలనూ క్రోమా విరమించుకునేందుకు ప్రయత్నిస్తోంది.

## ధోనీతో కలిసి ఆడేందుకు ఎదురు చూస్తున్నా



చెన్నయ్ సూపర్ కింగ్స్ తరపున ఆడేందుకు తను చాలా ఎగ్జయిటింగ్‌గా వెయి
సంజూ శాంసన్ వెల్లడించాడు. ముఖ్యంగా ఎంఎస్ ధోనీతో డ్రెస్సింగ్ రూం ప
ఎదురు చూస్తున్నానని చెప్పిన అతను.. ధోనీని తను మొదటి సారి కలిసిన స
చేసుకున్నాడు. 'నాకు 19 ఏళ్ల వయసులో టీమిండియాకు తొలిసారి సెలెక్ట్ అ
ధోనీ కెప్టెన్సీలో యూకే టూర్‌కు వెళ్లాం. అప్పుడే తనను మొదటిసారి చూశా.
రోజులు ధోనీతో కలిసి ప్రయాణించా. ఆ తర్వాత ఐపీఎల్‌లో చాలాసార్లు చూ
కలుద్దామన్నా కనీసం 10 మంది ధోనీ చుట్టూ ఉంటారు. సరే మళ్లీ కలుద్దాం
ఉండిపోయేవాడిని' అని చెప్పుకొచ్చాడు. అదృష్టం కొద్దీ ఇప్పుడు ధోనీతో డ్రెస్సి
పంచుకునే అవకాశం వచ్చిందన్నాడు. మళ్లీ ధోనీ కలిసి ప్రయాణించే అవకాశ
చాలా సంతోషంగా ఉందని చెప్పాడు. 'ధోనీతో కలిసి ఆడాలని నాకెప్పుడూ కో
ఇప్పుడు నా అదృష్టంకొద్దీ ఆ కోరిక నెరవేరుతోంది. ఈ రెండు, మూడు నెలలు
దం, తనతో కలిసి బ్రేక్‌ఫాస్ట్, ప్రాక్టీస్.. కలిసి ఆడటం.. ఇవన్నీ తలచుకుంటేనే సంతోషంగా ఉంది' అని ఎగ్జయిట్ అయిపోయాడీ కేరళ స్టార్. ఇంతకాలం రాజస్థాన్ రాయల్స్‌కు ఆడిన అతన్ని.. రవీంద్ర జడేజా, శామ్ కర్రాన్‌తో చెన్నయ్ ట్రేడ్ చేసుకున్న సంగతి తెలిసిందే.

## కోలుకోవడానికి ఇంకో రెండు నెలల సమయం క్రికెట్‌కు దూరంగా శ్రేయాస్ అయ్యర్



స్ అయ్యర్ గాయపడిన విషయం
కి కనీసం రెండు నెలల
జరిగిన మూడో వన్డేలో
న్నాడు. దాంతో
రు. భారత్‌కు
ఇటీవల అతనికి
డు డాక్టర్ దిన్షా
ఆయన వెల్ల
య్యర్
ు అతను
చిన్న
కోవ
రు.

చేయకూడదని కఠినంగా సూచించారు. అయ్యర్‌కు మరో రెండు నెలల తర్వాత మళ్లీ యూఎస్జీ స్కాన్ చేయనున్నారు. ఆ రిపోర్టులు సాధారణంగా వచ్చిన తర్వాతే అతడిని బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫార్మల్ రిహాబిలిటేషన్ కోసం అనుమతించనున్నారు. ఈ లెక్కన చూసుకుంటే మరో రెండు నుంచి మూడు నెలల పాటు శ్రేయాస్ అయ్యర్ క్రికెట్‌కు దూరంగా ఉండాల్సిందేనని తెలుస్తోంది. దాంతో రాబోయే దక్షిణాఫ్రికాతో పాటు న్యూజిలాండ్ వన్డే సిరీస్‌లు పూర్తిగా మిస్సవ్వడం ఖాయం. 29 ఏళ్ల శ్రేయాస్ అయ్యర్ టీమిండియా కీలక మిడిలార్డర్ బ్యాటర్. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలోనూ భారత్ తరపున అత్యధిక పరుగులు చేసి వాల్యుబుల్ ప్లేయర్‌గా నిలిచాడు.


## క్రికెట్ మ్యాచ్ మధ్యలో భూకంపం.. టెన్షన్‌లో బంగ్లా, ఐర్లాండ్ ప్లేయర్లు

బంగ్లాదేశ్‌లోని ఢాకా, పరిసర ప్రాంతాల్లో ఉదయం 5.7 తీవ్రతతో భూకంపం సంభవించింది. అదే సమయంలో మిర్‌పూర్ వేదికగా బంగ్లాదేశ్ – ఐర్లాండ్ రెండో టెస్టు మ్యాచ్ జరుగుతుండటంతో, అందరూ ఒక్కసారిగా భయపడ్డారు. దాంతో షేర్–ఇ–బంగ్లా స్టేడియంలో జరుగుతున్న మూడో రోజు ఆట కొన్ని నిమిషాల పాటు నిలిచిపోయింది. ఐర్లాండ్ తొలి ఇన్నింగ్స్ 56వ ఓవర్ రెండో బంతి వేస్తున్న సమయంలో ప్రకంపనలు స్పష్టంగా తెలియడంతో మైదానంలో ఉన్న ఆటగాళ్లు వెంటనే బౌండరీ లైన్ వైపు పరుగులు తీశారు. స్టేడియంలో ఉన్న ప్రేక్షకుల్లో కూడా ఆందోళన కనిపించింది.భూకంప ప్రకంపనల




కారణంగా ఆట సుమారు మూడు నుంచి నాలుగు నిమిషాల వరకు నిలిచింది. ఆ చిన్న విరామం అనంతరం ఆట తిరిగి ప్రారంభమైంది. అమెరికా యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే ప్రకారం నర్సిండి సమీపంలో భూకంప కేంద్రం నమోదైంది. 10:38 సమయంలో ప్రకంపనలు సంభవించగా, మ్యాచ్ అధికారికంగా 10:41కు తిరిగి ప్రారంభమైంది. ప్రకంపనలతో భయాందోళనకు గురైన ఆటగాళ్లు అందరూ సురక్షిత ప్రదేశాలకు వచ్చారు. ఇదిలా ఉండగా, రెండో రోజు బంగ్లాదేశ్ బ్యాటర్ ముష్ఫికర్ రహీం తన 100వ టెస్ట్ మ్యాచ్‌లో అద్భుత శతకం నమోదు చేసి చరిత్ర సృష్టించాడు. 214 బంతుల్లో 106 పరుగులు చేసి జట్టును తొలి ఇన్నింగ్స్‌లో 476 పరుగుల భారీ స్కోరు దిశగా నడిపించాడు. 100వ టెస్ట్‌లో శతకం నమోదు చేసిన ప్రపంచంలోని 11వ బ్యాటర్‌గా రహీం నిలిచాడు. ఇక మూడో రోజు మ్యాచ్ విషయానికి వస్తే భూకంపం వచ్చే సమయానికి 233/7తో ఉన్న ఐర్లాండ్ జట్టు ఆ తర్వాత 32 పరుగులు చేసి మిగతా మూడు వికెట్లు కోల్పోయింది. ఫాలో ఆన్ గండం నుంచి తప్పించుకున్న ఐర్లాండ్ జట్టు 265 పరుగులకు ఆలౌట్ అయింది. ఐర్లాండ్ జట్టులో టక్కర్ 75, జోర్డన్ నీల్ 49, స్టీఫెన్ 46 పరుగులతో రాణించారు. బంగ్లాదేశ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 476 పరుగులు చేయడంతో.. 211 పరుగుల ఆధిక్యం దక్కింది.

## భారత్‌తో వన్డే, టీ20లు ఆడే సఫారీ టీం ఇదే..!



భారత్‌తో టెస్టు సిరీస్ జరుగుతుండగానే.. వన్డే, టీ20 సిరీసులకు సౌతాఫ్రికా జట్టును ప్రకటించేసిందా దేశ క్రికెట్ బోర్డు. నవంబరు 30 నుంచి డిసెంబర్ 6 వరకు భారత్, సౌతాఫ్రికా మధ్య మూడు వన్డేలు, డిసెంబరు 9 నుంచి 16 వరకు ఐదు టీ20ల సిరీస్ జరగనుంది. వన్డేలకు రాంచీ, రాయ్‌పూర్, విశాఖపట్టణం ఆతిథ్యమివ్వనుండగా.. టీ20 మ్యాచులు కటక్, న్యూ చండీగఢ్, ధర్మశాల, లక్నో, అహ్మదాబాద్ వేదికలుగా జరగనున్నాయి. ఈ క్రమంలోనే వన్డేలకు 15 మందితో, టీ20లకు 15 మందితో జట్లను సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు ఎంపిక చేసింది. వీటిలో వన్డే సిరీసులో సఫారీ జట్టుకు టెంబా బవుమానే సారథ్యం వహిస్తున్నట్లు బోర్డు ప్రకటించింది. అయితే టీ20లకు మాత్రం ఎయిడెన్ మార్క్‌రమ్ కెప్టెన్సీ* చేస్తాడని తెలిపింది. పక్కటెముకల గాయంతో బాధపడుతున్న రబాడ స్వదేశానికి తిరిగి వెళ్లడంతో అతని స్థానంలో ఆన్రిచ్ నోకియాను జట్టులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.సౌతాఫ్రికా వన్డే జట్టు: టెంబా బవుమా (కెప్టెన్), ఓట్నెల్ బార్ట్‌మన్, కార్బిన్ బాష్, మాథ్యూ బ్రీజ్‌కీ, డెవాల్డ్ బ్రెవిస్, నాంద్రె బర్గర్, క్వింటన్ డీకాక్, టోనీ డి జార్జి, రూబిన్ హెర్మన్, కేశవ్ మహరాజ్, మార్కో యాన్సెన్, ఎయిడెన్ మార్క్రమ్, లుంగి ఎన్గిడీ, ర్యాన్ రికెల్టన్, ప్రెనేలన్ సుబ్రయేన్.

## గోల్ఫ్‌లో చరిత్ర సృష్టించిన ప్రణవి ఉర్స్

క్రీడాకారిణి ప్రణవి ఉర్స్ సంచలన ప్రదర్శనతో సరికొత్త చరిత్ర సృష్టించింది. పురుషులతో కలిసి పోటీపడి, వారిని ఓడించి ఓ ప్రొఫెషనల్ టోర్నమెంట్‌లో టైటిల్ గెలుచుకున్న తొలి భారత మహిళా గోల్ఫర్‌గా ఆమె రికార్డులకెక్కింది.ముంబైలోని బాంబే ప్రెసిడెంట్ గోల్ఫ్ క్లబ్‌లో జరిగిన ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్ ఇన్విటేషనల్ టోర్నీలో ఆమె ఈ చారిత్రక విజయాన్ని నమోదు చేసింది.ఫైనల్ రౌండ్ ఆరంభానికి ముందు, ప్రణవి తన బాయ్‌ఫ్రెండ్, లీడర్‌గా ఉన్న కరణ్‌దీప్ కొచ్చర్ కంటే రెండు షాట్లు వెనుకబడి ఉంది. అయితే చివరి రోజు అద్భుతంగా పుంజుకున్న ఆమె, ఎక్కడా పొరపాటు చేయకుండా 8–అండర్ స్కోరుతో అసాధారణ ప్రదర్శన కనబరిచింది. చివరికి రెండు షాట్ల ఆధిక్యంతో టైటిల్‌ను కైవసం చేసుకుంది. విజేతగా నిలిచిన ప్రణవికి రూ. 22.5 లక్షల ప్రైజ్ మనీ లభించగా, రెండో స్థానంలో నిలిచిన కరణ్‌దీప్ కొచ్చర్ రూ. 15 లక్షలు అందుకున్నాడు.ఈ విజయంపై ఐజీపీఎల్ సీఈఓ ఉత్తమ్ సింగ్ ముండీ స్పందిస్తూ ఇది ఒక సంచలన విజయం. పురుషులను ఓడించి ఓ మహిళ టైటిల్ గెలవడం మా లీగ్‌కు గర్వకారణం అని అన్నారు. ప్రణవి ఆటతీరు అద్భుతమని, ఈ రోజు ఆమెను ఓడించడం ఎవరికీ సాధ్యం కాదని కరణ్‌దీప్ కొచ్చర్ ప్రశంసించాడు. భారత గోల్ఫ్ దిగ్గజం ఎస్ఎస్‌పీ చౌరాసియా, ఒలింపియన్ ఉదయన్ మానే వంటి ప్రముఖులు సైతం ప్రణవి ఆటను కొనియాడారు. భారత మహిళా గోల్ఫ్ సంఘం సెక్రటరీ జనరల్ మాట్లాడుతూ ప్రణవి విజయం యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకం.



# చక్కని ఆరోగ్యం

## భారతీయుల శరీరం ఎందుకు ప్రత్యేకం?



భారతీయుల శరీర నిర్మాణం ప్రపంచంలోని ఇతర జనాభాతో పోలిస్తే కొంత భిన్నంగా ఉంటుంది. అదే బాడీ మాస్ ఇండెక్స్ ఉన్న వ్యక్తుల్లో ఆసియన్లు, యూరోపియన్లు లేదా ఆఫ్రికన్లతో పోల్చితే భారతీయుల్లో శరీర కొవ్వు శాతం స్వల్పంగా ఎక్కువగా ఉంటుంది.ఈ అదనపు కొవ్వు కండల్లో కాకుండా, ప్రధానంగా కడుపు ప్రాంతంలో, అంటే నడుము చుట్టూ పేరుకుపోతుంది. దీన్నే వైద్యులు 'అబ్డామినల్ ఒబెసిటీ' లేదా 'సెంట్రల్ ఒబెసిటీ' అంటారు.ఈ పరిస్థితి భారతీయుల్లో ఎక్కువగా కనిపించడానికి జన్యుపరమైన కారణాలతో పాటు, ఆహార అలవాట్లు, ఒత్తిడి, తక్కువ శారీరక శ్రమ వంటివి కూడా బాధ్యత వహిస్తాయి. అందుకే పురుషుల్లో నడుము చుట్టుకొలత 90 సెం.మీ (35.4 అంగుళాలు) కంటే ఎక్కువ ఉంటేనో, స్త్రీల్లో 80 సెం.మీ (31.5 అంగుళాలు) కంటే ఎక్కువ ఉంటేనో అంతర్గత కొవ్వు (విసెరల్ ఫ్యాట్) పెరిగినట్లు భావిస్తారు. ఈ కొవ్వు గుండె, కాలేయం, ప్యాంక్రియాస్ చుట్టూ చుట్టుకుని ఇన్సులిన్ భారతీయుల శరీరం ఎందుకు ప్రత్యేకం? రెసిస్టెన్స్‌ను పెంచి టైప్-2 డయాబెటిస్, గుండెజబ్బులు, హై బీపీ వంటి వ్యాధులకు దారి తీస్తుంది. అయితే ఈ ప్రమాదాన్ని చాలా సులువుగా నివారించవచ్చు. ముందుగా ఆహారంలో మార్పు తీసుకురావాలి – ప్రాసెస్డ్ ఫుడ్, మిఠాయి, వేయించిన పదార్థాలు తగ్గించి, తృణధాన్యాలు, పీచు పదార్థాలు, కూరగాయలు, పండ్లు, ప్రోటీన్ ఎక్కువగా తీసుకోవాలి. రోజూ కనీసం 30-45 నిమిషాలు వేగంగా నడక, జిమ్, యోగా లేదా ఏదో ఒక శారీరక వ్యాయామం తప్పనిసరి. రోజుకు మూడు పూటలకు బదులు నాలుగైదు చిన్న చిన్న భోజనాలు తీసుకోవడం, రాత్రి భోజనం త్వరగా పూర్తి చేయడం కూడా చాలా ఉపయోగకరం. చివరిగా మనసుకు ఒత్తిడి తగ్గించడం కూడా అంతే ముఖ్యం. ధ్యానం, ప్రాణాయామం, నిద్ర సరిగ్గా పొందడం వల్ల కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు తగ్గి, కడుపు చుట్టూ కొవ్వు పేరుకుపోకుండా అడ్డుకుంటుంది. కేవలం 5-10% శరీర బరువు తగ్గినా డయాబెటిస్ రిస్క్ గణనీయంగా తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి ఇప్పటి నుంచే చిన్న మార్పులు ప్రారంభిస్తే, భారతీయ శరీరం యొక్క ఈ 'ప్రత్యేకత'ను మనం సులువుగా అదుపులో పెట్టుకోవచ్చు!

## షుగర్ ఉన్నవాళ్లు ఊరగాయ పచ్చళ్లు తినొచ్చా!

డయాబెటిస్ అనేది రక్తంలో గ్లూకోజ్ లేదా బ్లడ్ షుగర్ చాలా ఎక్కువగా ఉన్నప్పుడు వచ్చే వ్యాధి. ఈ రోజుల్లో జీవనశైలి కారణంగా ఈ వ్యాధి వస్తుంది. దేశంలో కోట్లాది మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు.తల్లిదండ్రులకు డయాబెటిస్ ఉంటే.. పిల్లలకు కూడా అది వచ్చే ప్రమాదం ఉంది. ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమకు దూరంగా ఉండటం, ఊబకాయం మొదలైనవి డయాబెటిస్‌కి కారణాలు. ఇక, షుగర్ ఉన్నవారు తినే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏది పడితే అది తింటే కుదరదు. ఏదైనా తినకూడనది తింటే రక్తంలో షుగర్ లెవల్స్ అమాంతంగా పెరుగుతాయి. ఇంకా, డయాబెటిస్ రోగులకు ఓ డౌట్ ఉంటుంది. అందరు ఎంతో ఇష్టపడే ఊరగాయ పచ్చళ్లు మేం తినొచ్చా అని. ఈవిషయంలో డాక్టర్ కిరణ్ గంగా క్లారిటీ ఇచ్చారు. ఆయన ఓ యూట్యూబ్ ఛానెల్‌కి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో డయాబెటిస్ రోగులు పచ్చళ్లు తినొచ్చా, తింటే ఏమవుతుంది? రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయా అన్న విషయాలపై క్లారిటీ ఇచ్చారు. షుగర్ రోగులు ఊరగాయలు తినాలనుకుంటే ఎలా తినాలో కూడా ఆయన చెప్పారు. ఆ పూర్తి వివరాలపై ఇప్పుడు ఓ లుక్కేద్దాం.ఆహారం రుచిగా అనిపించకపోతే.. మనలో చాలా మంది ఊరగాయను వేసుకుని తింటుంటాం. ఇది ఆహారం రుచిని పెంచుతుంది. ఊరగాయ అంటేనే చాలా మంది నోళ్లల్లో నీళ్లు ఊరతాయి. మామిడి, ఉసిరి, టమాటా, అల్లం, పండు మిర్చి, కాకర కాయ ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నో పచ్చళ్లు మన ఇళ్లల్లో తయారు చేసుకుంటారు. ఊరగాయల్లో పేగులకు మేలు చేసే మంచి బ్యాక్టీరియా ఉంటుందని డాక్టర్ చెబుతున్నారు. అంతేకాకుండా కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. అయితే, డయాబెటిస్ రోగుసు ఊరగాయలు తింటే రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయని నమ్ముతారు. ఇందులో నిజమెంత? ఊరగాయలు మంచి పులియబెట్టిన ఆహారం అని డాక్టర్ అంటున్నారు. కానీవాటిలో చాలా ఉప్పు అంటే సోడియం, నూనె ఉంటాయి. సాధారణంగా ఊరగాయలు తినేటప్పుడు.. ఇతర ఆహార పదార్థాల్లో ఉప్పు తినడం ఆపరు. దీంతో.. ఊరగాయతో పాటు ఇతర ఆహారాలు తినడం వల్ల ఎక్కువ ఉప్పును తీసుకుంటాం. పాత రోజుల్లో అన్నం లేదా చపాతీ లో ఊరగాయ తినే వాళ్లు. అయితే, ఈరోజుల్లో చిప్స్, పాపడ్,కూరలు, వేయించిన ఆహారాలతో పాటు ఊరగాయలు తీసుకుంటున్నారు. దీంతో, గతంలో కంటే ఎక్కువగా ఉప్పును తీసుకుంటున్నారు. దీంతో శరీరంలో ఉప్పు శాతం చాలా ఎక్కువైపోతుంది. ఎక్కువ ఉప్పు తినడం వల్ల అధిక రక్తపోటు వస్తుంది. కానీ, చాలా మంది దీని లైట్ తీసుకుంటారు. రక్తపోటు వల్ల కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ముప్పు పెరుగుతుంది.



డయాబెటిస్ ఉన్నవారికి ఇప్పటికే రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని డాక్టర్ వివరిస్తున్నారు. డయాబెటిస్ ఉన్నవాళ్లు నిరంతరం ఊరగాయలు తీసుకుంటే, వారి అధిక రక్తపోటు ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. ఇది పరోక్షంగా మధుమేహ వ్యాధిగ్రస్తులను ప్రభావితం చేస్తుంది.

## ఆరోగ్యానికి మంచిదని డైట్ సోడా తాగుతున్నారా?

ఈ రోజుల్లో, ప్రజలు చక్కెర కలిగిన శీతల పానీయాలకు బదులుగా డైట్ సోడాను ఎక్కువగా తీసుకుంటున్నారు. డైట్ సోడాను జీరో షుగర్ లేదా జీరో కేలరీలు కలిగి ఉన్నట్లుగా మార్కెట్ చేస్తున్నారు. అయితే.. డైట్ సోడాలోని కృత్రిమ స్వీటెనర్లు మెదడుకు చాలా హానికరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ రోజుల్లో, ప్రజలు ఆరోగ్యం పట్ల ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నారు.. కానీ, అవగాహన పూర్తిగా రావడం లేదు.. సాఫ్ట్ డ్రింక్స్ లో చక్కెర ఉంటుందని, ఇది ఆరోగ్యానికి, మెదడుకు హానికరం అని ప్రజలకు తెలుసు.. అందువల్ల, ఇప్పుడు చాలా మంది డైట్ సోడాను తీసుకుంటున్నారు..



డైట్ సోడాను జీరో కేలరీలు, జీరో షుగర్ కలిగి ఉన్నట్లు మార్కెట్ చేస్తున్నారు.. కాబట్టి ఇప్పుడు చాలా మంది డైట్ సోడాను తీసుకుంటున్నారు. డైట్ సోడా మీ మెదడుకు ఎంత ప్రమాదకరమో మీకు తెలుసా? డైట్ సోడా ఆరోగ్యానికి చాలా హానికరం. డైట్ సోడాలో కృత్రిమ తీపి పదార్థాలు, కెఫిన్ – ప్రిజర్వేటివ్‌లు ఉంటాయి. ఇవి మన మెదడుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. డైట్ సోడా తీసుకోవడం వల్ల హార్మోన్ల సమతుల్యత, నాడీ కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. డైట్ సోడా అనేది చక్కెరకు బదులుగా కృత్రిమ తీపి పదార్థాలను ఉపయోగించే కార్బోనేటేడ్ పానీయం.. డైట్ సోడా తయారీదారులు దీనిని కేలరీలు లేని, చక్కెర లేని పానీయంగా ప్రచారం చేస్తారు.. కానీ ఇది మన ఆరోగ్యానికి, ముఖ్యంగా మన మెదడుకు చాలా హానికరం. కృత్రిమ తీపి పదార్థాలను అధికంగా తీసుకోవడం వల్ల డోపమైన్ – సెరోటోనిన్ వంటి న్యూరోట్రాన్స్మిటర్లపై తీవ్ర ప్రభావం చూపుతుంది. దీని వలన మానసిక స్థితిలో మార్పులు, చిరాకు, విశ్రాంతి లేకపోవడం – ఏకాగ్రత లేకపోవడం వంటివి సంభవిస్తాయి.

## ఎండు ద్రాక్ష ప్రయోజనాలు

ఈ రోజుల్లో అధిక బరువు చాలామందిని వేధిస్తున్న సాధారణ సమస్య. యువతలో చాలామంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి బరువు పెరగడానికి ప్రధాన కారణాలు. బరువు తగ్గించుకోవడానికి జిమ్‌లలో గంటల తరబడి వ్యాయామం చేసినా, సరైన ఫలితాలు కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో నల్ల ఎండ ద్రాక్షను రోజూ ఉదయాన్నే తీసుకోవడం, వాటిని నానబెట్టిన నీటిని తాగడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ఉండే ఐరన్.. ఇవి ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయపడుతుంది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది. రక్తహీనతను నివారించవచ్చు. వీటిలో అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇవి కడుపును శుభ్రంగా ఉంచి, ప్రేగుల కదలికలను మెరుగుపరుస్తాయి. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో వీటిని తీసుకోవడం వల్ల కాలేయం శుభ్రపడి, శరీరం నుండి విష పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. నల్ల ఎండుద్రాక్షలో పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు, ఫినాలిక్ ఆమ్లాలు వంటి యాంటీఆక్సిడెంట్లు అధికం కావడం వల్ల అవి శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించి, ఆక్సీకరణ ఒత్తిడిని, మంటను తగ్గిస్తాయి. ఇది గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నల్ల ఎండుద్రాక్షలో ముఖ్యంగా క్వెర్సెటిన్, కాటెచిన్స్ వంటి ఫ్లేవనాయిడ్లు ఉన్నాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి, మంటను తగ్గిస్తాయి, రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. తద్వారా గుండెపోటు, స్ట్రోక్స్ వంటి గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. నానబెట్టిన నల్ల ఎండుద్రాక్షలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఫైబర్ మలానికి బలాన్ని అందించి, ప్రయోజనకరమైన గట్ బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. నల్ల ఎండుద్రాక్షలో ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెరలు కూడా ఉన్నాయి. ఇవి తక్షణ శక్తిని అందిస్తాయి, జీర్ణ సంబంధిత అసౌకర్యాన్ని తగ్గిస్తాయి. నల్ల ఎండుద్రాక్షలో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది బలమైన, ఆరోగ్యకరమైన ఎముకలను నిర్వహించడానికి అవసరమైన ఖనిజం. నానబెట్టిన నల్ల ఎండుద్రాక్షను క్రమం తప్ప కుండా తీసుకోవడం వల్ల బోలు ఎముకల వ్యాధి వంటి ఎముకల వ్యాధులు నివారించబడతాయి, ఎముక సాంద్రత పెరుగుతుంది. వృద్ధులలో పగుళ్లు, ఎముక సంబంధిత గాయాల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నల్ల ఎండుద్రాక్షలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, శరీరంలో ఆక్సిజన్ రవాణాకు అవసరమైన ఖనిజం. ఐరన్ లోపం రక్తహీనత, అలసట, బలహీనతకు దారితీస్తుంది. మీ ఆహారంలో నానబెట్టిన నల్ల ఎండు ద్రాక్షను చేర్చుకోవడం వల్ల ఐరన్ స్థాయిలు పెరుగుతాయి. రక్తహీనత లక్షణాలను నివారించడంలో లేదా తగ్గించడంలో సహాయపడుతుంది. నల్ల ఎండుద్రాక్షలో విటమిన్‌సీ, విటమిన్ బీ6, జింక్.. అధికం. ఇవి రోగనిరోధక శక్తి, అంటురోగాల నుండి రక్షించడానికి అవసరం. నానబెట్టిన నల్ల ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది.



## కడుపులోని బిడ్డ ఎముకల పుష్టికి ఇవి తీసుకోండి

ప్రెగ్నెన్సీ కన్‌ఫామ్ అవ్వగానే మంచి ఫుడ్ తీసుకోవడమనేది చాలా ముఖ్యం. కేవలం వారి తల్లీ ఆరోగ్యమే కాకుండా వారి కడుపులోని బిడ్డ ఆరోగ్యం గురించి కూడా ఆలోచించాలి. అందుకే, సరైన ఫుడ్స్ తీసుకోవడం మంచిది. బ్యాలెన్స్‌డ్ డైట్ తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, హోల్ గ్రెయిన్స్, లీన్ ప్రోటీన్, డెయిరీ ప్రోడక్ట్స్ తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల పిల్లలకి కావాల్సిన పోషకాలన్నీ అందుతాయి. ఇందులో ఒక్కో రకం ఫుడ్ ఒక్కో పోషకాలని అందిస్తాయి. అందులో భాగంగా కడుపులోని బిడ్డ ఎముకలు ఆరోగ్యంగా ఉండేందుకు ఏం తింటే మంచిదో చెబుతున్నారు డైటీషియన్ ఇందు. ఆవిడ ప్రకారం, కొన్ని ఫుడ్స్ తినడం వల్ల పిల్లల్లో ఎముకల ఆరోగ్యం మెరుగ్గా మారుతుంది. ఎముకలు బలంగా మారి ఎదుగుదల బాగుంటుంది. ఇది తల్లికి, తల్లీ కడుపులోని బిడ్డకి కూడా మంచివి.రాగులు ప్రెగ్నెన్సీలో తినడం ఎంతో మంచిది. ఇందులో కాల్షియంతో పాటు ఐరన్, ఫైబర్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ కూడా కడుపులోని బిడ్డ ఎముకల ఆరోగ్యానికి చాలా మంచిది. అంతేకాకుండా, అనీమియా, జీర్ణ సమస్యలు లేకుండా చేస్తాయి. ఇందులోని లో గ్లైసెమిక్ ఇండెక్స్ బ్లడ్ షుగర్ లెవల్స్‌ని మ్యానేజ్ చేస్తాయి. అయితే, వీటిని అలానే పచ్చిగా తీసుకోకుండా ఉడికించి తీసుకోండి. నట్స్ కూడా ప్రెగ్నెన్సీలో చాలా మంచివి. ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్స్, మినరల్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా బిడ్డ బ్రెయిన్ హెల్త్‌కి చాలా మంచివి. వాల్‌నట్స్, ఆల్మండ్స్, జీడిపప్పు, పల్లీలు వంటివి తినాలి. ఇందులో ఫొలేట్, జింక్, ఫైబర్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా హెల్దీ ప్రెగ్నెన్సీకి చాలా మంచివి. అయితే, తక్కువ మోతాదులో తినాలి. దీంతో పాటు ప్లెయిన్‌గా తీసుకోవాలి. ఉప్పుతో కలిపి వేయించి తీసుకోవడం మంచిది కాదు. పెరుగు కూడా ప్రెగ్నెన్సీలో మంచిది. ఇందులో పాశ్చరైజ్డ్ మిల్క్‌తో తయారైన పెరుగుని తీసుక్టుట ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయి. ఇందులో కాల్షియం, ప్రోటీన్, ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవన్నీ బిడ్డ ఎదుగుదలకి చాలా మంచిది. దీని వల్ల జీర్ణ సమస్యలు తగ్గిస్తాయి. ఇమ్యూన్ సిస్టమ్‌ని బలంగా మారుస్తాయి. ఇందులోని కాల్షియం బిడ్డ ఎముకల ఆరోగ్యానికి ఎంతో మంచిది. అయితే, పంచదార లేని పెరుగు తీసుకోవడం మంచిది. అంజీర్ కూడా ప్రెగ్నెన్సీలో చాలా మంచివి. ఇందులో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. దీని వల్ల మలబద్ధకం తగ్గుతుంది. అంతేకాకుండా, ఇందులోని ఐరన్ కారణంగా అనీమియా రాకుండా ఉంటుంది. ఇందులోని కాల్షియం, మెగ్నీషియంలు ఎముకల ఆరోగ్యానికి చాలా మంచివి.రోజుకి రెండు లేదా 4 తినడం మంచిది. ఎక్కువగా తీసుకుంటే ఇందులోని పంచదార శాతం మంచిది. డ్రై అంజీర్‌ని నీటిలో నానబెట్టి తీసుకోవచ్చు. దీంతో జీర్ణ సమస్యలు కూడా తగ్గుతాయి. అంజీర్‌లోని కాల్షియం బిడ్డ ఎదుగుదలకి చాలా మంచిది. పెసల్లో కూడా పుష్కలమైన పోషకాలు ఉంటాయి.



## డయాబెటిస్‌పై కొత్త దృష్టికోణం

చాలా మంది తల్లిదండ్రులు చిన్నారులు ఎక్కువ చక్కెర తింటే డయాబెటిస్ వస్తుందని నమ్ముతారు. అయితే, వైద్య నిపుణుల ప్రకారం, చక్కెర తినడం టైప్ 1 లేదా టైప్ 2 డయాబెటిస్‌కి ప్రధాన కారణం కాదు. వాస్తవానికి, డయాబెటిస్‌కి ప్రధాన కారణాలు జన్యుశాస్త్రం, జీవనశైలి, ఎక్కువ స్క్రీన్ సమయం మరియు తక్కువ శారీరక కదలికలలో ఉంటాయి. చిన్నారులు ఎక్కువగా చాక్లెట్లు తింటారని కాదు, అసలు సమస్య ఎక్కువగా ప్రాసెస్ చేసిన ఆహారం, అధిక స్నాక్స్, మరియు కదలిక తక్కువగా ఉండడం వల్లనే ఈ వ్యాధి కేసులు పెరుగుతున్నాయి.ఇప్పటి పరిస్థితిలో, డయాబెటిస్ పెద్దల సమస్య మాత్రమే కాదు. చిన్నారులలో కూడా ఇది సాధారణ సమస్యగా మారింది. నిపుణులు చెబుతున్నారు, చిన్నారులు ఎక్కువగా గాడ్జెట్‌లతో సమయం గడుపుతున్నారు, వ్యాయామం తక్కువగా చేస్తున్నారు, అధిక కేలరీ, తక్కువ పోషకాలతో కూడిన ఆహారం తింటున్నారు. దీని వల్ల శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించలేకపోతుంది, ఫలితంగా ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది. అందువల్ల తల్లిదండ్రులు పిల్లల్లో డయాబెటిస్ హెచ్చరికల సంకేతాలను గుర్తించి, ముందుగానే చర్యలు తీసుకోవాలి.టైప్ 1 డయాబెటిస్ రోగనిరోధక వ్యవస్థ పొరపాటుగా ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాలను దాడి చేసినప్పుడు వస్తుంది. దీని కారణం చక్కెర తినడం కాదు. ఈ వ్యాధికి జన్యుశాస్త్రం, కుటుంబ చరిత్ర కూడా కీలక పాత్ర పోషిస్తాయి. మరోవైపు, టైప్ 2 డయాబెటిస్ పెద్దల వ్యాధి మాత్రమే కాదు. తక్కువ శారీరక కదలిక, అధిక స్క్రీన్ సమయం, ప్రాసెస్ చేసిన ఆహారం, అధిక చక్కెర పానీయాలు పిల్లల్లో ఈ వ్యాధి ప్రమాదాన్ని పెంచుతున్నాయి.పిల్లల్లో డయాబెటిస్ నివారణ కోసం కొన్ని సూత్రాలు పాటించాలి. స్క్రీన్ సమయాన్ని తగ్గించి, గాడ్జెట్‌ల బదులు ఆటలు, శారీరక కదలికలను ప్రోత్సహించడం ముఖ్యం. ప్రతి రోజు కనీసం 60 నిమిషాలు క్రీడలు లేదా సాదాసీదా ఆటలు చేయించాలి. ఆహార నాణ్యతపై దృష్టి పెట్టాలి. చక్కెర పానీయాల బదులు కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్, నీరు వంటి ఆరోగ్యకరమైన ఆహారం ఇవ్వడం ముఖ్యమే. అలాగే, కుటుంబంలో ఎవరికైనా మధుమేహ చరిత్ర ఉంటే, పిల్లల్లో రక్తంలో చక్కెర పరీక్షలు, అధిక దాహం, అనుకోని బరువు తగ్గడం వంటి లక్షణాలను నిత్యం గమనించడం అవసరం.



# సినిమా

## ఓ అభిమాని నా గురించి ఓ పుస్తకం రాశాడు



అన్ని
ప్రేక్షకుల్లో మంచి
రెస్పాన్స్‌ను దక్కించుకు
... భాషతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ ప్రా
...న అభి
...రైన పిచ్చి
అడగ్గా..
...ంలో
...లో ఒకతను
చూశాడు. తన పెళ్లికి
...రాల క్రితం వెళ్లాను.
...శాను. కానీ ఆయన
...నే ఉంటాడు. నా పుట్టిన
...విడి సృష్టిస్తాడు. అంతేకా
తీసుకొచ్చి పూలాభిషేకం
...రు ఏమి మాట్లాడకండి..
...కు పండగ అని అంటాడు.
...ంచి పుస్తకం రాశాడు. నా ఏ
...క అబ్బాయి కంప్లీట్
డిప్రెషన్ నుంచి బయటకు
వచ్చాడని చెప్పాడు. అంతే
కాకుండా పదేళ్లపాటు
ఎవ్వరితో మాట్లాడలే
దట. ఇలాంటి
...వారు మంది
ఉన్నారు.
...వారి
ప్రేమను నేను ఏమ్ ఇచ్చి రుణం తీర్చుకోను'' అని అన్నారు.


## స్టార్ హీరోపై మనసు పారేసుకున్న కృతి సనన్



సింగర్‌గా, దర్శకుడిగా, నిర్మాతగా, నటుడిగా ఇండస్ట్రీలో సత్తా చాటుత... సూపర్ హిట్స్ తన ఖాతాలో వేస...టున్నారు.ధనుష్ నటిస్తున్న చిత్ర... 'తేరే ఇష్క్ మే' ఒకటి. ఆనంద్ రాయ్ దర్శకత్వంలో రాబోతు... సినిమాకు ఆస్కార్ విన్నర్ ఏఆ... రెహమాన్ సంగీతం అందిస్తు... ఇందులో ధనుష్ సరసన కృతి... హీరోయిన్‌గా నటిస్తుండగా.. ... సిరిస్, ఎల్లో సంస్థ బ్యానర్స్‌పై ... కుమార్, ఆనంద్ ఎల్. రాయ్... కుమార్ నిర్మిస్తున్నా... షూటింగ్ ...నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్, టీజర్, ట్రైలర్

## లోక కళ్యాణానికి 'అఖండ' తాండవం

టాలీవుడ్ మోస్ట్ సక్సెస్ ఫుల్ కాంబినేషన్ గా పేరున్న బాలకృష్ణ – దర్శకుడు బోయపాటి శీను కాంబినేషన్ లో రూపొందిన అఖండ తాండవం 2 డిసెంబర్ అయిదు విడుదల కాబోతున్న సంగతి తెలిసిందే. ఇవాళ శివరాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా ట్రైలర్ లాంచ్ ఘనంగా నిర్వహించారు. అంచనాల పరంగా ఇప్పటికే పీక్స్ చూస్తున్న ఈ సీక్వెల్, బిజినెస్ పరంగా రెండు వందల కోట్ల క్లబ్బులో చేరడం ఖాయమని అభిమానులు బలంగా నమ్ముతున్నారు. దానికి తగ్గట్టే ఏరియాలు హాట్ కేకుల్లా అమ్ముడుపోతున్నాయి. విజువల్ గా మెయిన్ కంటెంట్ ట్రైలర్ లోనే ఉండటంతో అందరి చూపు దీని మీదే ఉంది.దేవుడు లేడనే భయాన్ని జనంలో సృష్టిస్తే ఇండియా తమ చెప్పుచేతల్లో ఉంటుందని భావించిన శత్రు దేశాలు దానికి లక్ష్యంగా నలభై రోజులు జరిగే కుంభ మేళాను లక్ష్యంగా పెట్టుకుంటారు. దానికి మంత్రశక్తులు ఉన్న ఒక దుర్మార్గుడి (ఆది పినిశెట్టి) సహాయం తీసుకుంటారు. అందరూ కలిసి విచ్చిన్నానికి ప్లాన్ చేసినప్పుడు హిమాలయాల్లో ఉండే అఖండ (బాలకృష్ణ) బయటికి వస్తాడు. ఎమ్మెల్యేగా ఉన్న తమ్ముడు (బాలకృష్ణ) కూడా తల్లి మాట కోసం రంగంలోకి దిగుతాడు. హైందవ ధర్మ రక్షణకు పూనుకున్న అఖండ ఈ మహా యుద్ధంలో ఎలా గెలిచాడనేది తెరమీద చూస్తే సమాధానం దొరుకుతుంది. విజువల్స్ అన్నీ బోయపాటి శీను స్థాయిలో ఉన్నాయి. బడ్జెట్, స్కేల్ రెండూ పెరగడంతో పాటు ఈసారి అఘోరా పాత్రకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం వల్ల గూస్ బంప్స్ కంటెంట్ ఖాయం. ఆది పినిశెట్టి లుక్ విభిన్నంగా ఉంది. 3డి వెర్షన్ కు తగ్గట్టు స్పెషల్ ఎఫెక్ట్స్ బలంగా జొప్పించినట్టు కనిపిస్తోంది. బాలయ్య మరోసారి డైలాగులు, ఎక్స్ ప్రెషన్లతో విశ్వరూపం చూపించేశారు.




## జనం కోసం నాయకుడి మలేషియా ప్లాన్

...కోలీవుడ్ ని వదిలేస్తు రికార్డులు నమోదు చేయడం ఖాయమని బయ్యర్లు అంటున్నారు. అయితే ఆడియో లాంచ్ ని మలేషియాలో ప్లాన్ చేసుకున్న విజయ్ ఆలోచనలు ప్రత్యర్థులకు అంత సులభంగా అంతు చిక్కడం లేదు. దీని వెనుకో పెద్ద మాస్టర్ ప్లాన్ ఉన్నట్టు అర్థమవుతోంది. అదేంటో చూద్దాం. విజయ్ కు ప్రాథమికంగా ఈవెంట్ చెన్నైలో చేయడమే ఇష్టం. గతంలో ఎంత రద్దీ వచ్చినా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్నీ ప్రశాంతంగా జరిగాయి. కానీ విజయ్ ర్యాలీ సందర్భంగా కరూర్ లో పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పవడంతో రాజకీయంగా ఆ ఘటన పెద్ద మచ్చ తెచ్చి పెట్టింది. ఇకపై సభలు ప్రచారాల కోసం పర్మిషన్లు అడిగితే అధికార పార్టీ సవాలక్ష కొర్రీలు పెట్టొచ్చు. ఇక సినిమా ఈవెంట్ అంటే తేలిగ్గా ఇస్తారా. ఈ తలనొప్పి ఎందుకని భావించిన విజయ్ ఏకంగా మలేషియా ప్లాన్ వేసుకున్నాడు. అక్కడ స్టేడియంలో జరిగే వేడుకని నభూతో న భవిష్యత్ రేంజ్ లో చేయబోతున్నారని సమాచారం. విజయ్ కెరీర్ లోని సూపర్ హిట్ సినిమాల పాటలన్నీ అనిరుధ్ రవిచందర్ లైవ్ గా పెర్ఫార్మ్ చేయబోతున్నాడు. దానికి సంబంధించి ప్రిపరేషన్స్ మొదలైపోయాయి. దాన్ని



గ్రాండ్ సక్సెస్ చేయడం ద్వారా విదేశాల్లోనూ తనకెంత ఫాలోయింగ్ ఉందనేది విజయ్ నిరూపించబోతున్నాడు. ఇప్పటిదాకా ఏ ఇండియన్ హీరోకి మలేషియాలో జరగనంత గొప్పగా ఉండేలా సినిమా టీమ్ తో పాటు రాజకీయ బృందం కూడా రంగంలోకి దిగిందట.


## అభిమానితో డేటింగ్‌కు సిద్ధమా.. రాశీ ఖన్నా షాకింగ్ ఆన్సర్



టాలీవుడ్ యంగ్ హీరోయిన్ రాశీఖన్నా.. ప్రజెంట్ వరుస సినిమాల్లో నటిస్తూ రాణిస్తుంది. ఇటీవల 'తెలుసు కదా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ బ్యూటీ.. త్వరలో 'ఉస్తాద్ భగత్ సింగ్'తో రాబోతుంది. పవర్ స్టార్ పవన్ కల్యాణ్, హరీష్ శంకర్ కాంబోలో రాబోతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. రవి...రి మోహన్ నిర్మించారు. ...వేగంగా జరుపుకుంటున్న ...రలోనే విడుదల కానుంది. ... తాజాగా ఓ బ్రాడ్‌కాస్ట్‌లో ... ఖన్నా.. ఫ్యాన్స్‌తో డేట్‌పై ...ల రెమ్యునరేషన్‌పై షాకింగ్ ...్స్ చేసింది. 'మీరు ఫ్యాన్‌తో ...చేయడానికి సిద్ధంగా ...' అనే ప్రశ్నపై స్పందిస్తూ.. ...ను అలా అనుకోను.. అభిమానులు మమ్మల్ని ఒక పెద్ద పీఠంపై ఉంచుతారు. అయితే..మనం దూరం నుంచి చూసినప్పుడు ఒకలా.. అలాగే కలిసిన...ప్పుడు వారిపై మనకు ఉన్న ఇమేజ్ మరోలా మారవచ్చు. కాబట్టి ఏ అభిమానం అయినా దూరం నుంచే బాగుంటుంది అని నా అభిప్రాయం.. అదే అభిమానికి మంచిదని నేను భావిస్తున్నాను' అని తెలిపింది. ఇక హీరోల రెమ్యునరేషన్ గురించి మాట్లాడుతూ.. 'ఇండస్ట్రీలో హీరో, హీరోయిన్లకు మధ్య వ్యత్యాసం ఎప్పుడూ ఉంటుంది. హీరోయిన్ల కంటే హీరోలకు ఎక్కువ రెమ్యునరేషన్ ఉండటం అనేది చాలా సాధారణం. అయితే.. సెట్‌లో మహిళలను సమానంగా చూడాలి అనేది నా ఉద్దేశం' అని తెలిపింది.

## క్రైమ్ థ్రిల్లర్ 'రైడ్ 3'కి సర్వం సిద్ధం..

సినీ లవర్స్ ఎంతో ఈగర్‌గా వెయిట్ చేసే చిత్రాలలో రైడ్ 3 ఒకటి. స్టార్ హీరో అజయ్ దేవగన్, డైరెక్టర్ రాజ్ కుమార్ గుప్తా కాంబినేషన్‌లో 2018లో వచ్చిన రైడ్ బాక్సాఫీస్ వద్ద సూపర్ సక్సెస్ అందుకుంది.రైడ్ 2 కూడా తెరకెక్కించగా.. ఈ ఏడాది వచ్చిన ఈ మూవీ కూడా భారీ విజయం అందుకుంది. క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కిన ఈ ఫ్రాంచైజీలో ఇప్పుడు మూడో భాగంపై కూడా అప్డేట్ వచ్చేసింది. అభిమానులు ఆశించినట్లుగానే ఈ ఫ్రాంచైజీలో రాబోతున్న 'రైడ్ 3' స్క్రిప్ట్ సిద్ధం అవుతున్నట్లు మేకర్స్ ప్రకటించి పెద్ద సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఈ పార్ట్‌లో కూడా పెద్దగా చేంజస్ లేకుండా అజయ్ దేవగణ్, రాజ్‌కుమార్ గుప్తా కాంబినేషన్ కొనసాగుతుంది. రాజ్‌కుమార్ గుప్తా ఈసారి మరింత బలమైన కథ, ఇంటెన్స్ నరేషన్‌తో సిద్ధమవుతుండగా.. అజయ్ దేవగణ్ మరోసారి ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్ పాత్రలోనే కనిపించనున్నాడు. ప్రస్తుతం ప్రీ–ప్రొడక్షన్ వేగంగా జరుగుతోంది. కాగా.. రైడ్ చిత్రంలో ఇలియానా, రైడ్ 2లో వాణీ కపూర్ కనిపించగా.. మూడో భాగంలో హీరోయిన్‌గా ఎవరిని ఎంపిక చేస్తారనే ఉత్కంఠ పెరిగింది. అలాగే దీనిపై త్వరలోనే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చే అవకాశం ఉంది.



# గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్లో / యూ.డి.ఐ.డి క్యాంపుల నిర్వాహణ..

## జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని

పెద్దపల్లి, నవంబర్ -22(వుదయం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లాలో ప్రతినెల సదరం/యూ.డి.ఐ.డి క్యాంపుల నిర్వాహణ రామగుండం,గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్ నందు పారదర్శకముగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి నెల వారిగా జిల్లాలో 21 కేటగరీలకు సంబందించిన దివ్యాంగులకు ఆయా తేదిలలో సదరం/యూ.డి.ఐ.డి. క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని,పెద్దపల్లి జిల్లాలో నవంబర్ -2025 నెలకు సంబందించి, తేది:26 నవంబర్ న శారీరక వికలాంగులకు,28 నవంబర్ న చెవిటి వారికి,29 నవంబర్ కళ్ళు, దృష్టి లోపం గల వారికి క్యాంపులు నిర్వహించబడుతుందని పెద్దపల్లి జిల్లాలో కొత్తగా వికలత్వం సంబందించి మీ సివా నందు సదరం/యూ.డి.ఐ.డి. నమోదు చేసుకున్న, రెన్యూవల్ గురించి నమోదు చేసుకున్న వారు, మీకు 'ఏ' తేదిన రమ్మని సమాచారము,ఫోన్ వచ్చిన వారు ఆయా తేదిలలో సదరం/యూ.డి.ఐ.డి క్యాంపునకు మీ వికలత్వమునకు సంబందించిన పూర్తి సమాచారంతో క్యాంపునకు హాజరు కావలని, క్యాంపునకు హాజరు అయిన తదుపరి సంబందిత ధృవీకరణ సర్టిఫికెట్ (యూ.డి.ఐ.డి.)కార్డు మీ ఇంటి అడ్రస్ వివరములకు పోస్టు ద్వార వస్తుందని తెలిపారు. ఎవరైన మధ్యవర్తులు,హాస్పిటల్ సిబ్బంది, ఇతర సిబ్బంది, మిమ్ములను డబ్బులు, ఇతర ఏ విధముగానైనా ప్రలోభాలకు గురిచేసి సర్టిఫికెట్ వచ్చేల చేస్తామని మిమ్ములను సంప్రదిస్తారో అట్టి వారి వివరాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పెద్దపల్లి రూమ్:నెంబర్.201 నందు వారి వివరాలు అందించగలరని, క్యాంపుకువచ్చే దివ్యాంగులకు సంబంధంలేని వ్యక్తులు సదరం క్యాంపు ఆవరణలో పలుమార్లు కనిపించినచో ఆ వ్యక్తుల వివరాలు పోలీసుశాఖకు చర్య నిమిత్తం సమాచారంఇవ్వబడుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని ఆ ప్రకటనలో తెలిపారు.

# ధర్మపురి 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

## క్షతగాత్రులకు మెరుగైన సేవలు అందించాలి: జిల్లా మేనేజర్ వై.ఐలయ్య



ధర్మపురి నవంబరు 22(వుదయం విలేకరి): క్షతగాత్రులకు మెరుగైన సేవలు అందించాలని108 జిల్లా మేనెజర్ యశోద ఐలయ్య అన్నారు. శనివారం ధర్మపురి 108 అంబులెన్స్ వాహనాన్ని జిల్లా మేనెజర్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లోని వెంటీలేటర్,మల్టీ చానల్, మానిటర్,ఇతర వైద్య పరికరాల పనితీరును పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అవసరమయ్యే మందులను అందుబాటులో ఉంచుకొని మరింత మెరుగైన సేవలను అందించాలని ఆదేశించారు.108 సిబ్బంది క్షతగాత్రులకు అందిస్తున్న సేవలను రికార్డుల ద్వారా తెలుసు కొని సంతృప్తి వ్యక్తం చేశారు.108 సిబ్బంది పైలట్ సంపత్,ఈఏంటి అనిల్ ఉన్నారు.

# క్రీడలతో ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చు.. ట్రైనీ కలెక్టర్



నారాయణపేట నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)క్రీడలతో ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చు అని నారాయణపేట జిల్లా ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ అన్నారు.నారాయణపేట జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఎస్ జి ఎఫ్ పాఠశాలల సమాఖ్య వాలీబాల్ -అండర్ 14 సంవత్సరాల బాలబాలికల వాలీబాల్ క్రీడా పోటీలు ఎంపికలు జిల్లా కేంద్రములోని స్టేడియం మైదానంలో శనివారం నిర్వహించారు. జిల్లాలోని 13 మండలాల నుండి దాదాపు 260 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ హాజరుకాగా బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి డీఈఓ గోవిందరాజు హాజరు అయ్యారు.ప్రారంబొత్సవ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ వాలీబాల్ క్రీడా అనేది చాలా ప్రాముఖ్యత కలిగిన ఆట అన్నారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కలిగిన వారు ఉన్నత ఉద్యోగాలు సాధిస్తారని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి మాట్లాడుతూ నారాయణపేట జిల్లా సీఎం జిల్లా అని ప్రభుత్వం క్రీడాల పట్ల అభివృధి చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ హన్మంతు, ఆర్టిఐ డైరెక్టర్ రాజేష్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, పీడి లు నర్సిములు, రత్నయ్య,వెంకటప్ప, అనంతసేన, సాయినాథ్, రామకృష్ణ, నర్సింహారెడ్డి, శ్రీధర్, వేణు, పారిజాత, రాజేశ్వరి, అక్తర్, బసంతరెడ్డి లు పాల్గొన్నారు. ఇక్కడ ఎంపిక కాబడిన విద్యార్థులు 24నాడు గద్వాల్ లో జరుగు ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ వాలీబాల్ క్రీడ పోటీలలో పాల్గొంటారు అని వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు.

# పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలి: డిఓకే లక్ష్మి



దమ్మపేట నవంబర్ 22 (వుదయం ప్రతినిధి ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని జడ్పీహెచ్ఎస్ పట్వారి గూడెం, జడ్పీహెచ్ఎస్ దమ్మపేట కాంప్లెక్స్ లో, నవంబర్ 2025 కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిణి శ్రీమతి కె. లక్ష్మి ,ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,"స్పెషల్ కాంపెయిన్ 5.0 లో భాగంగా పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలి. పి ఆర్ఎస్–2025 కోసం 3వ తరగతి విద్యార్థులను ప్రత్యేకంగా సిద్ధం చేయాలి. మిడ్‌లైన్ పరీక్షను నిర్వహించి, మార్కులను ఆన్లైన్ చేయాలి" అని ఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా డిస్ట్రిక్ (ఆర్డర్) ఎన్. రవి పాఠశాలల్లో విద్యార్థుల ప్రగతిపై ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం, కూడా నిర్వహించబడింది. విద్యార్థుల అభ్యాస స్థాయి, తరగతి వారీ పురోగతి, బోధన–అభ్యాస పద్ధతులపై చర్చ జరిగింది. టెన్త్, క్లాస్, విద్యార్థులతో తెలుగు,ఇంగ్లీష్ సబ్జట్స్ చదివించి, రాయించడం జరిగింది. ఎండిఎం, పరిశీలించారు వంట ప్రదేశం పరిశుభ్రంగా ఉండాలి అని సూచించారు.. ప్రతిరోజు మెనూ ప్రకారం వంట వండాలి అని తెలియజేశారు పాఠశాలల్లో జరుగుతున్న టీసీ కార్యక్రమం విద్యా నాణ్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఉపాధ్యాయులు సమన్వయంతో, ప్రామాణిక రికార్డులు నిర్వహిస్తూ విద్యార్థుల ప్రగతిపై దృష్టి పెట్టాలి" అని సూచించారు.కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి,కృష్ణారెడ్డి, మాట్లాడుతూ" రాష్ట్ర, జిల్లా పరిశీలన బృందాలు త్వరలో పాఠశాలలను సందర్శించనున్నాయి. అందుకనిఉపాధ్యాయులందరూ పాఠశాల నిర్వహణ, రికార్డులు మరియు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలి" అని సూచించారు. ఈ సమావేశంలో మండల రిసోర్స్ పర్సన్స్ కే. రమేష్ బాబు,బి. రామకృష్ణ , వెంకటరమణ,రాంబాబు, ప్రభాకర్ రావు,రాంసాగర్,షారోని కుమారి,తో పాటు మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యం ప్రకారం చేప పిల్లలు విడుదల పూర్తి చేయాలి

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



మధిర, నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): నిర్దేశిత లక్ష్యం ప్రకారం నీటి వనరులలో చేప పిల్లలను విడుదల చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మధిర పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేసారు.ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర నియోజకవర్గ పరిధిలో ఉన్న నీటి వనరులలో 77 లక్షల చేప పిల్లలు విడుదల చేయనున్నట్లు తెలిపారు.ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు.చేప పిల్లల కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసి మత్స్యకారులకు లబ్ధి చేకూర్చాలని అన్నారు.మత్స్యకారుల ఆర్థిక పరిపుష్టికి ఈ కార్యక్రమం చేపపట్టామన్నారు.చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు,మండల వ్యవసాయ అధికారులు,ఎంపీడీవో,జిల్లా పంచాయతీ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వెలికట్టలో ఇందిరమ్మ చీరల పంపిణీ



వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి నవంబర్ 22తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికీ కోటి చీరల పంపిణీ కార్యక్రమం మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో మొదలు పెట్టారు, ఇందులో భాగంగా మండల పరిధిలోని వెలికట్ట గ్రామ పంచాయితీ ఆవరణలో శనివారం రోజు స్థానిక కాంగ్రెస్ నాయకులు మహిళలకు చీరలను అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగారావు, పాక్స్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు 2034 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేకమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పెరుగు తిరుపతి, కొండపాక మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మెర్గు ప్రభాస్ ,ఇందిరమ్మ ఇళ్ల కమిటీ మెంబర్లు బూర్గుల నరేందర్ రావు, కొమురవెల్లి శ్రీనివాస్, పెరుగు ధర్మరాజు, దొమ్మాట యాదగిరి, సిఏ నాంపల్లి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాల్వశ్రీరాంపూర్ గ్రామంలో వైద్యుడు నిరుపేదలకు మద్దతు



పెద్దపల్లి జిల్లా, నవంబర్, 22 (వుదయం ప్రతినిధి) కాల్వశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన లక్ష్మయ్య చెంచు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న వైద్యుడుఆర్ఎం పి ఉప్పులకుమార్, లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి 25 కిలోల బియ్యం అందించారు.ఆయన సాయం ద్వారా అనేక కుటుంబాలకు తక్షణ ఉపశమనం లభిస్తోంది.ఈ కార్యక్రమంలో స్థానిక చెంచు కులస్తులు కూడా పాల్గొని, సామాజిక సేవలో భాగస్వామ్యం అయ్యారు. ఆర్ఎం పి ఉప్పుల కుమార్ చేస్తున్న సేవ గ్రామానికి ఒక స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలుస్తోంది.నిరంతర సహాయం మరియు ప్రజల కోసం చేసిన సేవల వల్ల ఆయనకు గ్రామస్తుల హృదయాల నుంచి గౌరవం లభిస్తోంది.

## మహిళలకు చీరలు పంపిణీ



ధన్వాడ నవంబర్ 22( వుదయం ప్రతినిధి) ధన్వాడ మండల కేంద్రంలోని శనివారం తాసిల్దార్ కార్యాలయం దగ్గర మహిళా గ్రూపులకు చీరలు పంపిణీ చేసిన తాసిల్దార్ సింధుజ పంపిణీ చేశారు మహిళలు ప్రతి ఒక్కరు నాణ్యతమైన చీరలు ప్రభుత్వం నుండి పంపిణీ చేస్తున్నవి ప్రతి ఒక్కరు కట్టుకోవాలని ప్రతి ఆడపడుచు చీరలు పంపిణీ చేస్తామని ఆమె అన్నారు. మరియు కాంగ్రెస్ మండల నాయకుడు నరహరి ఈ సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆడపడుచులకు నాణ్యమైన సేవలు పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మహిళలు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉన్న పోలింగ్ స్టేషన్ల లోని వసతులు పరిశీలించాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్ నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్ లలో కనీస వసతులు కల్పించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి నిఖిల తో కలిసి శనివారం ఎం.పి.డి.ఓ లు ఎంపీవో లు గ్రామ పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో జిల్లాలో అన్ని గ్రామలలో గల పోలింగ్ స్టేషన్స్ లో విద్యుత్ సౌకర్యం, త్రాగు నీరు సౌకర్యం, స్త్రీలకు పురుషులు విడిగా మరుగు దొడ్లు సౌకర్యం, వికలాంగులు వృద్ధులకు రాంప్ సౌకర్యం, కంపౌండ్ సౌకర్యం,వసతులు పరిశీలనచేసి మధ్యాహ్నంవరకు రిపోర్ట్ అంద చేయాలని ఆయన ఆదేశించారు.

# ఆస్తులు శాశ్వతం కాదు చదువు ఒక్కటే శాశ్వతమైనది.. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మహబూబ్ నగర్ 22 నవంబర్ (వూదయం ప్రతినిధి) ఆస్తులు శాశ్వతం కాదు, చదువు ఒక్కటే శాశ్వతమైనదని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా గొల్లపల్లి శ్రీ లలితాంబికా తపోవనం దేవాలయ ప్రాంగణంలో మహబూబ్ నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్ షిప్ ప్రత్యేక శిక్షణా శిబిరం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహబూబ్ నగర్ జిల్లా, గొల్లపల్లి శ్రీ లలితాంబిక తపోవనంలో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్ షిప్ ప్రత్యేక శిక్షణ శిబిరంలో జిల్లా లోని 50 ప్రభుత్వ పాఠశాలల నుంచి 8వ తరగతి చదువుతున్న 600 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి, మెరిట్ సాధించిన 150 మంది విద్యార్థులను ఎంపిక చేసుకుని, వారికి ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది రోజులుగా ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులకు అందించిన శిక్షణ ద్వారా వారిలో పోటీ పరీక్షలపై అవగాహన పెరిగిందన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు అత్యధిక సంఖ్యలో మెరిట్ సాధించాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సరైన అవకాశాలు లభిస్తే ప్రతిభ చూపగలరని ఆయన అన్నారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ఉపాధ్యాయులు గుర్తించి, వారిని ప్రోత్సహిస్తూ ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్ షిప్ టెస్ట్ కోసం సన్నద్ధం చేయాలన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారిని ఒప్పించి సాధించిన ఐఐటి కళాశాలలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన విద్యార్థులే సీట్లు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థుల సమయాన్ని వృధా చేయకుండా, చదువుకోవాలన్నారు. మహబూబ్ నగర్ నగరంలో డిజిటల్ గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తామని, ఈ గ్రంథాలయని వినియోగించుకోవాలని చెప్పారు. ఇందులో తెలుగు ఇంగ్లీషు భాషలకు సంబంధించిన విలువైన పుస్తకాలన్నీ అందుబాటులో ఉంచుతామని చెప్పారు. వచ్చే వారం నగరంలోని బిసి సంక్షేమ హాస్టళ్లలో మొదటి విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించబోతున్నామని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరూ కలిసి కృషి చేస్తే మన మహబూబ్ నగర్ జిల్లా ను ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళగలం అని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఈ విద్యా ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులకు తల్లిదండ్రు లు పిల్లలను ఫోన్లు దూరంగా ఉంచాలన్నారు. ఈ శిక్షణ శిబిరానికి శ్రీ లలితాంబిక తపోవనం లో అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన ఆలయ కమిటీ చైర్మన్ జి.భాస్కర్ ను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అవోపా సభ్యులు ఇచ్చిన బహుమతులను విద్యార్థులకు అందజేశారు. అంతకుముందు శ్రీ లలితాంబిక తపోవనంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లలితాంబిక తపోవనం అధ్యక్షులు భాస్కర్, వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్,మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, ఎంఎంఓ దుంకుడు శ్రీనివాస్, సిఎంఓ సుధాకర్ రెడ్డి, ఎంఇఓ మంజులాదేవి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా వెంకటేష్, ఆర్య వైశ్య యువజన సంఘం సభ్యులు సభ్యులు ఎదిర ప్రమోద్, వందేమాతరం ఫౌండేషన్ కో ఆర్డినేటర్ రవీందర్, జడ్చర్ల అవోపా సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల ద్వారానే జ్ఞానాభివృద్ధి జరుగుతుంది.. మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్



మధిర, నవంబర్ 2(వుదయం ప్రతినిధి)తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా రేపు జిల్లా రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో జరగనున్న ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షకు హాజరు కాబోయే మాటూరు ఉన్నత పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని గత సంవత్సరపు ఎన్.ఎం.ఎం.ఎస్ విజేతలు దేవిశెట్టి సుమల్లిక,9వ తరగతి, వేముల సిరి చందన,ముదిగొండ తేజశ్రీ 10వ తరగతి విద్యార్థులు ముఖ్య అతిధి మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ చేతుల మీదుగా అందజేశారు.అనంతరం పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కొలగాని ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యాప్రయాణంలో తాము అందుకున్న విజయాన్ని భావి విద్యార్థుల విజయానికి సోపానంగా మార్చుతూ,మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యంత ఆదర్శప్రాయమైన కార్యక్రమాన్ని నిర్వహించడానికి చక్కటి బాటను వేశారని కొనియాడారు.ఇలాంటి గొప్ప ఆలోచనలు రాష్ట్రంలోని అన్ని విద్యార్థులకు ఆదర్శవంతంగా నిలుస్తాయని ప్రశంసించినారు.పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కొలగాని ప్రసాదరావు మాట్లాడుతూ24,25 విద్యా సంవత్సరం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి, స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించిన మా పాఠశాల విద్యార్థులు,తమ విజయాన్ని కేవలం వ్యక్తిగత విజయంగా కాకుండా, పాఠశాలకు గర్వ కారణం అయ్యేలా ఈ స్ఫూర్తితో వారు తమ చిన్నారి సహచరుల కోసం అడుగు ముందుకు వేశారని అభినందించినారు.వీరు 25,26 విద్యా సంవత్సరంలో ఎన్ ఎం.ఎం.ఎస్ పరీక్షకు సన్నద్ధమవుతున్న విద్యార్థినీ విద్యార్థులందరికీ పరీక్షలకు అవసరమైన ముఖ్య సామాగ్రిని (ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్లు, షార్పనర్లు, స్కేల్స్) స్ఫూర్తిదాయక వితరణ అందజేసినారని ప్రశంసిస్తూ శుభాశీస్సులుఅందజేసినారు.విద్యార్థులకు ఎన్ఎమ్ఎమ్ఎస్ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణ అందించిన గణిత ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేవలం వస్తువుల పంపిణీ మాత్రమే కాదు, సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆదర్శంగా నిలిచే ఒక గొప్ప స్ఫూర్తి దాయకమైన భావన.ఈ స్ఫూర్తి విద్యార్థుల్లోని నాయకత్వ లక్షణాలను, తోటివారికి సహాయం చేయాలనే సామాజిక బాధ్యతను, మరియు సమిష్టిగా అభివృద్ధి చెందడం అనే విలువను బలంగా ప్రతిబింబిస్తుందని అభిప్రాయపడ్డారు.పిల్లలు తమ ఆనందాన్ని పంచుకుంటూ మా అన్నలు, అక్కలు సాధించిన విజయం చూసి మాకు మరింత ధైర్యం వచ్చింది. వాళ్లే స్వయంగా మాకు ఈ సామాగ్రి ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. ఇది కేవలం పంపిణీ కాదు, మాపై వాళ్ల నమ్మకాన్ని, ఆశీర్వాదాన్ని అందించినట్టు ఉంది. అని ఎన్ఎంఎం ఎస్ పరీక్షకు సన్నద్ధమవుతున్న విద్యార్థినీ విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చోడవరపు సునీత, కొలగాని ప్రసాదరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, చౌడవరపు సునీత, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, బొగ్గుల శ్రీనివాసరెడ్డి, లావుడ్య రవికుమార్, పగిడిపల్లి ఇస్సాక్, వి రామరత్నం, ఎమ్ ఆర్ వి ఏవి ప్రసాద్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మా వీధిలో మద్యం షాపు వద్దు సార్....



చంద్రుగొండ, నవంబర్ 22: (వుదయం ప్రతినిధి) మా వీధిలో వైన్షాపు పెట్టొద్దని, దాని వల్ల మహిళలు, ముఖ్యంగా విద్యార్థిని, విద్యార్థులు ఇబ్బందులు పడతారని చంద్రుగొండలోని శ్రీనగర్ కాలనీవాసులు (ఉత్తరపొంటు కాలనీ) ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం కొత్తగూడెంలోని ఎక్సైజ్శాఖ కార్యాలయం సిఐ జయశ్రీకు చంద్రుగొండలోని శ్రీనగర్ కాలనీవాసులు వినతిని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... కాలనీకి వెళ్లాలంటే ఉన్నది ఒక్కటే సింగిల్ రోడ్డు అని, దీని ప్రక్కనే వైన్షాపు పెట్టడం వల్ల భవిష్యత్లో సమస్యలు తలెత్తుతాయన్నారు. ముఖ్యంగా నిత్యం శ్రీనగర్ కాలనీ నుండి విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల, కళాశాలకు వృద్ధులు ఆసుపత్రికి, రైతులు వ్యవసాయపనులకు, మహిళలు వివిధ పనుల నిమిత్తం ఇదే రోడ్డుపై వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, వైన్షాపు వద్ద సమస్యలు వస్తాయని, వెంటనే వేరు చోట వైన్ షాపును పెట్టాలన్నారు. ఎక్సైజ్శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, ఇబ్బందులు లేకుండా వైన్ షాపును ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్ననారు. కార్యక్రమంలో శ్రీనగరాకాలనీ వాసులు, యువకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి



దమ్మపేట నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పార్కలగండి గ్రామంలో అయ్యప్ప స్వాముల పీఠం వద్ద అయ్యప్ప స్వామిల దీక్షమాలను ధరించి దీక్షను పూర్తి చేసుకొని అత్యంత వైభవోపేతంగా జరిగిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు, పాల్గొ న్నారు. అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు, మాట్లా డుతూ అయ్యప్ప కృపా కటాక్షలతో అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ఆయన కోరుకున్నారు.

# మాజీ సర్పంచ్ చిన్న భీమరాయుడు మృతి కేసులో సంచలన విషయాలు వెలుగులోకి..!



గద్వాల,నవంబర్ 22(వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని కేటీదొడ్డి మండలం, నందిన్నె మాజీ తాజా సర్పంచ్ చిన్న భీమరాయుడు అనుమానాస్పద మృతి కేసులో పోలీసులు కీలక ముందడుగు వేశారు. ఈ ఉద్దేశపూర్వక హత్య వెనుక సూత్రధారిగా భావిస్తున్న నందిన్నె గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. చివరకు మృతుడి కుటుంబ సభ్యుల అనుమానాలే నిజమని తేలుస్తూ.. ఇది రోడ్డు ప్రమాదం కాదని, హత్యేనని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్త చేసిన నేపథ్యంలో పోలీసులు ఆ దిశగా దర్యాప్తు ముమ్మరం చేశారు. దాదాపు ఇది రోడ్డు ప్రమాదం కాదు హత్యే అని నిర్ధారించినట్లు తెలుస్తోంది. కేవలం ఒక్కరోజులోనే గద్వాల సీఐ శ్రీనివాస్ బృందం సేకరించిన ఆధారాల ప్రకారం.. హత్యకు కుట్ర పన్నిన ప్రధాన నిందితుడిని పోలీసులు గుర్తించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం అదుపులో ఉన్న వ్యక్తిని లోతుగా విచారించడం ద్వారా ఈ హత్య వెనుకు ఉన్న రాజకీయ లేదా వ్యక్తిగత కక్షల పూర్తి వివరాలు తెలుసుకునే అవకాశం ఉంది. ఈ ఘోరానికి నెల రోజుల ముందు నుంచే ప్రణాళిక రచించినట్లు, రాయలసీమ సుపారీ గ్యాంగ్ను వినియోగించినట్లు అనుమానిస్తున్నారు హత్య అమలు చేసిన వ్యక్తికి ?3,000 ఫోన్ పే ద్వారా బదిలీ అయినట్లు కీలక సమాచారం లభించినట్లు తెలుస్తోంది. శుక్రవారం చిన్న భీమరాయుడు తన యూనికార్న్ బైక్ పై వెళ్తుండగా, జాంపల్లి వద్ద గుర్తుతెలియని బొలెరో వాహనం నెంబర్: ఏపీ 39 డబ్లు హెచ్ 3068 బలంగా ఢీకొట్టి, ఆయన్ను దాదాపు 250 మీటర్ల దూరం వరకు ఈడ్చుకెళ్లింది. ఈ వాహనం ఆంధ్రప్రదేశ్, కర్నూల్ జిల్లా, గోనెగండ్లకు చెందినదిగా గుర్తించారు. ప్రమాదం తర్వాత డ్రైవర్ పరారయ్యాడు. మరోవైపు, నిందితులను అధికారికంగా అరెస్ట్ చేసి, న్యాయం జరిగేంత వరకు దహన సంస్కారాలు నిర్వహించేది లేదంటూ మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు గద్వాల పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి ముందు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ప్రస్తుతం ప్రధాన నిందితుడి విచారణ జరుగుతున్న నేపథ్యంలో, త్వరలోనే ఈ హత్య కేసులో పూర్తి వివరాలు, నిందితుల అరెస్టు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ కేసు జిల్లాలో తీవ్ర రాజకీయ, సామాజిక చర్చనీయాంశంగా మారింది.

# సంక్షేమ కార్యక్రమాలలో మహిళలకు సముచిత స్థానం ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి



మహబూబ్ నగర్ నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) :ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లోమహిళలకు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల్లో సముచిత స్థానం కల్పిస్తున్నట్లు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి రెడ్డి అన్నారు.శనివారంమహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో శిల్పారామం ఆడిటోరియంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో శిల్పారామంలో మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని స్వయం సహాయక సంఘాల మహిళలకు యూనిఫాం చీరలు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. శిల్పారామం ఆడిటోరియంలో శనివారం ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది. మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి చెందిన 1,847 స్వయం సహాయ సంఘాల లోని 19,102 మహిళలకు ఉన్నత నాణ్యత గల ఆకాశ నీలం రంగు చీరలను పంపిణీ చేశారు. ఇవి స్వయం సహాయ సంఘాల సభ్యులకు అధికారిక యూనిఫాంగా ఉపయోగించబడనున్నాయి.కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కోట్వాల్, జిల్లా కలెక్టర్ విజియేందిర బోయిలు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలని ప్రభుత్వం మహిళలకు కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు.మహిళలకు ఆర్.టి సి. బస్సులలో ఉచిత ప్రయాణం,200 యూనిట్ ల వరకు ఉచిత కరెంట్,ఆర్.టి.సి కి.బస్సులు కొనుగోలు చేసి అద్దెకు ఇవ్వడం,మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు, వడ్డీ లేని రుణాలు తదితర ఆర్థిక స్వావలంబన కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు.మహిళలు గౌరవం పెంచేలా సిరిసిల్ల నేత కార్మికులు నేసిన నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.మహబూబ్ నగర్ ఆసుపత్రిలో డెలివరీ అయిన నియోజకవర్గ మహిళలకు హెల్త్ కిట్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు .జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, వరికొనుగోలు, పెట్రోల్ బంకులు, ప్రతి నియోజకవర్గానికి ఒక సోలార్ ప్యానెల్ వంటి పలు కార్యక్రమాల ద్వారా మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో అభివృద్ధి చర్యలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. నాణ్యత చీరలను ప్రతి అర్హులైన మహిళలకు ద్వారా పంపిణీ చేసి మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి కేంద్రంగా నిలబెడతామని అన్నారు.రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ మహిళలకు ప్రాధాన్యతనిచ్చే పాలనను అమలు చేస్తోన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ముడా ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ బెక్కరి అనితా మధుసూదన్ రెడ్డి, డి ఆర్ డి ఓ మహబూబ్ నగర్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి నర్సింహులు మహబూబ్‌నగర్ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు కె. స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో రోడ్ల మరమ్మతు చేపట్టండి

## –అదనపు కలెక్టర్ కు బిజెపి వినతి



నారాయణపేట టౌన్ నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) : నారాయణపేట జిల్లా కేంద్రంలో అధ్వాన్నంగా తయారైన రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని బిజెపి నాయకులు శనివారం జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య,పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి నక్క సత్య నారాయణ,ఓబీసీ సెల్ కన్వీనర్ ఉమాకాంత్ మాట్లాడుతు పట్టణంలోని సెంటర్ చౌక్, సరాఫ్ బజార్,శివాజీ నగర్,పళ్ల రోడ్డు పూర్తిగా ధ్వసం అయిందని వాహనాలు కాదుకదా ప్రజలు నడిచి వెళ్ళే పరిస్థితి లేదనీ తెలిపారు.వెంటనే మరమ్మతు చేయించాలని కోరారు.అదనపు కలెక్టర్ స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కల్లూరు ఏసీపీగా వసుంధర యాదవ్ ఐపీఎస్



సత్తుపల్లి ,నవంబర్ 22(వుదయం ప్రతినిధి): కల్లూరు ఏసీపీ గా బాధ్యతలు చేపట్టిన వసుంధర యాదవ్ (ఐపీఎస్ ) ఇంతకుముందు ఉన్న ఏసీపీ బదిలీపై ఆస్థానాన్ని భర్తీ చేయుటకు వసుంధర యాదవ్ (ఐపిఎస్) బాధ్యతలు స్వీకరించారు. పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

# మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో సత్తా చాటిన మాటూరు విద్యార్థులు.



మధిర,నవంబర్ 22(వుదయం ప్రతినిధి) జన విజ్ఞాన వేదిక ఖమ్మం వారి ఆధ్వర్యంలో మధిర మండల స్థాయిలో ఈరోజు మధిర ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిపిఎస్ నందు నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ నందు మాటూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ మీడియం విభాగం నందు ప్రథమ స్థానం, తెలుగు మీడియం విభాగం నందు ద్వితీయ స్థానం సాధించడం జరిగింది. మండల స్థాయిలో రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఇక ఉద్యమాలే...

### టియూడబ్ల్యూజె(ఐజెయూ) జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ

### విద్య, హెల్త్, వెల్ఫేర్, దాడుల నివారణా కమిటీలు ఎన్నిక



ఖమ్మం, ,నవంబర్ 22(వుదయం ప్రతినిధి): దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాబోయే కాలంలో ఉద్యమాలు విస్త్రతం చేయనున్నట్లు టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ పేర్కొన్నారు. ఐజెయూ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంలోని డిపిఆర్సి భవన్‌లో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాం నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఆలోచించడం లేదన్నారు. అందుకే ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తున్నట్లు తెలిపారు. మండలాల్లోనూ, నియోజకవర్గాల్లోనూ, జిల్లా కేంద్రంలోనూ ఏక కాలంలో ఆందోళనలు జరిపి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఖమ్మం నగరంలోని జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్లస్థలాన్ని వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని మండలం, డివిజన్ కేంద్రాల్లోనూ జర్నలిస్టులకు ఇళ్లస్థలాలతో పాటు హెల్త్‌కార్డులు అందచేయాలన్నారు. పోరాట బాట పడితేనే ప్రభుత్వంలో కదలిక వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా యూనియన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి మైసా పాపారావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఇంకా ఈ సమావేశంలో యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు నలజాల వెంకట్రావ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, స్తంభాద్రి హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎడ్యుకేషన్, హెల్త్, సెమినార్ నిర్వహణ, సంక్షేమం, దాడుల నివారణా కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సాన్నినేని మురారి, ఎల్‌క్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షులు భూపాల్, కార్యదర్శి మహేందర్, నగర అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాసరావు, ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం, యూనియన్ నగర కార్యదర్శి జనర్దనాచారి, కోశాధికారి ఏలూరి వేణు, సీనియర్ జర్నలిస్టులు తాళ్లూరి మురళీకృష్ణ, మైహిద్దీన్, వేగినాటి మాధవరావు, పి.సత్యనారాయణ, శీలం శ్రీనివాస్, కళ్యాణ్ తదితరులుపాల్గొన్నారు.దాడుల నివారణ కమిటీ టి.మురళీకృష్ణ కన్వీనర్‌గా, పి.నాగేశ్వరరావు, యోగి, శ్రీనివాస్, సురేష్, బాలరాజు, పప్పుల శ్రీను, శీలం శ్రీను సభ్యులుగా దాడుల నివారణ కమిటీ ఎన్నికైంది.హెల్త్ కమిటీ వై.మాధవరావు కన్వీనర్‌గా, కె.సైదులు, సిహెచ్ శ్రీనివాస్, ఎన్.ఉపేందర్, గోపాల్, బాబూరావు,అరుణ్, నాగరాజు సభ్యులుగా హెల్త్ కమిటీ ఎన్నికైంది.సెమినార్ నిర్వహణా కమిటీ ఎం.వేణుగోపాల్ కన్వీనర్‌గా ఎం.భూపాల్, ఏ.వెంకటేశ్వరరావు, మహేందర్, ఎస్‌కె మోహిద్దీన్,ఏలూరి వేణుగోపాల్, సత్యనారాయణ సభ్యులుగా సెమినార్ నిర్వహణా కమిటీ ఎన్నికైంది.

# అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## –అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట, నవంబర్22 (వుదయం ప్రతినిధి): అభివృద్ధి, సంక్షేమం రెండింటికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తుందని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలియజేశారు. దమ్మపేట మండలం మొండివర్రె కాలనీలో నిర్మాణంలో ఉన్న, పూర్తి అయిన, పునాది దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. పునాది దశలో ఉన్న ఇళ్ల నిర్మాణానికి త్వరలోనే పరిష్కారం చూపించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం, శ్రీరామపురం, లింగాలపల్లి, జమేదార్ బంజర, మండలపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో పలు గ్రామాలలో ఇటీవల రూ. 47 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తుందని పునరుద్ఘాటించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా భావించి, రాబోయే మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాన్ని ఏ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దటమే తన కర్తవ్యం అన్నారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, మహిళా అధ్యక్షురాలు మచ్చల పార్వతి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ మీద కూర్చున్న వ్యక్తి కిందపడి మృతి...



అన్నపురెడ్డిపల్లి, ,నవంబర్ 22(వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని కట్టుగూడెం గ్రామం వద్ద హైవేపై ట్రాక్టర్ పై కూర్చొని ప్రమాదవశాప్రమాదవశాత్తు వ్యక్తి జారిపడి మృతి చెందిన సంఘటన కట్టుగూడెం వద్ద జరిగింది.

ఈ సంఘటనలో పప్పుల నాగరాజు 35 కట్టుగూడెం గ్రామం అనే వ్యక్తి మృతి చెందాడు విషయం తెలుసుకున్న అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయ్ సింహ రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేపట్టారు. మృతుడిని కొత్తగూడెం ఏరియా హాస్పిటల్ కి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు . ఈ సంఘటనపై కేసు నమోదు చేసి సంబంధిత నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగింది అని దర్యాప్తు కొనసాగుతుంది అని అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయ్ సింహ రెడ్డి తెలియజేశారు...

# చింతగూడ గల్ఫ్ అసోసియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



జన్నారం,నవంబర్ 22 (వుదయం విలేకరి) జన్నారం మండలంలోని చింతగూడ గల్ఫ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గ్రామ గల్ఫ్ భవనములో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు పురంశెట్టి నాగేష్ ఆధ్వర్యంలో అధ్యక్షులుగా సంపంగి మల్లయ్య,ఉపాధ్యక్షులు సుర నరేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ కిషోర్ పోలంపల్లి, ప్రధాన కార్యదర్శి మల్యాల ప్రశాంత్, కార్యదర్శి పాకాల బక్కయ్య,స్పీకర్ బాణావత్ రాజు నాయక్,కోశాధికారి ఆర్ యుగంధర్,అకౌంటెడ్ సిరివేణి సురేష్, సోషల్ మీడియా కస్తూరి దుబ్బయ్య లతో పాటు ఇతర కమిటీ సభ్యులను ను ఏకగ్రీవంగా ఏనుకున్నారు.

# రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు గురుకుల విద్యార్థినులు ఎంపిక



లక్షెట్టిపేట, నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినిలు ఇటీవల ఆదిలాబాద్ లోని ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన జోనల్ స్థాయి కుస్తీ పోటీలలో జి భువనేశ్వరి, టీ అక్షర, సిహెచ్ హారిక, ఎం స్వర్ణలత, జి పావని, ఏ వర్షిత కుస్తీ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ రమ కళ్యాణి శనివారం తెలిపారు. ఈనెల 23 నుండి 24 వరకు ఖాదర్ పహిల్వాన్ రీజనింగ్ క్లబ్ బజార్ ఘాట్ లో నిర్వహించే అండర్ 17 రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో విద్యార్థినిలు పాల్గొననున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పీఈటిలు రమాదేవి, మమత, ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



నిజాంసాగర్, నవంబర్ 20(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్ స్పష్టం చేశారు. శనివారం పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు చిత్రపఠానికి ఆయన రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంటలు వేసిన తర్వాత ప్రకృతి వైపరిత్యాల వలన సరైన దిగుబడి రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద మనసు చేసుకుని సన్నవడ్లకు బోనస్ ప్రకటించడం హర్షనీయమని వారు కొనియాడారు. అందుకే రైతులు కాంగ్రెస్ వెంట ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు, రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.